# ప్రాథమిక విద్యలో డిప్లమా (D.El. Ed)

కోర్సు - 506

# సమ్మిళిత దృక్కోణంలో బాలల అవగాహన

మూడవ భాగం

## సహిత విద్య

**జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ**

A-24/25, ఇన్‌స్టిట్యూషన్ ఏరియా, సెక్టార్-62, నోయిడా

గౌతమ బుద్ధ నగర్, ఉత్తరప్రదేశ్- 201309,

వెబ్‌సైట్ : www.nios.ac.in

# కోర్సు - 506 "సమ్మిళిత దృక్కోణంలో బాలల అవగాహన"



| క్రెడిట్ పాయింట్లు (8 = 6 + 2) | | | | | |
|---|---|---|---|---|---|
| భాగం | యూనిట్ | యూనిట్ పేరు | పాఠ్యాంశ అధ్యయన తరగతులు | | |
| | | | పాఠ్యాంశం | కృత్యం | ఆచరణాత్మక అభ్యసనం |
| భాగం-1 బాలల పెరుగుదల మరియు వికాసం : మౌలిక అంశాలు | 1 | బాలల అవగాహన | 6 | 3 | మీ పాఠశాల పిల్లల పెరుగుదలను వికాసంపై ప్రభావం చూపే కారకాలను గుర్తించడం |
| | 2 | అనువంశికత మరియు పరిసరాలు | 6 | 3 | – మీ తరగతిలోని అభ్యాసకులపై ఆనువంశిక ప్రభావాన్ని చూపే పట్టిక తయారీ<br>– మీ పాఠశాలలోని ఒక కుటుంబానికి చెందిన తోబుట్టువులపై పరిసరాల ప్రభావం చూపే లక్షణాలను గుర్తించండి. |
| భాగం-2 పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం | 3 | మూర్తిమత్వ వికాసం - అంచనా | 8 | 4 | మీ తరగతిలోని అభ్యాసకుల మధ్య గల మూర్తిమత్వ లక్షణాలలోని వ్యత్యాసాలను గుర్తించండి. |
| | 4 | ఆలోచనా/చింతన నైపుణ్యాలు - అభివృద్ధి | 8 | 4 | మీ అభ్యాసకునిలో ప్రశ్నించే నైపుణ్యాన్ని వృద్ధి చేయడానికి చేపట్టిన చర్యలను గుర్తించండి. |
| | 5 | స్వీయ అభివృద్ధి | 10 | 5 | స్వీయ భావన అభివృద్ధిలో తరగతి గది స్థితిని గుర్తించడం |
| | 6 | పిల్లల్లో సృజనాత్మకత - అభివృద్ధి | 9 | 7 | మీ తరగతి గదిలో ఒక ఉపాధ్యాయునిగా సృజనాత్మకతను వృద్ధి చేయడానికి మీరు కల్పించిన పరిస్థితుల పట్టిక తయారీ |
| భాగం-3 సహిత విద్య | 7 | సహిత విద్య - ఉపోద్ఘాతం | 6 | 3 | మీ పాఠశాలలో సహిత విద్యను ప్రభావితం చేస్తున్న కారకాలపై పట్టిక తయారీ |
| | 8. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - భావన | 7 | 4 | మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన ఆవశ్యకతను గుర్తించడం |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 9. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు – విద్య | 9 | 6 | గృహ ఆధారిత విద్య యొక్క కార్యాచరణ ప్రణాళిక తయారీ |
| | 10. | అవలంబన నైపుణ్యాల అభివృద్ధి (DAS), సహాయ పరికరాలు (AS), ప్రత్యేక చికిత్సలు (ST) | 9 | 3 | మీ పాఠశాలలో ఏవైనా వైకల్యాలు గమనించినట్లయితే దానికి సంబంధించిన ప్రత్యేక చికిత్సలపై సెమినార్ నిర్వహణ |
| భాగం–4 బాలికలు మరియు బాలల హక్కులు | 11 | విద్యలో లింగ వివక్ష | 9 | 6 | లింగ సంబంధ అంశాలపై మీ పాఠశాల పాత్రను గుర్తించడం |
| | 12 | బాలికలను సాధికారపరచుట | 9 | 6 | మీ పాఠశాలలోని బాలికలలో జీవన నైపుణ్యాల అభివృద్ధిలో మీ పాత్ర గురించి పట్టిక తయారీ |
| | 13 | బాలికలు మరియు బాలల హక్కులు | 9 | 6 | మీ పాఠశాల మరియు పరిసర ప్రాంతాల్లో ఏవైనా బాలల హక్కుల ఉల్లంఘున జరిగి ఉంటే వాటిని గుర్తించడం |
| | | **బోధన** | **15** | | |
| | | **మొత్తం** | **120** | **60** | **60** |
| | | **పెద్ద మొత్తం** | **120+60+60 = 240 గం॥లు** | | |

# మూడవ భాగం

# సహిత విద్య

**భాగం – యూనిట్లు**

యూనిట్ – 7 : సహిత విద్య – ఉపోద్ఘాతం

యూనిట్ – 8 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు – భావన

యూనిట్ – 9 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు – విద్య

యూనిట్ –10 : అవలంబన నైపుణ్యాల అభివృద్ధి [DAS], సహాయ పరికరాలు (AS), ప్రత్యేక చికిత్సలు (ST)

# భాగం పరిచయం

## భాగం-3 : సహిత విద్య

అభ్యాసకుడిగా మీరు భాగం-3 : సహిత విద్య గురించి చదువుతారు. ఈ భాగంలోని నాలుగు యూనిట్‌లు సహిత విద్యకు సంబంధించి ఉంటాయి. అవి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - భావన మరియు విద్య, అవలంబన నైపుణ్యాల అభివృద్ధి, సహాయ పరికరాలు, ప్రత్యేక చికిత్సలు. ప్రతి యూనిట్ విభాగాలు, ఉప విభాగాలుగా విభజించబడింది. ఇంతకు ముందే మీరు భాగం - 1: బాలల పెరుగుదల మరియు వికాసం : మౌలికాంశాలు, భాగం - 2 : పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం గురించి నేర్చుకొనియున్నారు.

## యూనిట్ - 7 : సహిత విద్య - ఉపోద్ఘాతం

ప్రత్యేక విద్య, సమ్మిళిత విద్య, సహిత విద్య గురించిన భావన మరియు స్వభావాన్ని ఈ యూనిట్ ద్వారా అవగాహన చేసుకోవచ్చు. సహిత పాఠశాల మరియు తరగతి గదిపై ప్రభావం చూపే వివిధ కారకాలను గురించి చర్చించవచ్చు. వివిధ అల్పసంఖ్యాక వర్గాలు, అల్ప సాధకులు అంటే దళిత, ఆదివాసీ, ఆడపిల్లలు మొ॥ వారికి సహిత విద్యా బోధనలో ఉపయోగపడే బోధన సామగ్రి, భౌతిక వాతావరణం, తరగతి గది నిర్వహణ తెలుసుకొంటారు.

## యూనిట్ - 8 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - భావన

ఈ యూనిట్ చదివిన తర్వాత మీరు ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించగలుగుతారు. వివిధ రకాల వైకల్యాలు గల పిల్లలను అంటే మానసిక, శారీరక, భావోద్వేగ, ప్రవర్తనాపరమైనవి, అభ్యసన వైకల్యాలు మొ॥ వైకల్యాలు గలవారిని గుర్తించగలరు. వైకల్యాలను ముందుగానే గుర్తించడం, మదింపు చేయడం, ముందస్తు ప్రమేయ కార్యక్రమాలను గురించి చర్చించవచ్చు. వివిధ వైకల్యాలు గల వ్యక్తుల చట్టం - 1995, వైకల్యం గల వ్యక్తుల బిల్లు - 2011 మొ॥ తెలుసుకుంటారు.

## యూనిట్ - 9 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - విద్య

ఈ యూనిట్ చదివిన తర్వాత మీరు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా సంబంధమైన సవాళ్ళు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల లక్షణాలు, అవసరాలు తెలుసుకుంటారు. విద్యా ప్రణాళిక, దాని అవసరత గురించి చర్చిస్తారు. పాఠశాల స్థాయి, క్లస్టర్ స్థాయి, బ్లాక్ స్థాయి, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన అవసరాలు తీర్చడానికి కల్పించాల్సిన సౌకర్యాలను గురించి వివరించగలరు. సహిత తరగతిగదిలో తగిన బోధన అభ్యసన సామగ్రి మరియు ICT ఉపయోగం గురించి అవగాహన పొందుతారు. గృహ ఆధారిత విద్య భావన మరియు విధానాన్ని గురించి చర్చించగలరు.

## యూనిట్ - 10 : అవలంబన నైపుణ్యాల అభివృద్ధి (DAS), సహాయ పరికరాలు (AS), ప్రత్యేక చికిత్సలు (ST)

అవలంబన నైపుణ్యాలు మరియు సహాయ పరికరాల గురించి అర్థం చేసుకొంటారు. శ్రవణ లోపం, భాషణ లోపం, బహుళ వైకల్యం / మస్తిష్క పక్షవాతం గల పిల్లల అవలంబన నైపుణ్యాలు మరియు తగిన సహాయ పరికరాలను గుర్తించగలరు. అభ్యసన వైకల్యం, బుద్ధిమాంద్యం, దృష్టి లోపం గల పిల్లల అనుసరణీయాంశాలను, తరగతి గదిలో ఉపాధ్యాయుల పాత్రను అవగాహన చేసుకొంటారు. ప్రభావవంతమైన అభ్యసనకు కొన్ని ప్రత్యేక పద్ధతులను సూచించగలరు.

## విషయసూచిక


| క్రమ సంఖ్య | యూనిట్ పేరు | పేజీ నెంబరు |
|---|---|---|
| 1. | యూనిట్ - 7 : సహిత విద్య - ఉపోద్ఘాతం | 1 - 23 |
| 2. | యూనిట్ - 8 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - భావన | 24 - 62 |
| 3. | యూనిట్ - 9 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - విద్య | 63 - 82 |
| 4. | యూనిట్ -10 : అవలంబన నైపుణ్యాల అభివృద్ధి (DAS), సహాయ పరికరాలు (AS), ప్రత్యేక చికిత్సలు (ST) | 83 - 98 |

నోట్స్

# యూనిట్ - 7 : సహిత విద్య - ఉపోద్ఘాతం

## నిర్మాణం

7.0 పరిచయం

7.1 అభ్యసనా లక్ష్యాలు

7.2 సహిత విద్య - భావన

7.2.1 సహిత విద్య - అర్థం - స్వభావం

7.2.2 సహిత విద్య -అవసరం - ప్రాధాన్యత

7.2.3 సహిత విద్య భావన మిగతా భావనలలో ఏవిధంగా ప్రత్యేకమైనది?

7.3 సహిత విద్యను ప్రభావితం చేసే కారకాలు

7.3.1 అభ్యాసకుల మధ్య భిన్నత్వం

7.3.2 ఉపాధ్యాయుల సన్నద్ధత

7.3.3 మౌలిక సౌకర్యాలు

7.3.4 వనరుల లభ్యత

7.3.5 మూల్యాంకన వ్యవస్థ

7.4 సహిత విద్యా అనుకూల తరగతి గది రూపకల్పన (Creating an Inclusive Class room)

7.4.1 అభ్యసన సామగ్రిని ఉపయోగించుకోవడం

7.4.2 భౌతిక వాతావరణాన్ని మెరుగుపరచడం

7.4.3 సరళమైన తరగతిగది నిర్వహణ మెళకువలు పెంపొందించుకోవడం

7.4.4 విద్యార్థి అనుకూల మూల్యాంకన వ్యవస్థ ఏర్పాటు (Employing Child friendly Evaluation System)

7.5 విద్యావ్యవస్థ నుంచి వేరుపడే ప్రమాదం (Risk for Exclusion) గల పిల్లలు

7.5.1 వైకల్యాలు గల పిల్లలు

7.5.2 నిరాదరణకు గురి అయిన పరిసరాల పిల్లలు (Children from deprived Environments)

7.5.3 ఆడపిల్లలు



నోట్స్


7.5.4 ప్రతిభావంతులు మరియు సృజనాత్మకత కలిగిన పిల్లలు

7.5.5 ఇతరులు - అల్ప సాధకులు, అల్ప సంఖ్యాక సముదాయాలు, మరియు భౌగోళిక అవరోధాలు గలవారు.

7.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

7.7 సారాంశం

7.8 సంప్రదింపు గ్రంథాలు

7.9 అభ్యసన కృత్యాలు


## 7.0 పరిచయం

నేటి బాలలే రేపటి పౌరులు. ఏ దేశాభివృద్ధి అయినా ఆ దేశ పౌరుల వ్యక్తిగత అభివృద్ధి వలనే సాధ్యం అవుతుంది. కాబట్టి దేశంలోని పిల్లందరి ఆరోగ్యం, ఆనందం, సాధన, సహకారం, భద్రత మరియు వారి విజయాల పట్ల ఆ దేశానికి ప్రత్యేక బాధ్యత ఉంటుంది. ఈ లక్ష్య సాధనకై ఇటీవలి కాలంలో పడిన గొప్పముందడుగు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కు చట్టం (RTE ACT - 2009) చేయడమే. ఈ చట్టం ద్వారా పిల్లలందరికి విద్యనందించుటకు చేపట్టిన జాతీయ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనది. ఈ ప్రక్రియలోభాగంగా పిల్లలలోని వైవిధ్యతలను అధిగమించి, వారు సాధికారిత సాధించుటకై ఉపాధ్యాయుల క్రియాశీలక భాగస్వామ్యం ఎంతో అవసరం. పిల్లలలో వైవిధ్యత అనేది అభ్యసన సామర్థ్యాలు, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు, సాంస్కృతిక అంశాలు మరియు ఉద్వేగ ప్రవర్తనాంశాలలో ఉంటుంది. ప్రతి విద్యార్థి తన శక్తి మేర అభిలషణీయ స్థాయిలో అభివృద్ధి చెందుటకొరకు సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత విద్యావ్యవస్థదే. ప్రతి విద్యార్థి అభిలషణీయ స్థాయిలో అభివృద్ధి చెందాలనే లక్ష్యాన్ని చేరుకొనుటకు సహిత విద్య ఒక మార్గనిర్దేశకంగా ఉపయోగపడడం అనేది ఒక ప్రోత్సాహకర, సానుకూల అంశం. ఈ అధ్యాయం ద్వారా సహిత విద్య అంటే ఏమిటో తెలుసుకుంటాము. దీని ద్వారా సహిత విద్యను ఎందుకు అందించాలనే విషయంతోపాటు, దానిని ప్రభావితం చేసే అంశాలను కూడా అర్థం చేసుకోగలము. తరగతి గదిలో సర్దుబాటు చేసుకోవడంలో ఇబ్బందిపడుతున్న విద్యార్థుల పట్ల అవగాహన కలిగి ఉండి, వారికనుకూలమైన తరగతి గదిని రూపొందించడంలో ఉపాధ్యాయులుగా మనపాత్రను అవగాహన చేసుకొనుటకు ప్రయత్నం చేద్దాం.

ఈ అధ్యాయం ద్వారా ప్రతి స్థాయిలో పిల్లల భిన్న అవసరాలను తీర్చటంలో మన బాధ్యతలను విశ్లేషించుకోవాలి. ఈ అధ్యాయాన్ని చదవడం వల్ల అందరికి విద్య అనే జాతీయ కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు గల అవకాశాల గురించి పూర్తిగా తెలుసుకోగలుగుతారు.

## 7.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ పాఠ్యాంశం చదివిన తర్వాత సాధించబడే లక్ష్యాలు

- సహిత విద్య అంటే ఏమిటో వివరించగలరు.
- సహిత విద్య అవసరాన్ని నిరూపించగలరు.
- సమగ్ర విద్య మరియు సహిత విద్య మధ్య భేదాలను తెలపగలరు.
- సహిత విద్యను ప్రభావితం చేసే కారకాలను తెలుపగలరు.
- సహిత విద్యను పొందలేకపోయే ప్రమాదం కలిగిన పిల్లలను గుర్తించగలరు.
- తరగతి గది మరియు పాఠశాలలో సమ్మిళితత్వాన్ని సాధించడంలో ఉపాధ్యాయుని పాత్రను వర్ణించగలరు.

## 7.2 సహిత విద్య - భావన

ప్రజాస్వామ్య భారతదేశంలో పౌరులందరికి సమాన అవకాశాలు అనే రాజ్యాంగపరమైన హక్కు ఉన్నప్పటికీ ఇంకా సమాజంలో అనియత పద్ధతులలో వివక్షత కొనసాగుతూనే వుంది. ప్రధానంగా ఈ వివక్షత సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, భౌతిక, మేధోపర మరియు ప్రవర్తనా లక్షణాల ఆధారంగా కొనసాగుతుంది. వివక్షతతో వేరుచేయడం అనేది ప్రకృతి ధర్మానికి విరుద్ధమే కాకుండా అప్రజాస్వామికం, అసహజమైనది. వెచ్చదనం మరియు వెలుగునివ్వడంలో సూర్యునికి ఎలాంటి ఆంక్షలు లేవు. గాలి కూడా అందరికి వీస్తుంది ఎలాంటి ఆంక్షలు లేకుండా, ప్రతి ఒక్కరికి తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో అభివృద్ధి చెందేందుకు సమాన అవకాశాలను ప్రకృతి ప్రసాదించడం జరిగింది.

కొన్ని పాఠశాలలు కొంత మంది పిల్లలకు ప్రవేశాన్ని నిరాకరిస్తున్నాయి. ఎందుకు? విద్యావకాశాలను పొందడంలో కొంతమంది నిరాదరణకు గురవుతున్నారు. వాళ్ళు ఎవరు? విద్యలో వివక్షతను ఎదుర్కోవడం, పాఠశాలలో ప్రవేశం పొందడంలో అశక్తత అనేది పిల్లలు అందరితో సమానంగా భాగస్వాములు కావడానికి గల హక్కును లాక్కోవడమే అవుతుంది. ఇలాంటి వివక్షాపూరిత వాతావరణంలో పిల్లల వ్యక్తిగత సామర్థ్యం, విలువ పూర్తిగా నిరాదరణకు గురవుతాయి. ఇలాంటి వివక్షను దృష్టిలో ఉంచుకుని, పిల్లలందరు ఎలాంటి వివక్షత లేకుండా పాఠశాలలో ఉండాలని జాతీయ, అంతర్జాతీయ తీర్మానాలు తమ మద్దతును తెలపడం జరిగింది. కనుక పిల్లలందరికి సమాన విద్యావకాశాలను కల్పించే విద్యావ్యవస్థ వుండాలని ఈ మధ్య కాలంలో వచ్చిన అన్ని విద్యా ప్రణాళికలు, విధానాలలో నొక్కి చెప్పడం జరిగింది. ప్రపంచవ్యాప్త ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థలన్నీ ఇదే రకమైన ధోరణిని కలిగి వున్నాయి. ఇదే సూత్రాన్ని సహిత విద్య పేరుతో విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టడం జరిగింది. బహిర్గత కారకాల వలన ఏర్పడే అవరోధాలను లెక్కచేయక, వైవిధ్యతకు విలువనిస్తూ పిల్లల అంతర్గత సామర్థ్యాన్ని పెంచుతూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే సహిత విద్య ముఖ్య ఉద్దేశ్యం.

"సమస్య అనేది వ్యత్యాసాలను రూపుమాపడంలో లేదు. వ్యత్యాసాలన్నింటిని ఐక్యం చేయడంలోనే వుంది". - రవీంద్రనాథ్ ఠాగూర్

నోట్స్

*"The problem is not to wipe out the differences but how to unite with the differences intact"* - *Rabindranath Tagore.*

### 7.2.1 సహిత విద్య - అర్థం - స్వభావం

వ్యక్తుల సమస్యలలోని భిన్నత్వం ఆధారంగా ఒక సమయంలో ఒక వైద్యుడు ఒక రోగితో, ఒక న్యాయవాది న్యాయ సహాయంకోరే ఒక వ్యక్తితో మాత్రమే సంప్రదింపులు జరుపుతారు. కాని ఉపాధ్యాయ వృత్తి నిపుణులుగా మన పిల్లల సమూహంతో తరగతి నిర్వహించాల్సి ఉంటుంది. సమూహంలోని పిల్లల వైయక్తిక అవసరానికి విలువనిస్తూ అందరిని కలిపి గుణాత్మక విద్యను అందించడమే సహిత విద్య. ఇది ఇప్పటి వరకు మనం చేస్తున్నదే అయినా ఇంతరవకు దానికి ఒకపేరు పెట్టలేదనే విషయం ఆశ్చర్యం కలిగిస్తుంది. అవును. మనం పురాతన కాలం నుండి విద్యార్థులలోని భిన్నత్వాల ఆధారంగానే బోధన జరుపుతూ వారి సామర్థ్యాల వారీగా సమాజానికి ఉపయోగపడుతూ అభివృద్ధి చెందేలా విద్యను అందిస్తున్నాము. తర్వాత కాలంలో విద్యా వ్యవస్థలోని వివిధ విభాగాలు నుండి వచ్చిన ఒత్తిడి వలన ఇలాంటి ప్రజాస్వామ్య అభ్యాసం నుండి దూరంగా జరిగాము. విద్యా దార్శనికుల ఆలోచనల నుండి పురుడు పోసుకున్న సహిత విద్య అంటే ఏమిటో ఇప్పుడు నేర్చుకుందాం.

సహిత విద్య అంటే విద్యావ్యవస్థలు నిరాదరణకు గురయ్యే ప్రమాదం గల పిల్లలందరిని విద్యావంతులుగా చేయడమే. అభ్యాసకులందరు కలిసి ఒకే దగ్గర ఒకే రకమైన అవకాశాల ద్వారా విద్యను పొందాలని సహిత విద్య కోరుకుంటుంది. ఈ వ్యవస్థలో తల్లిదండ్రులు, సముదాయం, ఉపాధ్యాయులు, పరిపాలకులు, విధాన రూపకర్తలందరు భిన్న అవసరాలు గల పిల్లలకు మద్దతును అందించాల్సిన ముఖ్యమైన వ్యక్తులు. దీనిని ఒక సమస్యగా కాకుండా ఒక అనుభవంగా చూడాల్సిన అవసరం ఉంది.

సమ్మిళిత తరగతి గదిలో మనం ప్రధానంగా దృష్టి సారించాల్సిన విషయం ఏమిటి?

క్రింది సందర్భం ద్వారా దానిని అర్థం చేసుకుంటాం.

లత అనే ఉపాధ్యాయురాలు భాషా పుస్తకంలోని మామిడి పండు అనే పాఠాన్ని 4వ తరగతి విద్యార్థులకు బోధించుటకు సన్నద్ధం అవుతుంది. పాఠాన్ని మామిడి పండ్లు లభించే కాలంలో చెప్పాలని నిర్ణయించుకుని ఒక్కో విద్యార్థి నుండి ఒక్కో రూపాయి వసూలు చేసి, వాటితో పండిన మామిడి పండ్లను తీసుకువచ్చింది. విద్యార్థులను చిన్న చిన్న సమూహాలుగా విభజించి, అందరిని పాఠశాలలోని మామిడి చెట్లు క్రింద కూర్చోబెట్టారు. ఒక్కో జట్టు ముందు రెండు మామిడి పండ్లు ఉంచి, పాఠంలోని మామిడి పండు యొక్క రంగు రుచి, ఆకారం మరియు నాణ్యత (Texutre)ల గురించి ఇచ్చిన అంశాన్ని పెద్దగా చదివినారు. పిల్లలు పాఠంలో వచ్చే నూతన పదాలను రాస్తుండగా, ఉపాధ్యాయురాలు మామిడి పండుకు సంబంధించిన పదాల అర్థాలను ఎదురుగా వున్న మామిడి పండ్లతో అనుసంధానం చేస్తూ వివరిస్తున్నారు. పిల్లలు మామిడి పండుని పట్టుకుని, వాసన చూస్తూ, దాని ఆకారంలోని

నోట్స్

ప్రత్యేకతను పరిశీలిస్తున్నారు. ఉపాధ్యాయురాలు ధరించిన చీరపై గల మామిడి పండు డిజైన్‌లను పిల్లలు గుర్తించారు. అలాగే ఉపాధ్యాయురాలు మామిడి పండు ఆకారం ముద్రించి వున్న ఆహ్వాన పత్రికలను, శుభాకాంక్షలు తెలిపే పత్రికలను విద్యార్థులకు చూపారు. మామిడి పండు రుచి తప్ప మిగతా అన్ని విషయాలను వివరించడం జరిగింది. పాఠాన్ని ముగించే ముందు ఉపాధ్యాయురాలు పిల్లలందరిని అక్కడే నిల్వ చేయబడి వున్న నీళ్ళతో తమ చేతులను శుభ్రం చేసుకోమని చెప్పటంతో ప్రతి జట్లులో, ఒక విద్యార్థి మిగతా విద్యార్థుల చేతులకు నీళ్ళను పోయడం జరిగింది. విద్యార్థుల ముందు ఉన్న మామిడి పండ్లను ముక్కలుగా కోసి వారికిచ్చెను. దానితో నోరూరిస్తూ నిండుగా రసంతో వుండి, అత్యంత రుచి కలిగిన మామిడి పండ్లను విద్యార్థులందరూ ఆస్వాదించారు. ఇక్కడ ఉపాధ్యాయురాలు పాఠం బోధిస్తున్నంతసేపూ ఏం చేసారు?

- ప్రతి విద్యార్థిని జట్టులో భాగస్వామిగా చేయడం జరిగింది.
- విద్యార్థుల అవసరాలకనుగుణంగా తరగతి గదిని భౌతికంగా, వైఖరులపరంగా పునర్నిర్మాణం చేయడం జరిగింది.
- భిన్న అవసరాలు గల పిల్లలు ప్రతిస్పందించేలా చేసే అభ్యాసాలపై దృష్టి పెట్టారు.

పై వృత్తాంతంలో అనేక ఇతర అంశాలున్నాయి. వాటిని సేకరించి క్రింద ఇవ్వబడిన స్థలంలో పట్టికలాగా రాయండి.

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

పిల్లలందరికి ప్రభావవంతమైన అభ్యసనమే సహిత విద్య. ఇది అవకాశాలలో సమానత్వం (Equality of Oppurtunities) అనే సాంఘిక నమూనాపై ఆధారపడి వుంది. ప్రకృతి మరియు మానవత్వాలలో భాగమైన వైవిధ్యతను గౌరవిస్తూ, అంగీకరించటం అనే సూత్రంపై సహిత విద్య ఆచరణ ఆధారపడి వుంది.

## 7.2.2 సహిత విద్య – అవసరం – ప్రాధాన్యత

విద్యను పొందడం అనేది ప్రతి పిల్లవాడి హక్కు. సమాజంలో సమానత్వం అభివృద్ధి చెందుటకు భిన్న వ్యక్తుల అవసరం ఉంది. ఆ అవసరాన్ని సహిత విద్య తీరుస్తుంది.

ఇప్పుడు భిన్న కోణాలలో సహిత విద్య అవసరాన్ని పరిశీలిద్దాం.

### మానవ హక్కులు

- ఎవరూ కూడా ఏ విద్యార్థినైనా తన అభ్యసన సామర్థ్యం ఆధారంగా గాని, సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక మరియు కుటుంబ నేపథ్యం ఆధారంగా గాని వివక్షకు గురి చేయరాదు.

### విద్య

- సమ్మిళిత వాతావరణంలో ఆ విద్యార్థులు అభ్యసనపరంగా, సాంఘికంగా మెరుగ్గా ఉంటున్నారని వివిధ పరిశోధనలు తెలుపుతున్నాయి.
- నిబద్ధత, సహకారం విషయంలో, విద్యావనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంలో సహిత విద్య ప్రభావవంతంగా పనిచేస్తుంది.

### సాంఘిక అంశాలు

- పిల్లలందరూ తమ పరిసరాలలో ఉన్న భిన్న వ్యక్తులతో సంబంధాలు ఏర్పరుచుకోవడంతో ప్రధాన జీవన స్రవంతిలో తేలికగా కలిసిపోగలరు.
- పిల్లలో భయాన్ని తగ్గించి, స్నేహాన్ని పంచే శక్తి సహిత విద్యకు కలదు.
- సహిత విద్య తోటి వ్యక్తుల మధ్య పరస్పర గౌరవాన్ని, అవగాహనను మరియు కనికరములను పెంచుతుంది.

### మానసికాంశాలు

- సహిత విద్య జట్టులో తాము భద్రంగా, సురక్షితంగా ఉంటామనే భావనను పెంచుతుంది.
- భిన్నత్వంలో వైయక్తిక సామర్థ్యం పట్ల నమ్మకాన్ని పెంచుతుంది.

సహిత విద్య పిల్లలు వివిధ రకాలుగా అభివృద్ధి చెందుటకు తోడ్పడుతుంది. సాంఘికంగా, భౌతికంగా, సృజనాత్మకంగా మరియు చలన కౌశలాలపరంగా సవాళ్ళను ఎదుర్కొంటున్న పిల్లలకు ఉపయోగపడుతుంది. సాధారణ తరగతి వాతావరణాన్ని ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరాలకనుగుణంగా సర్దుబాటు చేయగలిగినప్పుడు వారు బాగా చేయగలుగుతారు. సహిత విద్య పాఠశాలలో న్యూనతా భావంతో వున్న పిల్లలలో వ్యక్తులపట్ల అధిక సహన, స్థాయిలను పంచుటకు ఉపయోగపడుతుంది. ప్రత్యేక అవసరాల పిల్లలను విద్యా వ్యవస్థ నుండి వేరు చేసినట్లైతే తరువాత కాంలో వారిని ఏ స్థాయిలో కూడా సమాజంలో కలిసేలా చేయడం కష్టమవుతుంది. ఈ విధంగా సహిత విద్య అంగీకరిస్తూ, గౌరవిస్తూ భిన్నత్వాన్ని నిలుపుకునే సమ్మిళిత సమాజానికి పునాదులు వేస్తుంది (MHRD 2005).

### సహిత విద్య - ప్రయోజనాలు

- సహిత విద్య పేదరికపు వలయాన్ని ఛేదించడంలో, వేర్పాటును ఆపివేయడంలో సహాయం చేస్తుంది.
- పిల్లలు తమ కుటుంబాలతో, సముదాయాలతో కలిపి జీవించేలా ప్రోత్సహిస్తుంది.
- సమాజంలో వివిధ స్థాయిలలో గల వివక్షతలను తొలగించుటకు సహిత విద్య తోడ్పడుతుంది.
- దేశాభివృద్ధి కొరకు విస్తృత స్థాయిలో వ్యక్తులమధ్య సమ్మిళితత్వాన్ని పెంచుతుంది.



నోట్స్

సహిత విద్య గురించి మీరు అవగాహన చేసుకున్న అంశాలను క్రింద ఇవ్వబడిన స్థలంలో రాయండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

### 7.2.3 సహిత విద్య భావన మిగతా భావనల నుండి ప్రత్యేకమైనది

**భావనలు :** కాలక్రమంలో "సమగ్ర విద్య" భావన స్థానంలోకి సహిత విద్య భావన వచ్చి చేరింది. ఈ రెండు భావనల అర్థం ఒకటేనని కేవలం పదాలే వేరని చాలామంది విద్యావేత్తలు భావించారు. అయితే సహిత విద్య అర్థం సమగ్రవిద్య అర్థం కంటే ఉన్నతమైనది, విస్తృతమైనది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రధాన స్రవంతి నుంచి వేరు చేయకుండా బోధించే విద్యా విధానాన్ని సమగ్ర విద్య మరియు ప్రధాన స్రవంతిలో కలపడం (Main streaming) వంటి పదాలతో సూచిస్తూ వచ్చారు. సహిత విద్యను ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వేరు చేయకుండా బోధించే విద్య అనే అర్థంలో వాడుతున్నారు. ఇది చాలా విస్తృతమైనది. సహిత విద్యను విద్య కోసం ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పిల్లల నుండి వేరు చేయకుండా ఉండటానికి వాడుతున్నారు. ఇప్పుడు ఈ మూడు పదాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం.

### జనజీవనంలో కలపడం (లేదా) ప్రధాన స్రవంతిలో కలపడం (Main Streaming)

మొదటిగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కూడా ప్రధాన స్రవంతి (లేదా) జన జీవనంలో కలిపే విద్యను అందించుటకు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి వారికి తగినవిధంగా శిక్షణనిచ్చి, సన్నద్ధం అయిన తర్వాత వారిని ప్రధాన విద్యావ్యవస్థలోకి మార్చటం జరుగుతుంది. ఇక్కడ పాఠశాల యొక్క బోధన మరియు సాంఘిక డిమాండ్లను నెరవేర్చగలగడమే విద్యార్థి సన్నద్ధతగా చెప్పవచ్చు. ఈ విధానాన్నే జనజీవనంలో కలపడం (లేదా) ప్రధాన స్రవంతితో కలపడంగా చెప్పడం జరిగింది.

నోట్స్

## సమగ్ర విద్య (Integrated Education)

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పిల్లలకు ఉద్దేశించిన విద్యా కార్యక్రమాలలో భాగస్వాములుగా చేయడమే సమగ్రవిద్య. అందులో పాల్గొనాల్సిన బాధ్యత విద్యార్థిదే. ఇక్కడ పాఠశాలలుగాని, తరగతి గదులు గాని బోధనాభ్యసన ప్రక్రియలు గాని ప్రత్యేక అవసరాలుగల పిల్లలకనుగుణంగా సర్దుబాటు చేయబడి ఉండవు. విద్యార్థులను అందరితోపాటు ఒకే సమయంలో ఒకే తరగతిలో కూర్చోబెట్టడం జరుగుతుంది.

## సహిత విద్య (Inclusive Education)

పైన పేర్కొన్న ఆలోచనలు, ఆచరణలను మనం ఒక విస్తృతమైన ప్రజాస్వామ్యయుత దార్శనికతను అమలుచేయడానికి ఆధారాన్ని ఏర్పరచటమే సహితవిద్య అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. దీనిలో భాగంగా పిల్లలందరిని ఎలాంటి వివక్షత లేనటువంటి ఒకేరకమైన వాతావరణంలో అభ్యసించుటకు గాను పాఠశాలలను సముదాయాలుగా పునర్నిర్మించటం జరుగుతుంది. ఇలాంటి తరగతిలో ఉపాధ్యాయుడు పిల్లల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండటంతోపాటు ఒకే తరగతిలో పిల్లలందరికి నాణ్యమైన విద్య అందించబడటమనేదే సహిత విద్య ప్రధానతత్వం. సహిత విద్యలో భాగంగా పిల్లల వైయక్తిక అవసరాలను తీర్చేలా తరగతి గది వాతావరణాన్ని సర్దుబాటు చేస్తూ, పాఠ్యప్రణాళిక, సమయాలను కూడా వారికనుగుణంగా మెరుగుపర్చి ప్రత్యేక బోధనాపద్ధతులను ఉపయోగిస్తూ అదనపు సహాయాన్ని అందించడం జరుగుతుంది.

## సహిత విద్య మరియు సమగ్ర విద్యల మధ్య బేధాలు

ఈ రెండింటికి ఒక విషయంలో సారూప్యత కలదు. అదే ప్రత్యేక అవసరాలుగల పిల్లలను సాధారణ పాఠశాలలో ఉంచడం. ఇది మినహా అన్ని విషయాలలో భేదాలున్నాయి.

సమగ్ర విద్యలో పిల్లవాడు సాధారణ వ్యవస్థకి అలవాటు పడాలి అనే అంశానికి ప్రాధాన్యతను ఇస్తూ ప్రత్యేక అవసరాల పిల్లలను, యువతను జన జీవనంలో కలిసేలా సాధారణ పాఠశాలలో చేర్చడం జరుగుతుంది. ఇక్కడ పిల్లవాడు అలవాటు పడేంతవరకు వారికి శిక్షణ ఇవ్వబడుతుంది. ఉదాహరణకు శ్రవణ లోపం కలిగిన పిల్లలకి శబ్దాన్ని వినిపించే యంత్రం (Hearing aid) ల ఏర్పాటుతో పాటు, మాట్లాడటంలో శిక్షణ (Speech Training) వనరుల గదిలో ఇవ్వబడుతుంది. అదేవిధంగా దృష్టిలోపం గల పిల్లలను వనరుల గదికి పంపడం ద్వారా గాని, బ్రెయిలీ లిపిని నేర్పించే ప్రత్యేక విభాగాలకు పంపించడం ద్వారా గాని, ప్రత్యేక తర్ఫీదు అందించబడుతుంది. చలన కౌశలాలలో సమస్య గల పిల్లలకి చలన పరికరాలను అందించడంతో పాటు పాఠశాల యొక్క భౌతిక పరిస్థితులలో కూడా మార్పులు చేసినట్లైతే పిల్లలు తేలికగా పాఠశాలకు వెళ్ళగలరు. ఈ విధంగా బోధించడం ద్వారా ప్రజల ఆలోచనలను (mindset) కూడా మార్చుటకు వీలవుతుంది.

సమగ్ర విద్య అనేది మనందరిని సహిత విద్య బోధించుటకు సన్నద్ధం చేస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. అన్ని సందర్భాలలో అందరి పిల్లలకు వర్తించే ఆలోచనాత్మక మరియు క్రియాత్మక పద్ధతే సహిత విద్య. సహిత విద్యలో పిల్లవానిని మార్చుటకంటే వ్యవస్థను మార్చుటకు ప్రయత్నం జరుగుతుంది. ఇందులో ప్రత్యేక అవసరాల గల పిల్లలు, సాధారణ పిల్లలు మరియు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉన్న పిల్లలందరూ ఒకే సాధారణ తరగతి గదిలో పూర్తి సమయం సభ్యులుగా ఉంటారు. ఈ విధానంలో రోజువారీ తరగతి కార్యకలాపాలలో ప్రతి పిల్లవాడు పాల్గొనుటకై కావలసిన మద్దతును అందించడం జరుగుతుంది. పిల్లల అవసరాలకు తగినట్లు వ్యవస్థ తనను తాను మార్చుకుంటూ, అనుకూలపర్చబడిన పాఠ్యప్రణాళిక (Adapted Curriculum), వనరులు, బోధనా కృత్యాలు (Instructional practices) ద్వారా పిల్లవానికి మద్దతు అందించబడుతుంది. ఈ సహాయం అనేది అదనపు సిబ్బందిని నియమించడం ద్వారాగాని, సిబ్బందికి అదనపు శిక్షణ ఇవ్వడం ద్వారా గాని, సంప్రదింపుల ద్వారా గాని ఉండవచ్చు. పిల్లలందరూ ఎలాంటి ఆత్మన్యూనతకు గురికాకుండా స్వేచ్ఛగా పాల్గొనేలా పాఠ్యాంశాలు, సహపాఠ్యాంశాలు మెరుగుపరచబడతాయి.

**పట్టిక – సమగ్ర విద్య మరియు సహిత విద్య మధ్య బేధాలు**

| సమగ్ర విద్య | సహిత విద్య |
|---|---|
| – ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పాఠశాలలో చేర్పించడం | – వైకల్యం కలిగిన పిల్లలతో పాటు, విద్య పొందడంలో సవాళ్ళను ఎదుర్కొంటున్న పిల్లలను కూడా వారి పరిసరాలలోని సాధారణ పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది. |
| – వైకల్యం కలిగిన పిల్లలను, సాధారణ పిల్లల నుండి వేరుచేయడంలేదు. | – వైకల్యం కలిగిన పిల్లలనే కాకుండా, సాంఘికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా భాషాపరంగా నిరాదరణకు గురైన పిల్లలను కూడా వేరుచేయడం లేదు. |
| – పిల్లలే ప్రస్తుత వ్యవస్థకనుగుణంగా సర్దుబాటు చేసుకోగలగాలి. | – పిల్లల అవసరాలకు అనుగుణంగా అవసరమైన మార్పులను వ్యవస్థ చేస్తుంది. |
| – అదనపు సహాయం కోసం పిల్లవాడు వనరుల గదిలో ఉంచబడతాడు. | – పిల్లవానికి కావాల్సిన ఏ సహాయం అయినా సాధారణ తరగతిలోనే అందించబడుతుంది. |
| – పిల్లవానిలోని లోపాలను ప్రధానంగా చూడడం జరుగుతుంది. | – పిల్లవానిలోని లోపాలను ఎత్తిచూపకుండా అవసరమైన విధంగా పాఠ్య సహపాఠ్య కార్యక్రమాలు మెరుగుపరచబడతాయి. |

నోట్స్

భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ సమాజం యొక్క ప్రత్యేకత. దేశ సామాజిక వ్యవస్థకనుగుణంగా విద్యా వ్యవస్థ పనిచేస్తుంటుంది. అభివృద్ధి ప్రక్రియలో భాగంగా సమాజంలో ఏకత్వం కంటే భిన్నత్వమే ఎక్కువగా కన్పిస్తుంది. సమాజంలోని కులవ్యవస్థలోని అంతరాలు, ఆర్థికస్థాయి, లింగభేదం, అసమానమైన పట్టణీకరణ లాంటివి అందరికి విద్యను పొందడంలో కృత్రిమ అవరోధాలను సృష్టిస్తున్నాయి. ప్రస్తుతం జాతీయ అంతర్జాతీయ సంస్థలన్నీ సమాజంలో నిరాదరణకు గురైన సమూహాలకు విద్యనందించడాన్ని హక్కుగా భావించి దానిని సహిత విద్య సాధించుటకు విస్తృతంగా కృషి చేస్తున్నాయి. సమాజంలో పెరుగుతున్న భిన్నత్వాన్ని అధిగమించి మనందరి ఐక్యతను తరగతి గది నుండే నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి – 1

(1) సహిత విద్య అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

(2) సహిత తరగతి గదిలో ఉపాధ్యాయుడు దృష్టి పెట్టాల్సిన ఏవైనా (Inclusive Classroom) రెండు అంశాలను పేర్కొనండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

(3) సహిత విద్య వల్ల కలిగే ప్రయోజనాలలో ఏవైనా రెండింటిని రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

(4) సమగ్ర విద్య మరియు సహిత విద్యల మధ్యగల భేదాలలో ఏవైనా రెండింటిని రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

నోట్స్

## 7.3 సహిత విద్యను ప్రభావితం చేసే కారకాలు (Factors Affecting Inclusive Education)

సహిత విద్య అనేది విద్యలో ప్రపంచసరళిగా మారిందని మనకు తెలుసు. సహిత విద్యా కార్యక్రమం విజయవంతం కావాలంటే దానిని అమలుచేసే సంస్థలన్నీ బాలల హక్కులను అంగీకరించాల్సి వుంటుంది. తమ సముదాయంలోని పిల్లల సామర్థ్యాలకతీతంగా, పిల్లలందరి అవసరాలు తీర్చగలగేలా పాఠశాలను సన్నద్ధం చేసి సహిత విద్యను అందించడం అనే ఆలోచన చూడటానికి చిన్నగా కన్పించినప్పటికి లక్ష్యాలను సాధించడంలో చెప్పుకోదగిన అవరోధాలెన్నో వున్నాయి. సహిత విద్యను అందించాలనే కలను సాకారం చేసుకోవడం అనేది ఎన్నో సవాళ్ళతో కూడివుంది. ఈ పాఠ్యాంశంలో అలాంటి సవాళ్ళు కొన్నింటిని గురించి చర్చించడం జరిగింది.

### 7.3.1 అభ్యాసకుల మధ్య వైవిధ్యత

ఒకే వయస్సు కలిగిన పిల్లల సమూహంలోని పిల్లల మధ్య ఎంతో వైవిధ్యత ఉంటుంది. కుటుంబ నేపథ్యం, ప్రేరణ, అభ్యసన సామర్థ్యం, చదువులో విజయం సాధించడంలో సహాయపడే వైయక్తిక లక్షణాలు, వైఖరులు, ఆసక్తులు మరియు నిబద్ధత వంటి విషయాలలో పిల్లల మధ్య ఎంతో వైవిధ్యత ఉంది. ఇన్ని వైవిధ్యతలు కలిగిన అంశాలన్నింటిని ఏకం చేసి ఒకటిగా బోధించడం అనేది కష్టంతో కూడుకున్నది.

### 7.3.2 ఉపాధ్యాయుల సన్నద్ధత

పిల్లవాడికి గల భిన్న అవసరాలను గుర్తించడం అనేది ఒక నైపుణ్యం. ఉపాధ్యాయులందరు తప్పనిసరిగా ఈ నైపుణ్యాన్ని కలిగి వుండాలి. ఉపాధ్యాయ సంసిద్ధత కార్యక్రమాల ద్వారా ఈ సమస్య అధిగమించగలం. రోజూ తరగతి గదిలోని భిన్న విద్యార్థులకు బోధించడంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ యివ్వడం అవసరం. అయితే మనదేశంలోని ఉపాధ్యాయులును సహిత విద్య బోధనలో పూర్తి స్థాయి సుశిక్షితులు చేయలేకపోవడం అనేది సహిత విద్యా కార్యక్రమాలను ప్రమాదంలో పడవేస్తుంది.

### 7.3.3 అవస్థాపనా సౌకర్యాలు

పాఠశాల ఉనికి, స్థలం, తరగతి గది రూపకల్పన అనేవి సహిత విద్యను అందించడంలో తోడ్పడే ప్రధానాంశాలు. మన దేశంలో చాలా పాఠశాలలో అభ్యసనకు కావాల్సిన కనీస సౌకర్యాలు కూడా లేవు. పాఠశాల అనేది రణగొణ ధ్వనులకు దూరంగా, విశాలమైన ఆటస్థలంలో తగినంత గాలి, వెలుతురు వచ్చే తరగతి గదులను కలిగి లోపల బయట పిల్లలు స్వేచ్ఛగా తిరగడానికి కావాల్సినంత స్థలం ఉండి, సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణకు అవకాశాలను కలిగి ఉండాలి. ఇలాంటి సౌకర్యాలన్నీ సహిత విద్యను విజయవంతంగా అమలు చేయడంలో తోడ్పడతాయి.

నోట్స్

### 7.3.4 వనరుల లభ్యత

మన పాఠశాలలు అభ్యసన ప్రక్రియలో పిల్లలకు తోడ్పడే వివిధ రకాల వనరులను అందించడంలో వెనుకబడివున్నాయి. ఉపాధ్యాయులు వివిధ రకాల బోధనాభ్యసన సామగ్రిని వినియోగించడంలో పూర్తిస్థాయి సామర్థ్యాలను కలిగిలేరు. సరైన సామగ్రి లేకుండా తరగతి గదిలో పిల్లల భిన్న అభ్యసన అవసరాలను తీర్చడంలో ఉపాధ్యాయులు సవాళ్ళను ఎదుర్కొంటున్నారు.

కొంతమంది విద్యార్థుల విషయంలో వృత్తి నిపుణుల సహాయం చాలా అవసరం. ముఖ్యంగా క్లినికల్ సైకాలజిస్టులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, సామాజిక కార్యకర్తలు, ఆడియాలజిస్ట్, భాషణ-భాషా నిపుణులు (Speech Language pathologist), ఫిజియోథెరపిస్టుల వంటి నిపుణుల అవసరం ఎంతో ఉంది. అయినప్పటికీ సరిపోయినంత మంది నిపుణులు ఈ రంగంలో పనిచేయడంలేదు. ఇలాంటి నిపుణుల సహాయాన్ని పొందడానికి మన పాఠశాలలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో చాలా తక్కువ అవకాశాలున్నాయి.

"ఒంటరిగా మనం చేయగలిగింది కొంతే, అదే కలిసికట్టుగా చేస్తే ఎంతో చేయగలం"

– హెలెన్ కెల్లర్

*"Alone we do so little, together we do so much" - Helen kellar.*

### 7.3.5 మూల్యాంకన వ్యవస్థ

మన మూల్యాంకన ప్రక్రియలోని కఠినత్వం వల్ల పిల్లలను తప్పుగా అంచనా వేయడం జరుగుతుంది. భిన్న అభ్యాసకులకు భిన్నమైన మూల్యాంకన విధానాలను ఉపయోగించాల్సిన అవసరం ఉంది. ఒక పిల్లవాడు రాయలేకపోవడం వల్ల అతని ఇతర సామర్థ్యాలను మూల్యాంకనం చేయడం లేదు. చదవడం, రాయడం ద్వారా కాకుండా ఇతర పద్ధతుల ద్వారా మూల్యాంకనం చేయాల్సిన పిల్లలకు వాటిని ఎంచుకునే అవకాశం ఇవ్వడం లేదు. ఇది పిల్లలలో కుంఠనానికి (Frustration) దారితీసి వారిని విద్యావ్యవస్థ నుండే వెలుపలికి వెళ్ళేలా చేస్తుంది. ఇది సహిత విద్యకు పెద్ద అవరోధంగా ఉంది.

"ప్రతి ఒక్కరు తెలివిగలవారే కాని ఒక చేపను చెట్టు ఎక్కే సామర్థ్యం ఆధారంగా మూల్యాంకనం చేసినట్లైతే, తన జీవితాంతం తను ఒక మూర్ఖురాలిని అనుకుంటూ జీవిస్తుంది." – ఆల్బర్ట్ వేన్‌స్టీన్

*"Every one is genius, But if you judge a fish on its ability to climb the tree, It will live its whole life believing that it is stupid "  - Albert Einstein.*

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

1. సహిత విద్యను ప్రభావితం చేసే కారకాలు ఏవైనా నాల్గింటిని రాయండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 7.4 సమ్మిళిత తరగతి గదిని రూపొందించడం

పై విభాగంలో దూరదృష్టి గలిగిన విద్యావేత్తల కలను అర్థవంతంగా సాధించడంలో గల అవరోధాలను గురించి చదవడం జరిగింది. సహిత విద్యకు సంబంధించిన జాతీయ, రాష్ట్ర స్థాయిలలోని విధానాలు ఎలా ఉన్నప్పటికీ, దానిని తరగతి గదిలో అమలుచేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే. తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఎంత ప్రభావవంతంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### 7.4.1 అభ్యసన సామగ్రిని ఉపయోగించడం

తరగతి గది బోధనలో నాణ్యతను పెంచాలంటే అభ్యసనను పెంచటానికి తోడ్పడే వివిధ రకాల సామగ్రి ఉపాధ్యాయుడికి అవసరం. వివిధ రకాల అభ్యసన సామగ్రిని ఉపయోగించినట్లైతే ఏ పిల్లవాడైనా పూర్తిస్థాయిలో అభ్యసన ప్రక్రియలో పాల్గొనగలుగుతాడు.

#### దృశ్య సామగ్రి (Visual material)

చిత్రాలు, ఫోటోలను అభ్యసనకు అవసరమైన సందర్భంలో ఉపయోగించాలి. ఒక సముద్ర గుర్రం లేదా తాజ్‌మహల్ చిత్రాన్ని గాని చూపించి బోధించినట్లైతే, పదాలను ఉపయోగించి చెప్పిన బోధన కంటే ఎక్కువ ప్రభావం చూపుతుంది. గొప్ప వ్యక్తుల చిత్రాలుగాని, అరుదైన జంతువుల, మొక్కల చిత్రాలుగాని, చారిత్రక ప్రదేశాల, సందర్భాల ఫోటోలు గాని బోధనలో ఉపయోగించినట్లైతే పిల్లలు సరైన విధంగా ఊహించుకోగలుగుతారు.

#### స్పర్శ ద్వారా తెలుసుకోవడానికి వీలున్న సామగ్రి (Tectual Material)

వాస్తవ వస్తువులను గాని వాటి నమూనాలను గాని ఉపయోగించినట్లైతే అవి అభ్యసనను సులభతరం చేస్తాయి. ఘనము (**Prism**) గురించి బోధించాలంటే మాటల ద్వారా గాని, చిత్రాల ద్వారా గాని బోధించడం అనేది నమూనాను చూపించి బోధించినంత ప్రభావవంతంగా ఉండదు. శరీరంలో అంతర్గత అవయవాలను, గురించి, రేఖా గణిత అంశాలను నమునాలతో బోధిస్తే చాలా బాగా అర్థం చేసుకుంటారు. స్పర్శ ద్వారా తెలుసుకోగల సామగ్రి వాస్తవ వస్తువులు అయివుంటే బావుంటుంది. ఉదా: మందార పువ్వును తరగతికి తీసుకువచ్చి దాని నిర్మాణం, ఆకృతిని వివరించటం, ఒక మామిడి పండును తీసుకువచ్చి దాని లక్షణాలను వివరిస్తూ పండ్లలో రాజువంటిది అని చెప్పిన ఆ బోధన అర్థవంతంగా ఉంటుంది.

**పరిసరాల వాతావరణం:** మన చుట్టూనే ఎన్నో రకాల అభ్యసన సామగ్రి అందుబాటులో ఉంది. పూల మొక్కలు, ఔషధ మొక్కలు, చెట్లు, పాకుడు జాతి మొక్కలు, తీగ పాకే మొక్కలు, పొదలు లాంటి భావనలను మన చుట్టూ ఉన్న మొక్కలతోనే అర్థవంతంగా బోధించవచ్చు. విద్యార్థులను దగ్గరలోని తపాలా కార్యాలయానికి, బ్యాంకుకి, ఆసుపత్రికి గాని తీసుకువెళ్ళి అక్కడ సిబ్బంది మనకు సహాయం చేయడానికి ఏ విధంగా పనిచేయుచున్నారు చూపించినట్లైతే ఆ అనుభవాలు పిల్లవానికి బాగా ఉపయోగపడతాయి.

నోట్స్

**ప్రదర్శనలు :** పిల్లల అభ్యసనను మెరుగుపరుచుటకు అందుబాటులో వున్న వనరులతో ప్రదర్శనలు కూడా నిర్వహించవచ్చు. చెట్ల ఆకుల ద్వారా నీరు ఏ విధంగా ఆవిరి రూపంలో బయటకి వెళుతుందో ఒక చిన్న పారదర్శక ప్లాస్టిక్ సంచి, దారం సహాయంతో వివరించవచ్చు. నిరుపయోగంగా ఉన్న అట్ట ముక్కలను ఉపయోగించి రేఖాగణిత అంశాలకు సంబంధించిన సూత్రాల సాధన మరియు ఫార్ములాలను తేలికగా ప్రదర్శించవచ్చు.

## సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం (ICT)

సమాచార ప్రసార సాంకేతికత అనేది మనకు ఎంతో విస్తృతస్థాయిలో ఎలక్ట్రానిక్ అభ్యసన సామగ్రిని అందిస్తుంది. నిజమైన వస్తువులను తరగతికి తీసుకురాకుండానే కంప్యూటర్ సహాయంతో వాటిని మనం విద్యార్థులకు చూపించగలం. అన్ని పాఠశాలలో "ఘనం" **(Prism)** అందుబాటులో లేకపోవచ్చు. క్లిష్టమైన ఘనము భావనను కంప్యూటర్ ద్వారా చాలా అర్థవంతంగా బోధించడానికి అవకాశం కలదు. క్లిష్టమైన ఆహారం జీర్ణం అయ్యే విధానాన్ని కంప్యూటర్ మల్టీమీడియా ద్వారా విద్యార్థులకు తేలికగా చూపించవచ్చు. వివిధ రకాల రసాయన బంధాలలో ఎలక్ట్రాన్‌లు ఏ విధంగా పాల్గొంటున్నాయో అనే విషయాన్ని కంప్యూటర్ సహాయంతో చాలా బాగా వివరించగలం. తక్కువ వ్యయం అయ్యే సామగ్రిని ఉపాధ్యాయుడు తయారు చేసుకొని బోధనలో ఉపయోగిస్తే బావుంటుంది. మన పరిసరాలలో వృధాగా పడియున్న వస్తువులను మనకు కావాల్సిన విధంగా వాడుకోవచ్చు. మనం వాటిని ఉపయోగించటం మొదలుపెడితే ప్రతీది మనకు ఉపయోగకరంగానే కన్పిస్తుంది.

పిల్లలు ఆనందంగా అభ్యసనలో భాగస్వాములవుతుంటే ఉపాధ్యాయులు సంతోషంతో తన చుట్టూ ఉన్న ప్రతిదానిని సృజనాత్మక కోణంలో చూస్తారు. రంగు రంగు అట్టలతో వివిధ రకాల ఇంటి నమూనాలను తయారుచేయవచ్చు. పాఠశాలలో దొరికే వివిధ రకాల చెట్ల విత్తనాలతో 2+2 = 4 అనే భావనను అర్థవంతంగా నేర్పించవచ్చు. రంగుల రిబ్బన్‌తో మనదేశ పటంలోని రాష్ట్రాల సరిహద్దులను అందంగా చూపవచ్చు. పాత పత్రికలు మనకు అభ్యసన సామగ్రిని తయారుచేయడానికి మంచి వనరులుగా ఉపయోగపడతాయి. మనం మొదలుపెడితే అందులోని మార్పుని ఆనందించవచ్చు.

భిన్న రకాల అభ్యసన సామగ్రి పిల్లలందరూ తరగతిలో క్రియాశీలంగా పాల్గొనేలా చేసి, వారిలో విసుగును తొలగించి ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరుఅయ్యేలా చేస్తుంది.

## 7.4.2 భౌతిక పరిసరాలను మెరుగుపరచడం

మన నివాస ప్రాంతం మనకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉండాలి. పిల్లవాడు ఒక పాఠశాలలో ఒక చోటు నుండి ఇంకోచోటుకి వెళ్ళడంలో ఇబ్బందిపడుతుంటే, తన అవసరాన్ని గుర్తించి సరైన పాఠశాలను ఎంచుకోవాలి. మెట్లు ఎక్కడంలో ఇబ్బందిపడుతుంటే తరగతి గదిని కింది అంతస్థుకు మార్చాలి. మూలకు వున్న తరగతి వరకు పిల్లవాడు వెళ్ళలేకపోతున్నాడు లేదా వెళ్ళడానికి అధిక సమయం తీసుకుంటున్నప్పుడు తరగతిని ప్రధాన ద్వారం వద్దకు మార్చాలి.

పరిశీలించాల్సిన మరొక ముఖ్య అంశం తరగతి గదిలోని స్థలం. అది పిల్లవాడు స్వేచ్ఛగా సంచరించుటకు వీలుగా వుండి, బల్లలు పిల్లవాని అవసరానికి తగినట్లు ఉండాలి. శ్రవణ లోపం వున్న విద్యార్థిని ముందు వరుసలోని బల్ల మధ్యలో కూర్చోబెట్టాలి. ఉపాధ్యాయుని ప్రత్యేక పరిశీలన అవసరం అయిన విద్యార్థిని ఉపాధ్యాయునికి అందుబాటులో కూర్చోబెట్టాలి.

అదేవిధంగా వెలుతురును చూడడంలో ఇబ్బంది పడే విద్యార్థిని ముఖం మీద వెలుతురు తక్కువగా పడే చోట కూర్చోబెట్టాలి. గది వాతావరణం లోపల, బయట నుంచి వచ్చే ధ్వనులను అదుపులో ఉంచాలి. తొందరగా దృష్టిని మరల్చుకునే విద్యార్థులను కిటికీలు, వసారాలకు దూరంగా తరగతి మధ్యలో కూర్చోబెట్టాలి. అలానే శబ్దాలు వస్తున్న బల్లలు, కుర్చీలను మరమ్మతు చేయించాలి. ఫ్యాను, ట్యూబ్‌లైట్లు. కొంతమంది పిల్లల ఏకాగ్రతను దెబ్బతినే అవకాశం వుంది. కాబట్టి సాధ్యమైనంత వరకు సహజమైన గాలి వెలుతురునే ఉపయోగించుకోవాలి. తరగతిలో వ్రేలాడదీసిన చార్టులు ఊగడం ద్వారా శబ్దం రాకుండా వాటిని ప్లాస్టర్‌తో అంటించాలి.

పైవాటన్నింటితో పాటు పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచి నిర్వహించడం చాలా ముఖ్యమైన అంశం. పాఠశాలను శుభ్రంగా ఉంచడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనది. పిల్లలందరూ తరగతిగదిని శుభ్రం చేయటం, సర్దుకోవటాన్ని వంతుల వారీగా బాధ్యత తీసుకుని చేపట్టాలి. గోడకు వ్రేలాడే పటాలను, చార్టులను ఒక క్రమపద్ధతిలో అమర్చాలి. ఒక క్రమపద్ధతిలో వున్న శుభ్రమైన తరగతిగది పిల్లలను అభ్యసనకు సంసిద్ధులను చేస్తుంది.

## 7.4.3 సరళమైన తరగతిగది యాజమాన్య మెళకువలను పాటించటం

భిన్న అవసరాలు గల పిల్లలందరు ఒకే తరగతిలో ఉన్నప్పుడు ఎదురయ్యే సవాళ్ళకు ముందుగానే సిద్ధపడాలి. మనం సంసిద్ధంగా ఉన్నప్పుడు పరిస్థితికి అనుగుణంగా తగిన పద్ధతులను ఉపయోగించ గలుగుతాము. మన సంసిద్ధత ఖచ్చితంగా రోజువారీ తరగతి గది నిర్వహణలో మార్పును చూపిస్తుంది.

సూరజ్ ఒక కొంటె పిల్లవాడు. తన చేష్టలతో తన చుట్టూ ఉన్న పిల్లలందరిని ఆటంకపరుస్తాడనే విషయం మన దృష్టిలో ఉన్నప్పుడు ఆ పిల్లవాడితో నేను నిన్ను గమనిస్తున్నాను అని చెప్పినట్లైతే అతడి అల్లరిని అదుపులో ఉంచగలం. అలానే ప్రియ తన ముందు వరుసలో కూర్చున్న స్వాతి జడను లాగుతూ ఆనందిస్తున్నప్పుడు, ఆ విషయాన్ని ఉపాధ్యాయులకు చెప్పుటకు స్వాతి భయపడుతున్నప్పుడు, ఇద్దరిలో ఒకరు కూర్చునే స్థలాన్ని మార్చటం ద్వారా ప్రియ ప్రవర్తనలో మార్పు తీసుకురావచ్చు. పై రెండు సందర్భాలలో ఉపన్యాసాల ద్వారా తరగతి గది ప్రవర్తన గురించి చెప్పిన ఫలితం వుండకపోగా, మన ఉద్దేశ్యాన్ని పిల్లలు అర్థం చేసుకోలేరు. తరగతిలో అందరి దృష్టిలో పడాలని శబ్దాలు చేస్తున్న అనిల్‌ను సరైన సమాధానాలు చెప్పినప్పుడు, ప్రాజెక్టు పనిలో తను చేసిన కృషిని ప్రశంసించినట్లైతే అతను శబ్దాలు చేయడం ఆపివేస్తాడు. శుభ తన తోటివారందరూ లెక్కలు చేస్తున్నా, తను మాత్రం సమస్య సాధనలో ఇబ్బంది పడుతుంటే ఉపాధ్యాయులు గమనించి తన ప్రక్కన కూర్చుని సమస్య సాధనలో తనకు సహాయం అందించాలి. రమ్య రాయడంలోని ఇబ్బంది మన నల్లబల్లపై అంశాలను

రాసుకోనప్పుడు, ప్రోత్సాహకర మాటల ద్వారా తనను ఉత్సాహపరిచి రాసుకునేలా చేయాలి. సంతోష్ చదవడం సరిగారాక తప్పులు చదివి తన స్నేహితుల హేళనకు గురైనప్పుడు, ఉపాధ్యాయులు సంతోష్ బాగా చేయగలిగిన అంశాన్ని ఇచ్చి పనిచేయించినట్లైతే సహజంగానే తనలో విశ్వాసాన్ని పంచగలం. చూడడంలో అశక్తత వలన ఒక పిల్లవాడు ముద్రిత అంశాలను చదవలేకపోతున్నప్పుడు అతనికి ప్రత్యామ్నాయంగా బ్రెయిలీ లిపిలో గాని, పెద్ద అక్షరాలతో గాని ముద్రించబడిన సామగ్రి అందించాలి.

7వ తరగతి చదువుతున్న విక్రమ్ అనే 13 సం॥ల పిల్లవానికి అమూర్త భావనలను అర్థం చేసుకోవడంలో తన వయస్సు వారికంటే తక్కువ సామర్థ్యం వుంది. కాని అతడు సరళమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలుగుతున్నాడు. ఉపాధ్యాయులుగా మీరు ఆ పిల్లవాడిని అంచనా వేయుటకు సరైన ప్రణాళికను తయారు చేసుకోవాలి. పిల్లవాడి కష్టమైన ప్రశ్నలకు స్పందించలేడనే అవగాహన ఉపాధ్యాయులకు ఉన్నప్పుడు వారు మూల్యాంకనంలో కష్టమైన భావనలను మినహాయించి అంచనా వేయటం అనేది ఉత్తమ ఫలితాలను ఇస్తుంది.

కొంతమంది పిల్లలు కనీస విద్యా సంబంధ సామర్థ్యాలను నేర్చుకునే సామర్థ్యం లేకుండా ఉంటారు. కాని వారు ఇతర రంగాలలో సామర్థ్యం కలిగి వుంటారు. ఇక్కడ ఉపాధ్యాయులు పిల్లలను అంచనా వేయడంలో పరిహార పద్ధతిని ఎంచుకోవాలి. దీని ద్వారా పిల్లలను వారి సామర్థ్యం ఆధారంగా వృత్తి విద్యా అంశాలలో గాని, స్వీయరక్షణ (Self care) అంశాలలో గాని అంచనా వేయాలి.

పిల్లల అవగాహనా సామర్థ్యాల ఆధారంగా మూల్యాంకనం చేయగల స్వేచ్ఛ ఉపాధ్యాయులకున్నప్పుడు, పాఠశాల ఒక అందమైన స్థలంగా మారుతుంది. పిల్లలకు వివిధ పరీక్షల భయం నుండి విముక్తి లభిస్తుంది.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3

1. మూల్యాంకనంలోని క్లిష్టతను తొలగించుటకు ఉపయోగపడే మార్గాలు ఏవైనా నాల్గింటిని గురించి తెలపండి.

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

ఉపాధ్యాయుల అనుభవం ద్వారా తరగతి గది నిర్వహణను మెరుగుపరచగలం. మనం కొంచెం సమయం కేటాయించి ప్రయత్నం చేస్తే రోజువారీ ఎదురయ్యే కష్టాలను తేలికగా అధిగమించగలం. దీనిని సాధించుటకు మనకు కావల్సినది కేవలం పిల్లలపై ప్రేమ, నమ్మకం మాత్రమే.

### 7.4.4 విద్యార్థి అనుకూల మూల్యాంకన విధానం అమలుచేయడం (Employing Child friendly Evaluation System)

క్లిష్టమైన మూల్యాంకన విధానం అనేది సహిత విద్యలో సరియైన ఫలితాన్నివ్వలేదు. మూల్యాంకనం అనేది విద్యార్థి ఏయే అంశాలు సాధించలేకపోయాడో అని కాకుండా ఏం సాధించగలడో పరిశీలించాలి. మూల్యాంకనం అనేది ప్రతి పిల్లవానికి అనుగుణంగా ఎలా నిర్వహించబడుతుందో ఉపాధ్యాయులు పరిశీలించాలి.

శృతి అనే 4వ తరగతి విద్యార్థిని, తరగతిలో పాఠాలను అర్థం చేసుకుంటుంది. కాని ఉపాధ్యాయులు మౌఖిక పరీక్ష నిర్వహించినప్పుడు జవాబులు చెప్పలేకపోతున్నది. దీనికి తనకు భాషా వ్యక్తీకరణలో సమస్య వుండడంగాని, ఉపాధ్యాయుల ముందు జవాబులు చెప్పుటకు సిగ్గుపడడం గాని కారణం కావచ్చు. అయితే ఉపాధ్యాయులుగా మనం తనలోని అభ్యసన స్థాయిని పరిశీలించాలి గాని తన వ్యక్తీకరణ సామర్థ్యాన్ని కాదు. ఇలాంటి సందర్భంలో తన అభ్యసనను మూల్యాంకనం చేయుటకు, అనుకూల పద్ధతిని గురించి ఆలోచించి తనలోని ప్రతిస్పందనను రాబట్టి విధానంలో మార్పులు చేసి మౌఖిక పరీక్షకు బదులుగా పిల్లలు వారి సామర్థ్యానికి తగిన చిత్రాల ద్వారాగాని, రాత అంశాల ద్వారాగాని, కంప్యూటర్ ద్వారా గాని మూల్యాంకనం జరిపి అంచనా వేయాలి.

## 7.5 విద్యావ్యవస్థ నుండి బహిష్కరణకు గురయ్యే ప్రమాదంలో పిల్లలు (Children at risk for Exclusion for Education System)

లక్షల మంది చిన్నారులు మరియు యువత తమకు అనుకూలమైన వాతావరణంలో సరైన విద్యను పొందలేకపోతున్నారు. అలాగే తమకున్న విద్యాహక్కును సాధించుకోవడంలో కూడా తిరస్కరణకు గురవుతున్నారు. పాఠశాల బయట ఉన్న పిల్లల్లో చాలా మంది తమకు అనుకూలమైన పాఠశాల వాతావరణం లేకపోవడం వల్ల చదువుకు దూరం అవుతున్నారు. పాఠశాలలు ప్రదేశాన్ని తిరస్కరించడం వల్ల గాని, లేదా తప్పించుకోలేనటువంటి పరిస్థితుల వల్ల గాని చదువుకు దూరం అవుతున్నారు. బడి బయట ఉండిపోయే ప్రమాదంలో ఉన్న వివిధ సమూహాల గురించి ఇంకా విపులంగా నేర్చుకుందాం.

### 7.5.1 వైకల్యాలు గల పిల్లలు

వైకల్యం గల పిల్లలు తమకు వైకల్యం కారణంగా విద్యాసంబంధ నైపుణ్యాల అభ్యసనలో కల్గుతున్న సమస్యల వల్ల వారు విద్యా వ్యవస్థ బయటనే ఉండిపోయే ప్రమాదంలో ఉన్నారు. వీరు పాఠశాలలో వైకల్యం కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పిల్లలు విద్యకు దూరం అయ్యే ప్రమాదాన్ని కలిగిస్తున్న వివిధ రకాల వైకల్యాలను గురించి విపులంగా నేర్చుకుందాం.

#### ఎ) జ్ఞానాత్మక మరియు అభ్యసన వైకల్యం గల పిల్లలు

ప్రజ్ఞాసూచి తక్కువగా ఉండడం వల్ల వివిధ స్థాయిలలో ఉన్న బుద్ధి మాంద్యం గల పిల్లలు

తరగతి గదికి అవసరమైన కనీస సామర్థ్యాలను సాధించటంలో ఇబ్బందిపడుతున్నారు. చాలామంది పిల్లలు తమకు గల అభ్యసన వైకల్యాల వల్ల చదవడం, రాయడం మరియు లెక్కలు చేయడం లాంటి విద్యా సామర్థ్యాలలో కనీస స్థాయిలను సాధించలేకపోతున్నారు. ఇలా చాలా మంది పిల్లల్లో ఉన్న అభ్యసన వైకల్యాలు ఉపాధ్యాయులచే గుర్తించబడడం లేదు.

బి) **సాంఘిక ఉద్వేగ మరియు ప్రవర్తనా లోపాలు గల పిల్లలు:** వివిధ రకాల లోపాల వల్ల పిల్లలు తమ తరగతిలో చేపట్టే కృత్యాలను పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిల్లల సాంఘిక నైపుణ్యాలలోని లోపాలు, ఉద్వేగ అస్థిరత్వం, ప్రవర్తనా సమస్యలు దీనికి కారణం. ఇలాంటి పిల్లలను తమ చుట్టూ ఉన్న సమాజం తప్పుగా అర్థం చేసుకోవడం జరుగుతుంది. అలాగే ఉపాధ్యాయులకు వారి లక్షణాల పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల కూడా ఇలా జరుగుతుంది.

(సి) **భాష మరియు సమాచార ప్రసారంలో సమస్యలు:** కొంతమంది పిల్లలు చూడటానికి తమ వయస్సు వారిలాగానే కన్పిస్తుంటారు. కాని అవగాహన చేసుకోవడం, దానిని సరైన భాష ఉపయోగించి వ్యక్తపరచడంలో చాలా తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి పిల్లలు విద్యా సంబంధిత కార్యక్రమాలలో విద్యేతర కార్యక్రమాలలో పాల్గొనడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు.

(డి) **ఇంద్రియ లోపాలు :** పాఠశాలలో దృష్టి లోపం మరియు శ్రవణ లోపం గల చాలా మంది పిల్లలను మనం చూస్తుంటాము. ఈ సమస్యలు అతి తక్కువ స్థాయి నుండి తీవ్రమైన స్థాయి వరకు వుంటున్నాయి. ఈ లోపాలు గల పిల్లలు తరగతి గదిలో జరిగే అభ్యసన ప్రక్రియలలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒక మాదిరి దృష్టిలోపం మరియు తక్కువ స్థాయిలోని శ్రవణ లోపాలు చాలా విద్యా సంబంధిత అనువర్తనాలను ప్రభావితం చేస్తున్నాయి.

(సి) **శారీరక వైకల్యం :** పాఠశాల వయస్సు కలిగిన చాలా మంది పిల్లలు నడవడంలో, పరుగెత్తడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలు ఎముకల సమస్య వలనగాని, నరాల సమస్య వల్ల గాని, లేదా కండరాలలోని సమస్యల వల్ల వస్తున్నాయి. వీటి వల్ల శరీరంలోని భాగాలలో సమన్వయం దెబ్బతిని ఇబ్బందిపడతారు. దీనివల్ల పాఠశాలలోని పిల్లలు తక్కువ స్థాయి నుండి తీవ్రస్థాయిలో సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఎఫ్) **ఆరోగ్య సమస్యలు:** బాల్యదశలో ఎదుర్కొన్న ఆరోగ్య సమస్యల వల్ల చాలా మంది పిల్లలు పాఠశాలకు చాలాకాలం పాటు దూరం అవుతున్నారు. ఇదికూడా పిల్లలు విద్యను నిరంతరం కొనసాగించకపోవడానికి ఒక కారణం. అనారోగ్య సమస్యల వల్ల చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. వీటిని అధిగమించుటకు, వాటి పట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నాయి. బాల్యదశలో వచ్చే మధుమేహం, ఆర్థరైటిస్, ఎపిలెప్సీ పౌష్ఠికాహార లోపం వల్ల వచ్చే సాధారణ బలహీనత లాంటివి పాఠశాల దశ పిల్లల్లో పరిశీలనకు వచ్చిన సమస్యలు.

పైన తెల్పిన వివిధ రకాల వైకల్యాల వల్ల పిల్లలు పాఠశాలకు వెళ్ళడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనివల్ల పిల్లల నిరంతర విద్యను కొనసాగించలేకపోయే ప్రమాదం ఉంది. విద్యార్థుల ప్రవర్తనాంశాలలో వచ్చే చిన్న చిన్న మార్పుల పట్ల ఉపాధ్యాయులు సున్నితంగా స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ భాగంలోని మిగతా యూనిట్లలో విద్యార్థుల వైకల్యాల గురించి, వాటిని తరగతి గదిలో ఎదుర్కొనే వివిధ మార్గాల గురించి సమాచారం ఇవ్వడం జరిగింది. ఒకవేళ పరిస్థితి ఉపాధ్యాయుల పరిధిలో లేనప్పుడు ఆలస్యం చేయకుండా వారిని నిపుణుల దగ్గరకు పంపించాలి.

### 7.5.2 అణగారిన పరిసరాల నుంచి వచ్చే పిల్లలు

పాఠశాలలకు వస్తున్న పిల్లలు సహజంగానే దారిద్ర్యపు రేఖకు దిగువనున్న కుటుంబాల నుండి, రోజువారీ వేతన జీవుల పిల్లలు, మురికివాడలలో నివసిస్తున్నవారు, దిక్కులేని నిరుపేద కుటుంబాల నుండి వస్తున్నారు. ఇలాంటి పిల్లలు సాంఘికంగా, ఆర్థికంగా, మానసికంగా అనేక సమస్యలతో బాధపడుతూ పాఠశాలలకు వస్తున్నారు.

### 7.5.3 ఆడపిల్లలు

ప్రధానంగా ఆడపిల్లలు శారీరక, సాంఘిక మరియు సాంస్కృతిక కారణాలతో సమాజంలో నిరాదరణకు గురవుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ఉమ్మడి కుటుంబాలలోని ఆడపిల్లల విద్యా సంబంధ అవసరాలు నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. కుటుంబాలలో బాలికల స్థానాన్ని ముందుగానే నిర్ణయించి వారికి విద్యను అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇలా నిరాదరణ గురైన ఆడపిల్లలను పాఠశాల దశలోనే ప్రోత్సహించి విద్యను అందించాలి. ఇలాంటి సమూహాలకు చెందిన ఆడపిల్లలు బడి బయట ఉన్నట్లైతే వారికి హాని కలిగే ప్రమాదం ఉంది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, ఆ సమస్యలు ఎలా పరిష్కరించాలనే విషయాన్ని ఇదే భాగంలో 4వ యూనిట్ ద్వారా ప్రత్యేకంగా తెలుసుకుందాం.

### 7.5.4 ప్రతిభావంతులు మరియు సృజనాత్మక పిల్లలు

పిల్లలు ఆటలు, నృత్యం, సంగీతం లాంటి అంశాలలో ప్రత్యేక ప్రతిభాపాటవాలను కలిగి ఉంటారు. అదే విధంగా పిల్లలలో ప్రతిభ అనేది కొన్నిసార్లు వివిధ విద్యా విషయాలైన సామాన్య శాస్త్రం, గణితం మరియు భాషా రంగాలలో ఉంటుంది. ఇలాంటి ప్రతిభావంతులు, సృజనాత్మకత కలిగిన పిల్లలు ముభావంగా ఉంటున్నట్లైతే వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఏర్పాట్లు మన విద్యా వ్యవస్థలో లేవు. కొంతమంది విద్యార్థులు తమ ప్రత్యేకమైన ఆలోచనలతో, భిన్నమైన ఆలోచనా విధానాలతో తరగతిలో సమస్యాత్మక పిల్లలుగా ముద్రవేయబడుతున్నారు. ఇలాంటి పిల్లలు మూసగా సాగే రోజువారీ తరగతి కార్యక్రమాల వల్ల విసుగు చెందుతున్నారు. ప్రస్తుత మన విద్యావ్యవస్థ విద్యార్థులను మూసగా అభివృద్ధి చెందేలా చూస్తూ విద్యా కార్యక్రమాలు విజయవతంగా అమలు చేయుటకు కృషి చేస్తుంది. కాని ఇలాంటి మూస ధోరణిలో కొనసాగే విద్యా కార్యక్రమాల వల్ల

ప్రతిభావంతులు, సృజనాత్మక పిల్లలు పాఠశాలలో నిరాదరణకు గురవుతున్నారు. దీనితో అలాంటి పిల్లలు చదువుమానివేసే ప్రమాదం కూడా ఉంది.

### 7.5.5 ఇతరులు - అల్ప సాధకులు (Under achievers), అల్ప సంఖ్యాక సముదాయాలు, భౌగోళిక అవరోధాలు కలిగివారు

పాఠశాలలో చదువుతున్న పిల్లలలో వెనుకబడిన పిల్లల సమూహం కూడా ఉంటుంది. వీరు తమ పూర్తి సామర్థ్యం మేర సాధించలేక చదువులో వెనుకబడిపోతారు. పరిసరాలలో పిల్లల దృష్టిని మరల్చే వివిధ ఆకర్షణల వల్ల కొంతమంది పిల్లలు తమ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోలేక పోతుంటారు. టి.వి., కంప్యూటర్ లాంటి వాటికి ఆకర్షితులవడం, సమాజంలో వుండే ఇతర ఆకర్షణల ద్వారా ఆనందాన్ని పొందడానికి అలవాటుపడడం, అంతే కాకుండా బాగా చదవాలనే ఒత్తిడి వంటివే కాకుండా పాఠశాల, తల్లిదండ్రుల నుండి వచ్చే ఒత్తిడిలు, స్వయంగా తమపై తమకు చదువు విషయంలో అధిక అంచనాలు కలిగి వుండడం కూడా పిల్లల వెనుకబాటుకు కారణం. అంతేకాకుండా విసుగు తెప్పించేలా వుండే పాఠశాల కార్యక్రమాలతో పాటు అనేక ఇతర కారణాల వల్ల పిల్లలలో సామర్థ్యాలు లోపించి వెనుకబడుతున్నారు.

కొన్ని సముదాయాల వారు భౌతికంగా, భాషపరంగా, మరియు సాంస్కృతిక లక్షణాల ఆధారంగా సమాజంలో వివక్షకు గురవుతున్నారు. వారి జీవన విధానం, భాష, సంస్కృతి, పుట్టుక మరియు నమ్మకాల విషయంలో తమ చుట్టూ నివసించే అధిక సంఖ్యాక వర్గాల ప్రజలకంటే భిన్నంగా వుంటారు. ఇలాంటి వారిని అల్పసంఖ్యాక వర్గాల వారు అంటారు. అల్పసంఖ్యాక వర్గాల వారు సమాజంలో పూర్తిస్థాయిలో భాగస్వాములు కాకుండా నిరోధింపబడుతున్నారు. ఇంకా ఈ అల్ప సంఖ్యాక వర్గాల వారు పేదరికంలో వుండి, వైకల్యం కలిగి వున్నట్లైతే ఈ నిరాదరణ ఇంకా ఎక్కువ స్థాయిలో వుంటుంది.

కొన్నిసార్లు విద్యార్థుల భౌగోళిక పరిస్థితులు కూడా సరైన వాతావరణంలో విద్యను పొందకుండా నిరోధిస్తుంటాయి. ముఖ్యంగా కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, సరైన రవాణా సౌకర్యాలు లేక ప్రధాన ప్రాంతాలతో అనుసంధానం లేని ప్రాంతాలు అక్కడవుండే కొత్త తరాల పిల్లల పాఠశాలలకు వెళ్ళి చదువుకోవాలనే కోరికను అసాధ్యం చేస్తున్నాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

1. తరగతి గదిలో ఎక్కువగా కన్పించే రెండు రకాల ఇంద్రియ లోపాలేవి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. ప్రాథమిక పాఠశాల దశలో సాధారణంగా కన్పించే శారీరక ఆరోగ్య సమస్యలు ఏవైనా రెండింటి పేర్లు రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. ప్రాథమిక పాఠశాల దశలో పిల్లలు సాధనలో వెనుకబడుటకు గల కారణాలు ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 7.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

### మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1

1. సహిత విద్య అనేది విద్యా వ్యవస్థలో నిరాదరణకు గురయ్యే ప్రమాదం ఉన్న పిల్లలందరికీ విద్యనందించే ఒక ఉపగమం.

2. ప్రతి పిల్లవాడిని సమూహంలో ఒక సభ్యుడుగా భావించి పిల్లలందరిని భాగస్వాములుగా చేసి తరగతి గది సంస్కృతిని పూర్తిగా పునర్నిర్మించాలి.

3. సమాజంలో వివిధ స్థాయిలలో గూడుకట్టుకున్న వివక్షతను రూపుమాపేలా పాఠశాల వాతావరణాన్ని మెరుగుపరిచి, అభ్యాసకులందరికి ప్రయోజనం కలిగేలా చేయాలి.

4. సమగ్ర విద్యా విధానంలో పిల్లవాడు తనంతట తానే విద్యావ్యవస్థతో సర్దుబాటు చేసుకోవాలని కోరుకుంటూ అందుకు కావాల్సిన అదనపు మద్దతు కోసం పిల్లవాడిని వనరుల గదిలో ఉంచడం జరుగుతుంది. సహిత విద్యా విధానంలో పిల్లవాని అవసరాలకనుగుణంగా విద్యా వ్యవస్థ తనను తాను మెరుగుపరుచుకుని పిల్లవానికి కావాల్సిన మద్దతు అంతా తరగతి గదిలో అందించడుతుంది.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

1. అభ్యాసకుల మధ్య వైవిధ్యత, అభ్యసన వనరుల లభ్యత, ఉపాధ్యాయుల సన్నద్ధత మరియు మూల్యాంకన వ్యవస్థలోని క్లిష్టత.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 3**

1. మెరుగుపరచడం, ప్రత్యామ్నాయం, మినహాయించడం మరియు పరిహారం కల్పించడం.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి -4**

1. శ్రవణ మరియు దృష్టి లోపాలు
2. బాల్య దశ మధుమేహం, ఆర్థరైటిస్, ఎపిలెప్సి, పౌష్ఠికాహార లోపం వల్ల వచ్చే సాధారణ బలహీనత.

## 7.7 సారాంశం

ప్రతి దేశానికి తమ దేశంలో ప్రతి పిల్లవాడు అభిలషణీయ స్థాయిలో అభివృద్ధి చెందుటకు సమాన అవకాశాలను అందించాలనే దార్శనికత వుంటుంది. ఆ లక్ష్యాన్ని సాధించుటకై సహిత విద్య అనేది ఒక మార్గదర్శి లాగా ఆవిర్భవించింది. ఇటీవలి కాలంలో విద్యా ప్రణాళికలు మరియు విధానాలన్ని కొంతమంది పిల్లలను విద్య నుండి దూరం చేసేటటువంటి విద్యా వ్యవస్థను నిర్మించుటకు తోడ్పడే కార్యక్రమాలకు మద్దతు తెలుపుతున్నట్లుగా ఉన్నాయి. విద్యార్థులలోని అంతర్గత సామర్థ్యాలను వెలికితీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపటమే సహిత విద్య లక్ష్యం. బహిర్గత కారకాల వల్ల పిల్లలపై విధించబడిన హద్దులను పట్టించుకోకుండా వారిలోని భిన్నత్వానికి విలువనిచ్చేదే సహిత విద్య. పిల్లలలోని వైవిధ్యతకు అనుగుణంగా ప్రతిస్పందించుటకు ఉపాధ్యాయులు పాఠశాలలో సాధన చేయుటపై దృష్టి పెట్టాలి. వైకల్యం గల పిల్లలని సాధారణ పిల్లలకు ఉద్దేశించిన విద్యా కార్యక్రమాలలో భాగస్వాములను చేసి విద్యనందించటమే సమగ్ర విద్య అయితే సమగ్ర విద్య అనేది మనందరిని సహిత విద్య కోసం సన్నద్ధం చేస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. సహిత విద్య అనేది పిల్లవానిని మార్చటం కంటే విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడంపై దృష్టిపెడుతుంది. అభ్యాసకుల మధ్య వైవిధ్యత, ఉపాధ్యాయుల సన్నద్ధత, మౌలిక సౌకర్యాలు తగినంత లేకపోవడం, వనరులు సరిగా లభించకపోవడం క్లిష్టమైన మూల్యాంకన విధానాలు అనేవి సహిత విద్యా లక్ష్యాన్ని చేరుకోవడంలో అడ్డంకులను సృష్టిస్తున్న ప్రధాన కారణాలు. సహిత విద్య అందించుటకు అనుకూలమైన తరగతి గదిని రూపొందించుటలో ప్రధాన పాత్ర పోషించుటకై ఉపాధ్యాయులు ముందడుగు వేయాల్సిన అవసరం వుంది. ప్రతిభ గల పిల్లలు, సృజనాత్మక పిల్లలు, అల్పసంఖ్యాక వర్గాల పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలు, పాఠశాలలో సమస్యలను ఎదుర్కొంటున్న వారిలో ముఖ్యులు. పైన పేర్కొనబడిన పిల్లలందరి అవసరాలు తరగతి గదిలో తీర్చబడేలా సరైన సామగ్రిని ఉపయోగించి సరళమైన యాజమన్య నైపుణ్యాలతో బోధించబడాలి.

## 7.8 సంప్రదింపు గ్రంథాలు


1. Jhulka, A. (2006) “Including children and youth with disabilities in education – a guide for practioners” NCERT, New Delhi
2. Right to Education Bill (2005 Draft, enacted 2009) Available online.
3. Internet Source, SSA (2002). ‘Basic features of SSA’, Inclusive education in SSA, Retrieved from www.ssa.nic.in / inclusive_education / ssa_plan_manualavailable online
4. Mani, M.N.G. (2000). Inclusive Education in Indian Context. International Human Resource Development Center (IHRDC) for the Disabled, Coimbatore: Ramakrishna Mission Vivekannanda University.
5. Swarup, S. (2007). Inclusive Education, Sixth Survey Of Educational Research 1993 N.Delhi.: 2000. NCERT.
6. Hallahan, D.P., Kauffma, J.M., Pullen, P.C. (2009). Exceptional learners: An Introduction to Education (11th Ed.), USA: Allyn& Bacon, Pearson Education, Inc.
7. Alur, M. & Batch, M. (2005) “Inclusive Education – From Rhetoric to Reality. The North SoouthDialougue II” Viva Books Pvt Ltd. New Delhi
8. **Hwang, Y. S., & Evans, D. (2011)** “Attitude towards Inclusive Education: Gaps Between Belief and Practice”. International Journal of Special Education, Vol 26, No. 1 Kalyanpur, M. (2007) “Equality, Quality and Quantity: Challenges in Inclusive Education Policy and Service Provision in India”. International Journal of Inclusive Education, 2007, Vol 20, No 1.


## 7.9 అభ్యసన కృత్యాలు

1. సహిత విద్య అంటే ఏమిటి?
2. సహిత విద్య ప్రాధాన్యత ఏమిటి?
3. సమగ్ర విద్య కంటే సహిత విద్య ఏ విధంగా భిన్నమైనది?
4. సహిత విద్యను ప్రభావితం చేసే కారకాలు ఏవైనా రెండింటి గురించి మీ అనుభవాల ఆధారంగా చర్చించండి.
5. పిల్లలందరిని భాగస్వాములను చేయుటకు తరగతి యొక్క భౌతిక సౌకర్యాలను ఏ విధంగా మెరుగుపరచగలం.
6. “వైకల్యం గల పిల్లలు విద్యను పొందలేకపోయే ప్రమాదం వుంది” ఈ వాక్యం వాస్తవాన్ని ఏ విధంగా ప్రతిబింబిస్తుంది?
7. పిల్లవాడు అణగారిన కుటుంబ పరిసరాలు, నాణ్యమైన విద్యను పొందడంలో పిల్లవాడిని ఎంతవరకు ప్రభావితం చేస్తాయి?

నోట్స్

# యూనిట్ - 8: ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - భావన

**నిర్మాణం**

8.0 పరిచయం

8.1 అభ్యసనా లక్ష్యాలు

8.2 ప్రత్యేక అవసరాలు గల పిల్లలను అర్థం చేసుకోవడం

- 8.2.1 సంజ్ఞానాత్మక వైకల్యం
- 8.2.2 శ్రవణ మరియు భాషణ లోపం
- 8.2.3 భాషణ లోపాలు
- 8.2.4 దృష్టి లోపాలు
- 8.2.5 చలన సంబంధ వైకల్యం
- 8.2.6 బహుళ వైకల్యాలు
- 8.2.7 అభ్యసన వైకల్యం
- 8.2.8 ఉద్వేగ మరియు ప్రవర్తనా లోపాలు
- 8.2.9 దత్తత కోసం వేచియుండే పిల్లలు - భావన

8.3 ముందస్తు గుర్తింపు, మదింపు మరియు ప్రమేయ కార్యక్రమాలు

- 8.3.1 వైకల్యాలను గుర్తించటం
- 8.3.2 వైకల్యాలను మదింపుచేయటం
- 8.3.3 ముందస్తు ప్రమేయ కార్యక్రమాలు

8.4 వైకల్య చట్టం మరియు విధానాలు

- 8.4.1 వైకల్యం గల పిల్లల హక్కులపై సమావేశం
- 8.4.2 వైకల్యం గల వ్యక్తుల చట్టం - 1995
- 8.4.3 వైకల్యం గల వ్యక్తుల బిల్లు - 2011

8.5 సారాంశం

8.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

8.7 సంప్రదింపు గ్రంథాలు

8.8 అభ్యసన కృత్యాలు



## 8.0 పరిచయం

యూనిట్ 7లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఎవరు అనేది నేర్చుకోవడం జరిగింది. ప్రస్తుతం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు లోతుగా చర్చించడం జరిగింది. ఇతర పిల్లలకు అవసరం లేని ప్రత్యేక అవసరాలు మరియు శ్రద్ధ అవసరపడే పిల్లలనే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అంటారు. అన్ని తరగతి గదులలో ప్రత్యేక సామర్థ్యాలు కలిగిన పిల్లలు వుంటారు. తరగతి గదిలో భిన్నత్వాన్ని గుర్తించటం చాలా ముఖ్యమైనది. మనందరం చదువుకునే రోజులలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను చూడటం జరిగింది.

ఏదైనా నృత్యం, కళ వంటివి ప్రదర్శించటంలోగాని లేదా ఏదైనా భావనను అర్థం చేసుకోవడంలో గాని అదనపు సహాయం అవసరం అవుతుంది. దీనినే ప్రత్యేక అవసరం అంటారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక అసంపూర్ణత కన్పిస్తుంది. ఎవరూ పరిపూర్ణులు కాదు. సాంఘిక సమస్యలుగాని, మేధోపర సమస్యలు గాని, ఇంద్రియాలలో సమస్యలు గాని, చలన కౌశలాలలో సమస్యలు గాని లేదా దీర్ఘకాలిక అనారోగ్యంలాంటి సమస్యలు పిల్లల అభ్యసనకు అడ్డంకులను సృష్టిస్తుంటాయి. ఈ అధ్యాయం ద్వారా మీరు ప్రత్యేక అవసరాల పిల్లలు గురించి అర్థం, కారణాలు, ముందస్తు చర్యలు మరియు గుర్తించుట, జాతీయ విధానాలను తెలుసుకోవడం జరుగుతుంది.

## 8.1 అభ్యసనా లక్ష్యాలు

- ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అంటే ఏమిటో వివరించగలరు.
- వివిధ రకాల వైకల్యాలను గుర్తించగలరు. (సంజ్ఞానాత్మక వైకల్యం, శ్రవణ లోపం, చలన వైకల్యం, భాషణ లోపం, అభ్యసనంలో ఇబ్బందులు మరియు బహుళ వైకల్యాలు)
- ప్రతి వైకల్యాన్ని ముందస్తుగా గుర్తించి, జోక్యం చేసుకుని అంచనా వేయాల్సిన అవసరానికి గల కారణాలు చూపగలరు.
- ప్రత్యేక అవసరాల పిల్లల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించుటలో ఉపాధ్యాయుని పాత్రను నిర్వచించగలుగుతారు.
- వివిధ రకాల వైకల్యం గల పిల్లల అభ్యసనకు గల అవసరాలను సూచించగలుగుతారు.
- వైకల్యం గల వ్యక్తుల చట్టం (PWD ACT -1995) మరియు UNCRPD లో చర్చించబడిన ప్రధాన సమస్యలను తెలుపగలరు.
- ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను వివరించగలరు.

నోట్స్

## 8.2 ప్రత్యేక అవసరాల పిల్లలను అవగాహన చేసుకోవడం

అసలు ప్రత్యేక అవసరం అంటే ఏమిటి? నా పిల్లలకు ప్రత్యేక అవసరాలున్నాయా అనే సందేహాలు చాలా మంది తల్లిదండ్రులకు కలుగుతున్నాయి. కొంతమంది పిల్లలు 14 నెలల వయస్సున్నప్పటికీ ఇతర పిల్లల మాదిరి నడవలేకపోతున్నారు. ఒక పిల్లవాడు టి.వి.లో వచ్చే ప్రతిమాటను తిరిగి ఉచ్ఛరిస్తూ వుండడం అనేవి ప్రత్యేక అవరాలని చెప్పవచ్చా అలానే ఒకటి కంటే ఎక్కువ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలున్నట్లైతే వారికి అవసరమైన సేవలు, మద్దతును ఎక్కడి నుండి పొందాలనే విషయాలలో చాలామంది తల్లిదండ్రులకు అవగాహన లేదు.

తల్లిదండ్రుల అవగాహనా లోపంతో ముందుగా బాధపడే వ్యక్తులలో మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడు. ఎందుకంటే ముందుగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఎవరనేది తెలిసి ఉండాలి కాబట్టి ఏ పిల్లలైతే శారీరక సమస్యల వల్ల గాని, శారీరక మానసిక అనారోగ్యాల కారణంగా గానీ ప్రత్యేక శ్రద్ధ అవసరమయి వుంటుందో వారిని ప్రత్యేక అవసరాలుగల పిల్లలుగా చూడడం జరుగుతుంది. ఇలాంటి పిల్లలు నైపుణ్యాలను ఆలస్యంగా సాధించడం, పనులను పూర్తి చేయలేకపోవడం, అన్నం తినలేకపోవడం, రోజువారీ కార్యక్రమాలను మనం పూర్తి చేయాల్సి రావడం, ఇతరుల సహాయం లేకుండా పనులు చేయలేకపోవడం లాంటి లక్షణాలను కలిగి వుంటారు.

తక్కువ స్థాయి అభ్యసన వైకల్యం నుండి తీవ్రమైన వైకల్యం (Cognitive disability), వైద్యం లేని రోగాలు (Terminal illness), ఫుడ్ ఎలర్జీలు, మరియు అభివృద్ధిలో జాప్యాలు లాంటి వాటిని ప్రత్యేక అవసరాలుగా నిర్వచించవచ్చు. ఎప్పుడైతే పిల్లవాడికి సాధారణ స్థాయిని మించిన సహాయం అవసరమవుతుందో ఖచ్చితంగా అతనికి గల అవసరాలు భిన్నంగా వుంటాయి. అతను సాధించాల్సిన లక్ష్యాలు కూడా భిన్నంగా వుంటాయి.

### వైకల్యం నిర్వచనం

వైకల్యం నిర్వచనాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు “ఇబ్బందులు” (Difficulties) గా మార్చడం జరిగింది. అవి చూడడంలో ఇబ్బంది, వినడంలో ఇబ్బంది, సమాచార నైపుణ్యాలలో ఇబ్బందులు, కదలడంలో, అభ్యసనలో ఇబ్బందులు చెప్పవచ్చు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గురించి అవగాహన చేసుకోవాలంటే ముందుగా వారిని వర్ణించడానికి ఉపయోగిస్తున్న పదాలను గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది. తరచుగా అనేక సందర్భాలలో లోపం (Impairment), వైకల్యం (Disability) మరియు అంగవైకల్యం (Handi-cap) అనే పదాలు పరస్పరం ఒకే అర్థంలో ఉపయోగిస్తుంటాము. కాని ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు స్పష్టంగా వర్గీకరించడం జరిగింది. అవి

- లోపం – శరీర నిర్మాణంలో లోటు (Structural loss)
- వైకల్యం – పనులు చేయడంలో అశక్తత (Functional incapability)

- అంగవైకల్యం - సామాజిక ప్రతికూలత (Social disadvantage experience by a person)

ఇప్పుడు మనం వైకల్యం అంటే ఏమిటి, కారణాలు, ప్రభావాల గురించి చర్చిద్దాం.

## 8.2.1 సంజ్ఞానాత్మక వైకల్యం (Cognitive Disability)

మనిషి యొక్క మానసిక పనితీరులోని పరిమితులనే మానసిక వైకల్యం అంటారు. ఈ పరిమితులనేవి సమాచార నైపుణ్యాలలో, తన గురించి తాను జాగ్రత్త వహించడంలో, సాంఘిక నైపుణ్యాలలో కన్పిస్తుంటాయి. ఇలాంటి పరిమితులున్న పిల్లలు అభ్యసించడంలో, అభివృద్ధి చెందడంలో సాధారణ పిల్లల కంటే నెమ్మదిగా వుంటారు. మానసిక మాంద్యం లేదా వైకల్యం గల పిల్లలు మాట్లాడడం నేర్చుకోవడానికి, నడవటానికి, తమ వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడానికి (బట్టలు వేసుకోవడం మరియు తినడం) ఎక్కువ సమయం తీసుకుంటారు. అలాగే వారు పాఠశాలలో అభ్యసించడంలో కూడా ఇబ్బందిపడుతుంటారు. అంతేకాకుండా కొన్ని విషయాలను అసలు నేర్చుకోలేరు. కొన్నింటిని నేర్చుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటారు.

మానసిక మాంద్యం అనేది తక్కువ స్థాయి నుండి తీవ్రమైన స్థాయి వరకు వుంటుంది. ఇది పిల్లలు అభివృద్ధి చెందే దశలో ఏర్పడుతుంది. మానసిక మాంద్యం కలిగిన పిల్లలలో మానసిక సమర్థత (Intellectual potentiality) సగటు కంటే తక్కువగాను మరియు మానసిక అభివృద్ధి నెమ్మదిగాను జరుగుతుంది.

### అర్థం

మానసిక మాంద్యం మరియు మానసిక వికలాంగులు అంటే సమాజంలో ఒక రకమైన తక్కువ భావంతో చిన్న చూపు చూస్తున్నారు. ఇలాంటి మాట లేదా కళంకాన్ని తొలగించాలనే ఉద్దేశ్యంతో మానసిక మాంద్యం మరియు మానసిక వికలాంగులు అనే పదాల వాడుకకు బదులుగా "సంజ్ఞానాత్మక వైకల్యం" అనే పదాన్ని వాడుతున్నారు. ఇలా చేయడం వల్ల సమాజంలో వారిపట్ల వున్న చిన్నచూపును తొలగించగలం అని భావించడం జరిగింది.

సంజ్ఞానాత్మక వైకల్యం కలిగిన పిల్లల ప్రజ్ఞా సూచి (IQ) సగటు కంటే తక్కువగా వుంటుంది. కొంతమంది పిల్లలకు సాధారణ పిల్లల తరగతి గదిలోనే శిక్షణనివ్వడం ద్వారా వాళ్ళకి, దేశానికి ఉపయోగపడేలా చేయవచ్చు. కొంతమందిలో తీవ్రమైన మానసిక లోపం వుండడం వల్ల వారికి శిక్షణ ఇవ్వడం ద్వారా ఏ పనికి సిద్ధం చేయలేము. దీనితో మానసిక వైకల్యం గల పిల్లలలో కొంతమంది విద్యను పొందగలిగినవారు, మరికొంతమందికి కేవలం శిక్షణను మాత్రమే ఇవ్వగలిగినవారు.

మానసిక వైకల్యం కలిగిన పిల్లలను వారి ప్రజ్ఞా సూచి ఆధారంగా క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

నోట్స్

### సంజ్ఞానాత్మక వైకల్యం (మానసిక వైకల్యం) వర్గీకరణ (Cognitive disability)

| తీవ్రత స్థాయి | ప్రజ్ఞా సూచి |
|---|---|
| తక్కువ మానసిక మాంద్యత (Mild mentally Retarded) | 50-75 |
| మిత మానసిక మాంద్యత (Moderate mentally Retarded) | 35-49 |
| తీవ్రమైన మానసిక మాంద్యత (Severe mentally Retarded) | 20-34 |
| అతి తీవ్రమైన (Profound) మానసిక మాంద్యత | 20 కంటే తక్కువ |

**బి) కారణాలు : సంజ్ఞానాత్మక వైకల్యానికి గల ముఖ్యమైన కారణాలు**

ఎ) అంటువ్యాధులు మరియు మత్తు పదార్థాలు (ఉదా : రుబెల్లా, సిఫిలిస్, ఎన్‌సెఫలైటిస్, మెనింజైటిస్)

బి) గాయాలు మరియు భౌతిక కారకాలు (ఉదా : ప్రమాదాలు, పుట్టక ముందు, పుదుతున్నప్పుడు, పుట్టిన తర్వాత వచ్చే ఆక్సిజన్ లోపం)

సి) జీవక్రియ మరియు పోషణ (ఉదా : ఫినైల్ కీటోన్యూరియా)

డి) మెదడు వ్యాధులు (ఉదా : కణితులు లాంటివి)

ఇ) జననపూర్వ ప్రభావం (Prenatal influence) (ఉదా : హైడ్రోసెఫాలస్, మైక్రోసెఫాలస్)

ఎఫ్) క్రోమోజోముల అసాధారణత (ఉదా : డౌన్స్ సిండ్రోమ్)

జి) మానసిక రుగ్మతలు (Psychiatric disorders) (నేడు అరుదుగా దీనిని ఒక కారణంగా చూపుతున్నారు.)

**సి) సంజ్ఞానాత్మక వైకల్యం (Cognitive disability) వల్ల ప్రభావితం అయ్యే కారకాలు**

సంజ్ఞానాత్మక వైకల్యం వల్ల పిల్లలలో జ్ఞాపకశక్తి సమస్యలు, అవగాహనా సమస్యలు, సమస్యా పరిష్కారంలో ఇబ్బందులు, భాషను అర్థం చేసుకోవడం, భాషా ఇబ్బందుల వల్ల ముద్రిత అంశాలలో లేదా వాడుక భాషలో వ్యక్తీకరణ సమస్యలు వస్తున్నాయి.

సంజ్ఞానాత్మక వైకల్యం చాలా విస్తృతమైనది. తీవ్రస్థాయి నుండి జ్ఞాపకం ఉంచుకోవడంలో అశక్తత మరియు కొన్ని మానసిక విధుల నిర్వహణ గైర్హాజరు లేదా లోపం ముఖ్యంగా భాషకు సంబంధించిన అంశాలలో ఈ లోపాలు ఎక్కువగా కన్పిస్తాయి. దీనివల్ల కలిగే వివిధ పరిమితులు కూడా చాలా విభిన్నంగా ఉంటాయి.

నోట్స్

### 8.2.2 శ్రవణ మరియు భాషణ లోపాలు

### ఎ) అర్థం

వినికిడి క్షీణించడం వల్ల ఏర్పడే లోపాన్ని శ్రవణలోపం అంటారు. అదేవిధంగా సంభాషణల శబ్దాలను గుర్తించడంలో తీవ్రమైన అశక్తతనే "బధిరత్వం" (deafness) అంటారు. తాము విన్న దానిని పరస్పర సంభాషణలలో ఉపయోగించలేకపోయేవారిని శ్రవణ లోపం కలిగిన పిల్లలు అనవచ్చు. తక్కువ స్థాయిలో వినికిడి లోపం వున్న వారిని కఠిన వినికిడి (hard of hearing) వున్నవారు అంటారు. 90 డెసిబుల్స్ లేదా అంతకంటే ఎక్కువ శబ్దాలను మాత్రమే వినగలిగేవారిని సాధారణంగా "బధిరుడు" అంటారు. ఇది సాధారణంగా మాట్లాడే స్థాయి కంటే 5 నుంచి 10 రెట్లు ఎక్కువ శబ్దం వుంటుంది. ఇలాంటి వారు శ్రవణోపకరణాల ద్వారా కూడా వినలేరు. శ్రవణలోపం ప్రధానంగా నాడీ సంబంధ ఇంద్రియ లోపం (sensorineural) వల్ల, మరియు బహిర్గత వాహకాల (conductive) వల్ల గాని ఏర్పడుతుంది. ఏదైనా కారణం వల్ల కేంద్ర నాడీవ్యవస్థలోని శ్రవణ మార్గం దెబ్బతినడం వల్ల శ్రవణలోపం వస్తుంది. ఇది ముందుగా లోపల చెవి (cochlea)లో వున్న శ్రవణ నాడుల నుండి మొదలై తర్వాత మస్తిష్క మూలం (brain stem), తర్వాత మస్తిష్క వల్కలం (cortex)లు దెబ్బతినడం వల్ల శ్రవణలోపం వస్తుంది. దీని వల్ల విన్న శబ్దాలను విశ్లేషించే శక్తిని చెవి కోల్పోతుంది. ఏవైనా బహిర్గత కారకాల వల్ల శబ్ద తరంగాలను లోపలి చెవికి చేరవేసే బయటి చెవి లేదా మధ్య చెవి గాని దెబ్బతినడం వల్ల వచ్చే శ్రవణ లోపాన్ని వాహక శ్రవణ లోపం (conductive hearing loss) అంటారు.

### బి) శ్రవణ లోపం - కారణాలు

మొత్తం శ్రవణలోపం గలవారిలో 50% మంది కేవలం వారసత్వం, ప్రమాదాలు మరియు అనారోగ్యాల వంటి కారణాల వలనే బధిరులు అవుతున్నారు. శ్రవణ లోపానికి జన్యు కారకాలు లేదా వారసత్వమే ప్రధాన కారణం. అలానే ప్రమాదాలు, అనారోగ్యం, ప్రమాదకరమైన మందులు వంటి పర్యావరణ సంబంధ అంశాల వల్ల కూడా చాలామంది బధిరులుగా మారుతున్నారు. రుబెల్లా మరియు ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు సోకినట్లయితే తల్లి కడుపులోని బిడ్డకు పుట్టకముందే శ్రవణలోపం వచ్చే ప్రమాదం వుంది. జన్మించే సమయంలో జరిగే ప్రమాదాల వల్ల కూడా పుట్టే శిశువుకు చెవుడు వచ్చే ప్రమాదం ఉంది. ఉదాహరణకు పుట్టినప్పుడు ఆక్సిజన్ సరిగా అందకపోవడం వల్ల శ్రవణలోపం వస్తుంది. చిన్న పిల్లలలో అనారోగ్యం వల్ల గానీ అంటురోగాల వల్ల కూడా చెవుడు వచ్చే అవకాశం ఉంది. దీర్ఘకాలికంగా అధిక శబ్దాలను వినడం వల్ల కూడా క్రమంగా కేంద్ర నాడీవ్యవస్థ దెబ్బతిని శ్రవణలోపం ఏర్పడుతుంది. అదేవిధంగా కణితులు, విస్ఫోటన శబ్దాలను వినడం వల్ల, తలకు చెవికి అయ్యే గాయాల వల్ల కూడా చెవుడు వచ్చే అవకాశం ఉంది.

### సి) శ్రవణ లోపం వల్ల ప్రభావితమయ్యే కారకాలు

తీవ్రమైన, అతి తీవ్రమైన స్థాయిలో శ్రవణలోపం వున్న పిల్లలు ఎక్కువ సమయాన్ని సమాచార

నైపుణ్యాలైన భాష మరియు భాషణల అభ్యసనకు కేటాయించాలి. ఇది విద్య నేర్చుకోవటానికి మరియు సాంఘిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవటానికి వారికి ఉపయోగపడుతుంది.

### 8.2.3 భాషణ లోపం (Speech Impairment)

#### ఎ) అర్థం

భాషణ లోపాలు అనేవి వ్యక్తీకరణలో సమస్యల నుండి పూర్తిగా మాట్లాడలేని స్థితి, దీర్ఘకాలికంగా గొంతులో రాపిడి మరియు నత్తిగా మాట్లాడడం వరకు వుంటాయి. భాషణ సమస్యలు మస్తిష్క పక్షవాతం, శ్రవణలోపం మరియు మెదడు గాయాల వల్ల కూడా ఏర్పడతాయి. ముఖ్యంగా అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు, మరియు భావాలను వ్యక్తీకరించడంలో ఇబ్బందులనేవి భాషణలోపం గల పిల్లలలో కన్పిస్తాయి.

#### బి) కారణాలు

**భాషణ ఆలస్యమవడం** (Delayed speech) : మానసిక వైకల్యం, శ్రవణలోపం, ప్రవర్తనా దోషాలు వంటి అనేక పరిస్థితులు భాషణ ఆలస్యం అవడానికి కారణమవుతున్నాయి.

**చీలిన అంగిలి** (cleft palate) : చీలిన అంగిలి, నోరు మరియు పెదాల నిర్మాణంలోని దోషాల వలన కూడా భాషణ వైకల్యం వస్తుంది. ఒక్కోసారి భాషణ దోషాలకు మానసిక మరియు ఉద్వేగ అంశాలు కూడా కారణం అవుతాయి. మరికొన్నిసార్లు ప్రేరణ లేకపోవడం, చలనాంగాల అతి క్రియాశీలత లాంటి అపసవ్య ప్రవర్తనాంశాలు, సాధారణ ప్రవర్తనా దోషాలు మరియు వారసత్వం లాంటి అనేక అంశాలు భాషణ లోపానికి కారణాలుగా చెప్పవచ్చు.

#### సి) భాషణ లోపాల వల్ల ప్రభావితం అయ్యే అంశాలు

చాలామంది తమ భాషణ దోషాల వల్ల సమాజంలో హేళన మరియు హింసకు గురవుతుంటారు. అయితే ఇది ఎక్కువ బాల్యదశలోనే జరుగుతుంది. బాల్యదశలోని పిల్లలపై భాషణ దోషాల నకారాత్మక సాంఘిక ప్రభావాన్ని చూపుతాయి. సమాజంలో హింస, హేళనకు గురైన పిల్లల ఆత్మగౌరవం తగ్గిపోతుంది. తర్వాత కాలంలో పిల్లలు పెద్దవాళ్లు అయిన తర్వాత సాధారణ ప్రజలు వారిని అర్థం చేసుకోవడం వల్ల హేళన చేయడం, హింసకు గురిచేయడం అనేది చాలా వరకు తగ్గిపోతుంది.

### 8.2.4 దృష్టిలోపం

#### ఎ) అర్థం

తక్కువ చూపు కలిగి కాంతిని చూడగలిగి ఆకారాలను పోల్చుకోలేకపోవడం, లేదా అసలు పూర్తిగా కాంతిని గ్రహించలేకపోవడమే దృష్టి లోపంగా చెప్పవచ్చు. దృష్టి లోపం గల పిల్లలను ముఖ్యంగా రెండు సమూహాలుగా చెప్పవచ్చు. అవి పాక్షిక దృష్టి లోపం కలిగినవారు మరియు పూర్తి

అంధత్వం గలవారు. దృష్టి తీవ్రత (visual Acuity) సరిచేసిన తర్వాత కూడా 20/200 గాని అంతకంటే తక్కువగాని లేదా దృష్టి క్షేత్రం (Field or vision) 20 డిగ్రీల కంటే తక్కువ వుంటుందో వారిని "అంధుడు" అంటారు. తక్కువ చూపు (సరిచేసిన తర్వాత) వల్ల కలిగే కొన్ని సమస్యలు చూపు మందగింపు (dimness of vision), మసక మసకగా వుండడం (haziness), కంటిలోని పొర (film over the Eye), ఫాగీ విజన్ (foggy vision), అంధ చుక్క (spot before the eyes), రంగుల వ్యక్తీకరణ (colour distortions), దృష్టి కేంద్ర లోపాలు (Visual field defects), టన్నెల్ విజన్ (Tunnel vision), కైవారపు చూపులేకపోవడం (No peripheral vision). కాంతి లేదా మెరుపులాంటి ప్రేరణల పట్ల అసాధారణ సూక్ష్మగ్రాహ్యత వుండడం మరియు వర్ణ అంధత్వంలాంటి సమస్యలుంటాయి.

### బి) కారణాలు

1. విటమిన్ A లోపం
2. వారసత్వం వల్ల గాని, గర్భంతో వున్నపుడు కలిగే అసాధారణ పరిస్థితుల వల్ల గాని, జన్మత: కంటిలో శుక్లాలు ఏర్పడతాయి.
3. ప్రసవ సమయం కంటే ముందే జన్మించిన పిల్లలకు ఇంక్యుబేటర్‌లో అధిక ఆక్సిజన్ అందించినపుడు అది రెటినోపతికి దారితీసి, పూర్తి చూపును కోల్పోయే ప్రమాదం వుంది.
4. శుక్లాలు (Cataracts) : సాధారణంగా మధ్య వయస్సు వారిలో వస్తాయి. శస్త్రచికిత్స చేయడం ద్వారా సరిచేయవచ్చు.
5. గ్లకోమా (Glaucoma) : కంటి లోపల ఒత్తిడి ఎక్కువకావడం వల్ల కంటిలోని రెటీనా దెబ్బతినడం.

### సి) దృష్టి లోపం వల్ల ప్రభావితం అయ్యే అంశాలు

దృష్టి లోపం గల పిల్లలు దృశ్య ప్రదర్శన (visual display)లను, మరియు దృశ్య అంశాలు (Visual outputs) ఉదా: ప్రమాద హెచ్చరికలు లాంటి వాటితో సమస్యను ఎదుర్కొంటారు. వీటితోపాటు చేతి - దృష్టి సమన్వయం అవసరమైన సందర్భాలలో కూడా వీరు సమస్యలను ఎదుర్కొంటారు. ఉదా : కంప్యూటర్ చూస్తూ మౌస్‌ని కదిలించడం. దృష్టి లోపం కలిగిన వారి విషయంలో రాతపూర్వక సూచనలు మరియు ఇతర ముద్రిత ప్రతులు లాంటివి ఉపయోగకరం కాదు. వీరు హస్త నైపుణ్యాల ప్రదర్శనలో కూడా సమస్యలను ఎదుర్కొంటారు. (ఉదా : చొప్పించడం / సరైన స్థానంలో ఉంచడం. మరియు ఒక దగ్గరగా చేర్చడం లాంటివి).

వర్ణ అంధత్వం కలిగినవారు రంగులను గుర్తించడంలో, రంగుల మధ్య వ్యత్యాసాలను గుర్తించడంలో సమస్యలను ఎదుర్కొంటారు. అయితే ఈ సమస్య వల్ల వీరికి అంతగా ఇబ్బంది

నోట్స్

వుండదు. ముఖ్యంగా రంగులు, వాటికి సంబంధించిన అంశాలు మరియు సరైన రంగు పేపర్‌లో ముద్రితం చేయనపుడు (Poor figure ground contrast) మాత్రమే వీరు సమస్యలను ఎదుర్కొంటారు.

## 8.2.5 చలన సంబంధ వైకల్యం (Locomotor Impairment)

### ఎ) అర్థం

ప్రత్యేక అవసరాలు గల పిల్లలలో చలన సంబంధ వైకల్యం గలవారు కూడా ఒక రకం. వీరు కూడా అందరిలాగా సమాజంలో భాగస్వాములు. అయితే సాధారణ పిల్లలకు చలన సంబంధ వైకల్యం గల పిల్లలకు మానసిక లక్షణాలు ఒకేలా వుంటాయి. వీరు తమ అసాధారణ లక్షణాల ఆధారంగా తమకంటూ ఒక గుర్తింపు పొందడమే సమాజంపై తమ ప్రభావాన్ని చూపగలుగుతారు. ఒకప్పుడు సమాజంలో వీరిపట్ల జాలి, కరుణ చూపుతుండేవారు. అయితే తర్వాత కాలంలో చేపట్టిన అనేక అవగాహన కార్యక్రమాల వల్ల ప్రజలు వీరిని చూసే దృష్టిలో మార్పు వచ్చింది.

సాధారణ పిల్లలలాగా పాఠశాల కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభ కనబరచడంలో పిల్లలను ఇబ్బంది పెట్టే శారీరక పరిస్థితినే చలన సంబంధ వైకల్య స్థితి అనవచ్చు. ఇలాంటి స్థితిని అధిగమించడానికి చలన సంబంధ వైకల్యం గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ మరియు పరికరాల సహాయం అవసరం.

### బి) కారణాలు

### ఆర్థరైటిస్ (Arthritis)

కీళ్ళలో చలన పరిధి తగ్గించి, బలహీనతలకు కారణమయ్యే నొప్పినే ఆర్థరైటిస్ (కీళ్ళవాపు) అంటారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఒక దీర్ఘకాలిక సిండ్రోమ్. ఆస్టియో ఆర్థరైటిస్ ఒక ప్రమాదకరమైన కీళ్ళ వ్యాధి.

### మస్తిష్క పక్షవాతం (Cerebral palsy)

ప్రసవ పూర్వ, ప్రసవ సమయం మరియు ప్రసవానంతరం కాలంలో మెదడు అభివృద్ధి జరగకముందే మెదడులోని చలనానికి సంబంధించిన ప్రాంతాలు దెబ్బతినడాన్ని మస్తిష్క పక్షవాతం అంటారు. మస్తిష్క పక్షవాతం అనేది గాయం మాత్రమే, వ్యాధికాదు. కాని ఇది రావడానికి వ్యాధే కారణం. కాలక్రమేణా గాయం పెరిగే ప్రమాదం లేదు. అలా అని ఇది నయం అయ్యే అవకాశం కూడా లేదు.

### వెన్నుపాముకు గాయం (Spinal Cord Injury)

వెన్నుపాముకు గాయం వల్ల పక్షవాతం గాని / పాక్షిక పక్షవాతంగాని వస్తాయి. వెన్నుపాముకి అయిన గాయం తీవ్రత మరియు అయిన ప్రాంతం ఆధారంగా లేదా పాక్షిక పక్షవాతం వల్ల శరీరంలోని భాగాలు దెబ్బతినడం ఆధారపడి వుంటుంది.

## తలకు గాయం (మస్తిష్క గాయం) (Cerebral Trauma)

తలకు గాయం కావడం అనేది చాలా రకాల గాయాలతో కూడి వుంటుంది. అవి అపస్మారక స్థితి (Concussion), మెదడు మూలానికి గాయం (Brain Stem Injury), తలకు తీవ్రమైన గాయం (Closed head Injury), మస్తిష్క రక్తస్రావం (Cerebral hemorhage), కపాలం పగలటం (depressed skull fracture), బయటి వస్తువుల (ఉదా : బుల్లెట్) వల్ల గాయాలు, ఆమ్లజని హీనత (Anoxia) మరియు శస్త్రచికిత్సానంతరం అంటువ్యాధులు లాంటివి ఇందులో వుంటాయి.

**స్ట్రోక్ (STROKE) (Cerebral vascular accident : CVA)**

ముఖ్యంగా మూడు కారణాల వల్ల స్ట్రోక్ వస్తుంది. అవి

1. త్రాంబోసిస్ (Thrombosis) అంటే రక్తనాళాలలో రక్తం గడ్డకట్టడం వల్ల రక్త ప్రవాహం ఆగిపోతుంది.
2. హెమరేజ్ (Hemorrhage) అంటే అధిక రక్తపోటు వలనగాని, రక్తనాళం ఉబ్బిపగలడం వలనగాని మెదడు కణజాలంలో రక్తస్రావం కావడం.
3. మరియు ఎమ్బొలిజం (embolism) అంటే రక్తం గడ్డకట్టడం వలన ధమని మూసుకుపోవడం లేదా పగిలిపోవడం.

**అవయవాలను కోల్పోవడం** (Loss of limbs (or) digits) (తీసివేయడం లేదా పుట్టుకతో)

అవయవాలను కోల్పోవడం అనేది ఏదైనా గాయం వల్ల ఉదా : ప్రేలుడు జరగడం, యంత్రంలో పడడం, తెగటం, కాలడం వల్ల ఏర్పడేది లేదా క్యాన్సర్ వల్ల గాని, కైవారపు ధమనులలోని రోగం వల్ల గాని (Peripheral arterial disease) మరియు మధుమేహం వల్లగాని కోల్పోవడం.

## పార్కిన్సన్స్ వ్యాధి (Parkinson's Disease)

పెద్ద వయస్కులలో వయస్సు పెరగడం వల్ల వచ్చే కండరాలు పట్టుకుపోవడం, కదలడంలో వేగం తగ్గడం మరియు వణుకుడు లక్షణాలు కన్పిస్తుంటాయి. ఇది పక్షవాతం మాత్రం కాదు.

## మల్టిపుల్ స్క్లీరోసిస్ (Multiple Sclerosis)

ఇది కేంద్ర నాడీ వ్యవస్థలోని నాడీ కణాలపై వుండే మైలీన్ తొడుగును దెబ్బతీసే వ్యాధి.

## కండరాల బలహీనత (Muscular Dystrophy)

ఈ వ్యాధి వారసత్వ కారణాల వల్ల వస్తుంది. క్రమేణా కండరాలు బలహీనపడడం, కండరాలు పటుత్వాన్ని, నియంత్రణను కోల్పోవడం, నడవడంలో ఇబ్బందులు, గాలిపీల్చడంలో చేరుకోవడంలో మరియు బలంగా చేతులను ఉపయోగించడంలో సమస్యలుండే వ్యాధి ఇది.

### సి) చలన సంబంధ వైకల్యం వల్ల ప్రభావితం అయ్యే కారకాలు

చలన సంబంధ వైకల్యం వల్ల కండరాల నియంత్రణ కోల్పోవడం, బలహీనత మరియు అలసట, నడవడంలో సమస్య, మాట్లాడడంలో, చూడడంలో సమస్యలు, నొప్పి లేదా బలహీనత వల్ల గ్రహించలేకపోవడం, వస్తువుల దగ్గరకు చేరుకోవడంలో ఇబ్బంది, క్లిష్టమైన హస్త నైపుణ్యాల ప్రదర్శన (తోయడం మరియు తిరగడం)లో సమస్యలను ఎదుర్కొంటారు. వెన్నుపాముకు గాయం అయిన వ్యక్తులు వారి అవయవాలను సరిగా ఉపయోగించలేరు. మస్తిష్క పక్షవాతం, వెన్నుపాము గాయం, ఆర్థరైటిస్, మల్టిపుల్ స్క్లిరోసిస్ మరియు కండరాల బలహీనత లాంటి చాలా రకాల శారీరక వైకల్యాలు గల వ్యక్తులు మెలితిప్పడం లాంటి పనులు చేయడంలో సమస్య లేదా అసలే చేయలేక పోతారు.

## 8.2.6 బహుళ వైకల్యాలు

### ఎ) అర్థం

సాధారణంగా ఒక వైకల్యం రావడానికి కారణం అయిన పరిస్థితి ఇంకొక వైకల్యం రావడానికి కూడా కారణం కావొచ్చు. ముఖ్యంగా వ్యాధి గాని, తీవ్రమైన గాయం అయినప్పుడు గానీ లేదా వైకల్యం అనేది వయస్సు పెరగడం వల్ల వచ్చినప్పుడు గాని ఇలా జరిగే అవకాశాలు ఎక్కువ. దీనినే బహుళ వైకల్యాలు అంటారు. సాధారణంగా బహుళ వైకల్యాలో శ్రవణ లోపం, దృష్టిలోపం రెండూ కలిసే ఏర్పడతాయి. అయితే ఇలాంటి వారిలో అతి తీవ్రమైన శ్రవణ లోపంగాని, పూర్తి అంధత్వం గాని వుండవు. అయితే ఇలాంటి వారి ఇబ్బందులను తొలగించడానికి చేపట్టే చర్యలను రెండింటికి కలిపే చేపట్టాలి. అలాకాక ఏదో ఒక వైకల్యాన్ని దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపడితే మంచి ఫలితాలు రావు. పిల్లల అభివృద్ధి వైకల్యాలలో మానసిక, శారీరక లోపాలు కూడా కలిసి వుంటున్నాయి. ఈ లోపాల వల్ల జీవితంలోని రెండు, మూడు రంగాలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మధుమేహం వల్ల అంధత్వం రావడంతో పాటు చేతివ్రేళ్ళు స్పర్శను కూడా కోల్పోతాయి. దీనివల్ల వీరు బ్రెయిలీ లిపిని చదవలేకపోతారు. మస్తిష్క పక్షవాతం (cerebral palsy) వచ్చినప్పుడు దానితో పాటు దృష్టి లోపాలు, శ్రవణ లోపాలు మరియు భాషణలో దోషాలతో పాటు సంజ్ఞానాత్మక వైకల్యాలు కూడా ఏర్పడే అవకాశం వుంది.

### బి) కారణాలు

శారీరక, సాంఘిక మరియు పర్యావరణానికి సంబంధించిన అనేక అంశాలు బహుళ వైకల్యాలకు కారణమవుతున్నాయి. ఇన్ని కారణాలున్నప్పటికీ అసలు కారణం అంటూ దేనిని పేర్కొనలేదు.

నోట్స్

**బహుళ వైకల్యాలకు గల సాధారణ కారణాలు :**

- మెదడుకు గాయాలు (లేదా) జన్మించుటకు ముందు, జన్మించేటప్పుడు, జన్మించిన తర్వాత వచ్చే అంటురోగాలు.
- జనన పూర్వదశ, జనన సమయం మరియు జననాంతర దశలలో వచ్చే పోషణ (లేదా) పెరుగుదలలో వచ్చే సమస్యలు.
- క్రోమోజోములలోని అసాధారణత మరియు జన్యువుల వల్ల గాని
- జనన సమయం కంటే చాలా ముందుగా జన్మించడం
- తల్లి సరైన పోషకాహారం తీసుకోకపోవడం, సరైన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోకపోవడం.
- గర్భధారణ సమయంలో మత్తుపదార్థాల వాడకం, ఆల్కహాల్ తీసుకోవడం మరియు పొగత్రాగడం లాంటివి.
- జననపూర్వ సమయంలో డ్రగ్స్ తీసుకోవడం వల్ల పిండం సరిగా అభివృద్ధి చెందకపోవడం ఉదా : Thalidomide
- తీవ్రమైన శారీరక హింస వల్ల మెదడుకి గాయాలు కావడం, దీని ఫలితంగా పిల్లవాని అభ్యసన సామర్థ్యాలు మరియు శారీరక, ఉద్వేగ అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటాయి.

## 8.2.7 అభ్యసన వైకల్యం

### ఎ) అర్థం

నాడీ సంబంధ కారణాల వల్ల ఏర్పడే భిన్న పరిస్థితులలో, ఏదైనా కారణం వల్ల ఏర్పడే వైకల్యమే అభ్యసనా వైకల్యం. దీనివల్ల పిల్లలు వారి ఇంద్రియాల ద్వారా సమాచారాన్ని సేకరించడం, విశ్లేషించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ముఖ్యంగా దృష్టి, శ్రవణ, క్షేత్ర సంబంధ సమస్యలు ఎదుర్కొంటారు.

సగటు, లేదా సగటు కంటే ఎక్కువ ప్రజ్ఞాసూచి కలిగిన పిల్లలలో అభ్యసన వైకల్యాలు ఏర్పడుతుంటాయి. ఇవి పిల్లలు చదివిన అంశాలను అవగాహన చేసుకోవడంలో గాని, చదువుతున్నప్పుడు, లేదా మాట్లాడుతున్నప్పుడు భాషను వాడటం లాంటి ఒకటి లేదా ఎక్కువ ప్రాథమిక ప్రక్రియలను ఉపయోగించే సమయంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఈ అభ్యసన వైకల్యాల వల్ల వ్యక్తి తన మానసిక కార్యక్రమాలను నిర్వహించడంలో అవరోధాలను ఎదుర్కొంటాడు. వివిధ మానసిక కార్యక్రమాలైన చదవడం, రాయడం, వ్యక్తీకరణలో దోషాలు ఏర్పడతాయి. సరిగా చదవలేకపోవడం, తమంతట తాము మౌనంగా చదవడంలోనూ, బిగ్గరగా చదవడంలోనూ, చదివింది గ్రహించడంలోనూ సమస్యలు ఎదుర్కొంటారు. దీనినే డిస్‌లెక్సియా (Dyslexia) అంటారు. అదేవిధంగా వివిధ అంశాలను రాయడంలో పదాల సంఖ్యలను రాయలేకపోవడం, చూసి రాయడంలో, రాతకు సంబంధించిన, చలన అంశాలలో సమస్యలను ఎదుర్కొంటారు. వీటినే డిస్‌గ్రాఫియా (Dysgraphia)

అంటారు. గణిత అంశాలలో అసామర్థ్యాలు అంటే గణిత సంబంధిత అంశాలలోను, సంఖ్యాపరమైన జ్ఞానం పొందడంలోను, సంఖ్యలు వాడటంలో, సమస్యలను సాధించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. దీనినే డిస్‌కాల్కులియా (Dyscalculia) అంటారు. వివిధ రకాల అభ్యసన వైకల్యాలు, అవి వ్యక్తపరిచే లక్షణాలు ఒకదానికొకటి వేరుగా వుంటాయి. మేధోసామర్థ్యం, సాధన మరియు భావాన్ని వ్యక్తపరచడం మరియు ప్రతిస్పందించడం మధ్య గుర్తించగలిగిన వ్యత్యాసాలు ఉంటాయి. అలా వాటి మధ్య వ్యత్యాసాలనే అభ్యసన వైకల్యంగా చెప్పవచ్చు.

### బి) కారణాలు

అభ్యసన వైకల్యం అనేది అనేక కారణాల వల్ల సంభవిస్తుంది. అయితే ఈ కారణాల గురించి పూర్తిస్థాయిలో అవగాహనకు రాలేదు. ఇంతవరకు అభ్యసన వైకల్యానికి ప్రత్యేక కారణం అంటూ ఏది చెప్పబడలేదు. అయినప్పటికీ కొన్ని నాడీ సంబంధిత లోపాల వల్ల ఏర్పడే కారణాలు ఉన్నాయి. అవి

### వారసత్వం

- అభ్యసన వైకల్యాలు కుటుంబ సభ్యులలో వారసత్వం వల్ల కూడా వస్తుంటాయి. వివిధ తరాల వారికి ఇవి వచ్చే అవకాశం వుంటుంది.
- గర్భధారణ మరియు ప్రసవ సమయంలోని సమస్యలు, మెదడు పెరుగుదలలోని లోపాల వల్ల, అనారోగ్యం, గాయపడటం లాంటి సందర్భంలో, శిశువు గర్భంలో వున్న తల్లి ఆల్కహాల్ లేదా డ్రగ్స్ లాంటివి తీసుకోవడం వల్ల కూడా అభ్యసన వైకల్యాలు ఏర్పడతాయి. అదేవిధంగా పుట్టినప్పుడు బిడ్డ బరువు తక్కువగా ఉండటం, ఆక్సిజన్ లోపం వల్ల గాని, లేదా ప్రసవ సమయం కంటే ముందుగా జన్మించడం లేదా ప్రసవానికి ఎక్కువ సమయం తీసుకోవడం లాంటి అనేక కారణాల వల్ల పిల్లలలో అభ్యసన వైకల్యాలు ఏర్పడతాయి.
- జన్మించిన తర్వాత సంభవించే ప్రమాదాలు : శిశువు తలకు గాయాలు కావడం గాని, పౌష్టికాహార లోపం వల్ల గాని లేదా భారలోహాలు, పురుగుమందుల వంటి విషపదార్థాల వల్ల కూడా పిల్లలలో అభ్యసన వైకల్యాలు ఏర్పడతాయి.

## 8.2.8 ఉద్వేగ మరియు ప్రవర్తనా లోపాలు

### ఎ) అర్థం

ఉద్వేగ మరియు ప్రవర్తనా లోపాలు అనే భావన చాలా విస్తృతమైనది. ముఖ్యంగా దీనిని విద్యా సంబంధిత అంశాలలోనే ఎక్కువగా ఉపయోగిస్తుంటాము. ఉద్వేగ మరియు ప్రవర్తనా లోపాలను గురించి అధ్యయనం చేయడం వల్ల, పిల్లలలో అలాగే కౌమారులలో నిర్దిష్టంగా గ్రహించబడిన సమస్యలను వర్గీకరించి వివరించుటకు ఉపయోగపడుతుంది. పిల్లలలో అనేక రకాల ఉద్వేగ ప్రవర్తనా అంశాలలో

పాఠశాల వయస్సులో ఉపాధ్యాయులు చాలా మార్పులను గమనిస్తుంటారు. అయితే ఏవి సకరాత్మక అంశాలు, ఏవి నకరాత్మక అంశాలనేవి తెలియాలంటే ఉద్వేగ ప్రవర్తనా లోపాలను గురించి అధ్యయనం చేయాలి.

పిల్లలను జాగ్రత్తగా పరిశీలించినట్లైతే వారిలో మనకు కొన్ని లక్షణాలు చాలా స్పష్టంగా కన్పిస్తాయి. అది కూడా దీర్ఘకాలం పాటు కన్పిస్తుంటాయి. ఈ లక్షణాలు విద్యార్థి అభ్యసనను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అవి

1. మేధోపర, ఇంద్రియ మరియు ఆరోగ్య కారణాల వల్ల ప్రభావితం కాని అభ్యసించడంలోని ఇబ్బందులు.
2. సమవయస్కులతో, ఉపాధ్యాయులతో సరైన విధంగా సంతృప్తికరమైన రీతిలో సంబంధాలను ఏర్పరుచుకోవడంలో, ఏర్పరుచుకున్న సంబంధాలను కొనసాగించడంలో ఇబ్బందులు.
3. అసమంజసమైన వివిధ రకాల ప్రవర్తనలు, భావాలను సాధారణ పరిస్థితులలో వ్యక్తపరచడం.
4. వ్యక్తిగత సమస్యలు, పాఠశాలకు సంబంధించిన సమస్యల వల్ల ఏర్పడే శారీరక సమస్యలను, వివిధ భయాలను వ్యక్తపరచే లక్షణం.

**కారణాలు**

ఉద్వేగ మరియు ప్రవర్తనా లోపాలు ఎక్కువగా జీవశాస్త్ర సంబంధిత కారణాల వల్ల వస్తుంటాయి. ఈ లోపాలు వారసత్వంగా, జన్యువుల ద్వారా వస్తాయి. మెదడులోని రసాయనాలలో సమతుల్యత దెబ్బతినడం వల్ల, మెదడు గాయపడటం వల్ల కూడా ఉద్వేగ ప్రవర్తనా లోపాలు ఏర్పడతాయి. అదేవిధంగా ఈ లోపాల విషయంలో మన పరిసరాల ప్రభావం కూడా చెప్పుకోదగిన స్థాయిలో వుంటుంది. ఎలాగంటే యుక్త వయస్కులు హింసకు గురైన లేదా విపరీతంగా ఒత్తిడికి గురి అయిన సందర్భాలలో గాని, కుటుంబంలో వ్యక్తులు ఎవరైనా చనిపోవడం వల్లగాని, హింసాత్మక సంఘటనల కారణంగా గాని వ్యక్తులలో తరుచుగా ఉద్వేగ ప్రవర్తన లోపాలు వచ్చే అవకాశాలు వున్నాయి.

## 8.2.9 "దత్తత కోసం వేచివుండే పిల్లలు" భావన (Concept of waiting Children)

మన సమాజంలో చాలా మంది పిల్లలు అనేక కారణాల వల్ల తమ తల్లిదండ్రులకు దూరమై ప్రభుత్వాలచే నిర్వహింపబడుతున్న శిశు సంక్షేమ కేంద్రాలకు చేరుతున్నారు. వారు తిరిగి వారికి జన్మనిచ్చిన కుటుంబాల వద్దకు చేరే అవకాశం వుండదు. అలాగే వారు తమకంటూ ఒక శాశ్వత కుటుంబం కోసం వేచి చూస్తుంటారు. ఇలాంటి పిల్లలు దత్తత పోవడానికి వేచి చూస్తుంటారు. వీరు చట్టపరంగా దత్తత పోవడానికి స్వేచ్ఛ కలిగి వున్నారు.

సాధారణంగా దత్తత కోసం వేచియుండే పిల్లలు అంటే శైశవ దశలోని వారు కాకుండా, పాఠశాల వయస్సు గల పిల్లలై దత్తత స్వీకరణకు చట్టప్రకారం అర్హులైనవారు అని అర్థం. ఇలాంటి పిల్లలు చట్టం పరిధిలో పనిచేస్తున్న పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేయబడిన సంస్థల సంరక్షణలో

వుంటారు. వీరిపై పూర్తి బాధ్యత ప్రభుత్వానికి వుంటుంది. నిర్లక్ష్యం, వదిలివేయడం, నిందలకు, దూషణలకు గురికావడం, కుటుంబంలోని సమస్యల వంటి అనేక కారణాల వలన వేచియుండు పిల్లలు ప్రభుత్వ సంక్షేమ సంస్థల పరిధిలోకి వస్తున్నారు.

వేచియుండు పిల్లలలో చాలామందికి తోబుట్టువులు వుంటారు. వీరు కూడా దత్తత స్వీకరణ కోసం వేచివున్నవారే. వీరు తోబుట్టువులతో కలిసి ఒకే దగ్గరకు దత్తత పోవుటకు ఆసక్తి చూపుతారు. ఎందుకంటే వీరు ఒకే కుటుంబంగా జీవించాలని కోరిక కలిగి వుంటారు.

చాలా భౌగోళిక ప్రాంతాలలో మొత్తం వేచియుండు పిల్లలలో సగానికి పైగా పిల్లలు విభిన్న జాతులకు, భిన్న వర్ణాలకు చెందినవారే.

ప్రధానంగా వేచియుండే పిల్లలు కోరుకునేది రెండు అంశాలు.

1. తమను ప్రేమగా చూసుకుంటూ, తమ శక్తి సామర్థ్యాల మేరకు లక్ష్యాలు సాధించేలా ప్రోత్సహిస్తూ పెంచేటటు వంటి బాధ్యతాయుతమైన కుటుంబంలో శాశ్వత భాగస్వాములుగా కావాలని.
2. వేచియుండు పిల్లలు పూర్తి నైపుణ్యాలు గలవారు కాదు. అలాగే వీరిలో తరుచుగా కొంతమంది వైకల్యం గలవారు కూడా వుంటారు. వీరు ఎలా వున్నా తమను దత్తత తీసుకున్న కుటుంబానికి ఆనందాన్ని అందించి పూర్తి స్థాయిలో సంతృప్తిపరచాలని కోరుకుంటారు.

భారత దత్తత వ్యవస్థ ప్రకారం దత్తత స్వీకరణకు చట్టంలో ఎలాంటి అవకాశం లేదు. అయితే దీని నుంచి హిందువులకు మినహాయింపు కలదు. పురాతన కాలం నుండి హిందూ సంప్రదాయాలలో దత్తత తీసుకోవడం అనేది వున్నది. వాస్తవానికి దత్తతకు సంబంధించిన ఎలాంటి అంశాలను ఏ చట్టంలోనూ పొందుపరచలేదు. తల్లిదండ్రులు మన దేశం నుండి ఇతర దేశాలకు వెళ్ళాలనుకున్నప్పుడు వారి పిల్లలను సంరక్షకుల సంరక్షణలో వుంచి వెళ్ళాలి. అది కూడా తమ దేశంలోని వారు మాత్రమే సంరక్షణకు అర్హులు.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1

1. చట్టప్రకారం దత్తత స్వీకరణకు అందుబాటులో గల పిల్లలని .......................... అంటారు.
2. ఎవరినైన అంధుడుగా నిర్ధారించటానికి, వారి Visual acuity ...................... వుండాలి (20/20, 20/200, 10/200, 20/200).
3. శ్రవణ లోపం గల పిల్లవాడు .............. నేర్చుకోవడానికి తన సమయాన్ని కేటాయించాల్సిన అవసరం వుంది. (భాష, బ్రెయిలి లిపి, రాయడం, చదవడం)
4. విటమిన్ A లోపం వల్ల ఏర్పడేది ................. (శ్రవణ లోపం, చలన సంబంధ వైకల్యం, సంజ్ఞానాత్మక వైకల్యం, దృష్టిలోపం)

## 8.3 ముందస్తు గుర్తింపు, మదింపు మరియు తీసుకోవాల్సిన చర్యలు

**(Early Identification, Assessment And Intervention)**

ప్రత్యేక అవసరాల పిల్లలకు గల అవసరాలను ముందస్తుగా గుర్తించి వారికి కావాల్సిన సహాయ సహకారాలను సకాలంలో చేపట్టి వారిని పాఠశాలకు సంసిద్ధులను చేయడంతో పాటు, వారిలో ప్రాథమిక, ద్వితీయ స్థాయి వైకల్యాలను నిరోధించగలుగుతాము. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్వ బాల్యదశలోనే పిల్లలపై శ్రద్ధ పెట్టి వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత గుర్తించి ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది. ఇలా ముందస్తుగా గుర్తించి చర్యలు తీసుకుంటే పిల్లలలోని అంతర్గతంగా వున్న శక్తి సామర్థ్యాలను వెలికితీయడం చాలా ముఖ్యమైన అంశం. ఇలా చేయడం వల్ల అతని భవిష్యత్‌కి కావాల్సిన పునాది ఏర్పాటు చేయడంతో పాటు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తుంది.

ప్రత్యేక అవసరాల గల పిల్లల అవసరాలు ముందస్తుగా గుర్తించడం, వాటికనుగుణంగా తగిన చర్యలను చేపట్టడం వల్ల ఎంతో మంచి ఫలితాలు కన్పిస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రత్యేక అవసరాల విద్య మరియు వృత్తి నిపుణులు తమ పరిశోధనలు, సర్వేల ద్వారా నిర్ధారించడం జరిగింది. ప్రత్యేక అవసరాల పిల్లల కోసం తీసుకుంటున్న ముందస్తు చర్యలలో భాగంగా కేంద్ర ప్రభుత్వంచే ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ICDS) ప్రారంభించబడింది. ICDS పథకం యొక్క ప్రధాన లక్ష్యం పౌష్టికాహారం, పూర్వ బాల్యదశ పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రారంభంలో పనిచేస్తుంది. తర్వాత కాలంలో ఈ పథకాన్ని కౌమార బాలికల మీద కూడా దృష్టి పెట్టడానికి దీని కార్యక్రమాలను విస్తరించడం జరిగింది. అలాగే గర్భిణి మహిళల ఆరోగ్యం పట్ల, తర్వాత పుట్టిన శిశువు పౌష్టికాహారంపై దృష్టి పెట్టడం మొదలైంది. అలాగే ఈ పథకం ద్వారా పిల్లలకు పాఠశాల పూర్వ విద్యను కూడా అందించడం జరుగుతుంది. ఇది 6సం॥ వరకు పిల్లలకు అందించబడుతుంది. ఈ పథకాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నారు. అందుకోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణలో భాగంగా వారికి వైకల్యం గల పిల్లలకు సంబంధించిన అవగాహన కల్పించుట, వారి అవసరాలను తీర్చడంలో తీసుకోవాల్సిన చర్యల పట్ల వారికి అవగాహనను కల్పించడాన్ని భాగంగా చేర్చారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాల రూపకల్పన, నిర్వహణ అనేది ప్రత్యేక అవసరాల పిల్లల అవసరాలను తీర్చడానికి తగిన విధంగా రూపొందించబడలేదు.

5 సం॥లోపు పిల్లలను పరిశీలించి, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారిలో ప్రేరణ కల్పించడానికి, వారి అవసరాలను తీర్చడానికి కావాల్సిన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముందస్తు గుర్తింపు మరియు సహాయ కార్యక్రమాలను తీసుకోవడంలో సరైన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను కూడా ఉపయోగించి చర్యలు తీసుకున్నట్లైతే వారిలో వచ్చే ప్రాథమిక, ద్వితీయ వైకల్యాలను రాకుండా నిరోధించగలం.

నోట్స్

ప్రత్యేక అవసరాల పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులలో, సమాజంలో చాలా భయాలు, అపోహలు వున్నాయి. తమ పిల్లలలో వైకల్యాలు వున్నాయని తెలిస్తే వారిని సమాజంలో చిన్న చూపు చూస్తారని, అలాగే వికలాంగుడు అనే ముద్రపడుతుందని భయపడతారు. ఇంకా ఇలా గుర్తించడం వల్ల తమ పిల్లలకు ప్రమాదం వాటిల్లుతుందని భావిస్తారు. ముఖ్యంగా పాఠశాలలో వారి పిల్లలను, సాధారణ పిల్లల పాఠశాలలో వారి వయస్సుకు సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొనకుండా వేరు చేస్తారనే అపోహతో వుంటారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంబంధించినంత వరకు వారివారి వైకల్యాల ఆధారంగా గుర్తించడం చాలా అవసరం. అది కూడా సాధ్యమైనంత త్వరగా జరిగిపోవాలి. వైకల్యాల గుర్తింపు ప్రత్యేక పద్ధతుల ద్వారా శాస్త్రీయంగా జరగాలి. ఎందుకంటే వారికి అవసరమైన మద్దతు అందించటానికి వారిని సరిగా గుర్తించడం చాలా అవసరం. సరైన విధంగా సహాయాన్ని అందించగలిగితే వారిని సాధ్యమైనంత మంచిగా జీవించేలా చేయగలుగుతాం.

పాఠశాల పిల్లలను ప్రతిరోజూ ఉపాధ్యాయులు గమనిస్తుంటారు. వారు తమ పిల్లలలో ఎవరు మిగతా పిల్లలతో పోల్చినపుడు వివిధ వైకల్యాలకు సంబంధించిన లక్షణాల ఆధారంగా వ్యత్యాసం చూపుతున్నారో ముందుగా వారిని గుర్తించాలి. ఇలా గుర్తించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనది మరియు ప్రాధాన్యత కలిగినది. గుర్తించబడిన పిల్లలకు ముందు స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించాలి. స్క్రీనింగ్ ద్వారా నిర్ధారించుకుని వారి పూర్తిస్థాయి వైకల్యం నిర్ధారణ కోసం సరైన నిపుణుల దగ్గరకు పంపించాలి.

క్రింద తెలిపిన కొన్ని లక్షణాల ఆధారంగా పిల్లలలో అభివృద్ధి, పెరుగుదలలో ఆలస్యాన్ని గుర్తించగలం. అవి.

- పెద్ద పెద్ద శబ్దాలకు ప్రతిస్పందన చూపకపోవడం.
- వారి వ్రేళ్ళను నోట్లో పెట్టుకోలేకపోవడం, గుర్తించలేకపోవడం.
- శబ్దం వచ్చిన వైపులకు తిప్పకపోవడం, కంటితో వస్తువులను అనుసరించలేకపోవడం.
- ఆటబొమ్మల దగ్గరకు వెళ్లకపోవడం, పటుత్వం కోల్పోయిన అవయవాలు.
- శరీరంలోని ఒకవైపు భాగాన్ని ఎక్కువగా వాడటం.
- చిన్న వస్తువులను తీయలేకపోవడం.
- ఐక్యతగా ఉండడం, తరచుగా పడిపోవడం.
- నిరంతరం సొంగ కారటం.
- ఇతర పిల్లలతో ఆడటంలో ఆసక్తి చూపలేకపోవడం.
- సూచనలు పాటించలేకపోవడం.

- తల్లి నుంచి తీసుకెళ్ళినప్పుడు వేరుచేస్తారనే ఆందోళన చెందడం.
- కొత్తవారిని చూసి భయపడడం.
- పరుగెత్తడం, దూకడం మరియు బంతి విసరలేకపోవడం.
- పనిని తొందరగా పూర్తి చేయడంలో ఆసక్తి చూపలేకపోవడం.

## 8.3.1 వైకల్యం గుర్తింపు

పిల్లలలోని వైకల్యాలను సకాలంలో గుర్తిచడం చాలా అవసరం. ఇలా గుర్తించడం వల్ల వారిలో లోపాల ప్రభావాన్ని తగ్గించుటకు వీలవుతుంది. ఒక్కోసారి ముందస్తు గుర్తింపు వల్ల పూర్తి స్థాయి వైకల్యంగా మారకుండా ఆపగలం. పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలలోని వైకల్యాలను తెలియజేసే లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించాలి. ఎందుకంటే పిల్లలు బాల్యంలో ఎక్కువగా వారితో గడుపుతుంటారు. అలాగే కుటుంబం వెలుపల అంగన్‌వాడీ కేంద్రాలలో పాఠశాలలో, ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య శిబిరాల ద్వారా పిల్లలలోని వైకల్యాలను గుర్తించాలి. ఈ విధంగా ప్రాథమికంగా గుర్తించబడిన పిల్లలను ప్రత్యేక నిపుణుల దగ్గరకు పంపి వారిచే అంచనా వేయించడం ద్వారా పూర్తి స్థాయిలో వైకల్యాలను నిర్ధారించాలి. ఇలా నిర్ధారించడం వల్ల వైకల్యాలు గల పిల్లలకు సహాయం అందించుటకు, తీసుకోవాల్సిన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టుటకు ఆస్కారం వుంటుంది.

ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరిపై వైకల్యాలు గల పిల్లలను గుర్తించాల్సిన ప్రాథమిక బాధ్యత ఉంది. చెక్ లిస్టులను ఉపయోగించి ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించాలి. దీనిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తప్పక ఉపయోగించాలి.

**చెక్‌లిస్టు (Rating Scale)**

| వైకల్యం | లక్షణాలు | |
|---|---|---|
| దృష్టిలోపం | a) కండ్లు నీరుకారడం<br>b) కండ్లు ఎర్రబడడం<br>c) తరచుగా కండ్లు దురద పెట్టడం<br>d) తరచుగా కళ్ళు ఆర్పడం<br>e) మెల్లకన్ను<br>f) వస్తువులను ఢీకొనడం, మనుషులను గుద్దుకోవడం<br>g) తల ఒకవైపు వాలిపోవడం లేదా ఒక కన్ను దగ్గరగా వుండడం | |

నోట్స్

| | | |
|---|---|---|
| | h) మీటరు దూరం నుండి చేతివ్రేళ్ళను లెక్కించలేకపోవడం. | ఈ లక్షణాలలో ఏదైనా నాలుగు |
| | i) చదువుతున్నప్పుడు తల ఒకవైపు నుండి ఇంకోవైపుకి తిప్పడం | లక్షణాలు కన్పించినట్లయితే |
| | j) దూరంలోని వస్తువులను గుర్తించడంలో సమస్య | వారిని కంటి |
| | k) చూపు బాగా అవసరమైన పనులు చేయడంలో సమస్య | వైద్యుడుచే పూర్తిగా |
| | l) పుస్తకాలను కంటికి మరీ దగ్గరగా లేదా మరీ దూరంగా పెట్టుకోవడం | పరీక్ష జరిపించాలి. వారికి మందులు |
| | m) నల్లబల్లపై రాసిన అంశాలను ఎక్కించుకోలేకపోవడం, ప్రక్కవారిని తరచుగా నోట్స్ అడగటం. | అవసరమా లేక కళ్ళజోడు |
| | n) నల్లబల్లపై రాసిన అంశాలను చదవడంలో ఇబ్బంది | ఉపయోగించాలా |
| | o) వస్తువులను ప్రక్క నుంచి ఢీకొట్టడం. | అనేది డాక్టర్ నిర్ధారిస్తారు. |
| శ్రవణ లోపం | a) చెవి సరిగా ఏర్పడకపోవడం | ఈ లక్షణాలలో |
| | b) చెవి నుంచి చీము కారడం | 3 లేదా 4 |
| | c) చెవిలో నొప్పి | లక్షణాలు |
| | d) చెవి దురద | కన్పించినట్లైతే |
| | e) దగ్గర నుండి వినడానికి ప్రయత్నించడం | అతనికి శ్రవణలోపం |
| | f) మళ్ళీ మళ్ళీ చెప్పమని అడగడం | వుందని సూచన |
| | g) సరిగా రాయలేకపోవడం | తర్వాత చెవి, |
| | h) స్పీకర్ ద్వారా కాకుండా సహజంగా వినడానికి ప్రయత్నించడం | ముక్కు, గొంతు నిపుణుల చేత |
| | i) నల్లబల్లపై వాటిని రాసుకోవడంలో తప్పులు రాయడం | పరీక్షించాలి. |
| | j) ప్రక్కవాళ్ళను తరచుగా నోట్స్ చూపమని అడగటం | తర్వాత ఆడియో- |
| | k) తరగతిలో ఏకాగ్రత చూపలేకపోవడం | లాజిస్ట్, భాషణ |
| | l) ఒక చెవితో వినడానికి ప్రయత్నించడం | నిపుణుడితో |



నోట్స్

| | | |
|---|---|---|
| | m) వెనుక నుంచి మాట్లాడినప్పుడు వినడంలో సమస్య | కూడా అంచనా |
| | n) బిగ్గరగా లేదా మరీ నెమ్మదిగా మాట్లాడడం | వేయించాలి. |
| | o) పదాలు పలకడం, ఉచ్చరణలో ఇబ్బందులు | ఒకవేళ పిల్లవానికి |
| | p) టి.వి./రేడియోలను పెద్ద శబ్దంతో పెట్టడం | 4-5సం॥లోపు |
| | q) పొంతన లేని సమాధానాలు | వున్నట్లైతే మానసిక |
| | r) తమ వయస్సు వారికి దూరంగా ఉండడం | కారణాల ప్రభావం |
| | s) ప్రక్కగది నుండి పిలిచినప్పుడు స్పందించలేకపోవడం | వుందేమో అని |
| | t) రెండు మూడు సార్లు తిరిగి చెప్పిన తర్వాతే అర్థం చేసుకోగలగడం. | సైకాలజిస్టుతో పరీక్షించాలి. |
| భాషణలోపం | a) భాషణలో సంబంధం లేని శబ్దాలు పలకడం | |
| | b) నత్తిగా మాట్లాడడం | |
| | c) చిన్న పిల్లలలాగా మాట్లాడడం | |
| | d) సరైన శబ్దాన్ని పలకడంలో అశక్తత, తప్పులు తప్పులుగా మాట్లాడడం | |
| | e) అర్థవంతంగా మాట్లాడలేకపోవడం | |
| చలన సంబంధ | a) మెడ, చేతులు మరియు వ్రేళ్ళు నడుము, కాళ్ళలో లోపాలు | ఈ లక్షణాలు ఏవైనా కన్పిస్తే |
| వైకల్యం | b) కూర్చోవడం, నిలబడటం, నడవటంలో ఇబ్బందులు | వారిని ఆర్థోపెడిక్ |
| | c) వస్తువులను పట్టుకోవడం, లేవడం, క్రిందపెట్టడంలో సమస్య | సర్జన్‌లచే పరీక్షించాలి అవసరమైన సందర్భంలో వారిని |
| | d) శరీరంలోని భాగాలను కదిలించడం, వాడటంలో సమస్య | ఫిజియోథెరపిస్టు కృత్రిమ అవయవ |
| | e) పెన్ను పట్టుకోవడంలో ఇబ్బంది | నిపుణులు / ఎముకల |
| | f) నడవడానికి కర్ర సహాయం తీసుకోవడం | నిపుణుల దగ్గరకు |
| | g) నడుస్తున్నప్పుడు తూలడం | పంపించాలి. |

నోట్స్

| | | |
|---|---|---|
| | h) శరీరంలో సమన్వయం లేకపోవడం<br>i) మూర్ఛరావడం<br>j) కీళ్ళనొప్పులు<br>k) శరీరంలోని ఏదైనా అవయవాన్ని తొలగించుట. | |
| సంజ్ఞానాత్మక వైకల్యం (మానసిక వైకల్యం) | a) 12-15 నెలల వయస్సు వచ్చినా సొంతంగా కూర్చోలేకపోవడం<br>b) 2 1/2సం॥ తర్వాత కూడా నడవలేకపోవడం<br>c) 2 1/2సం॥ తర్వాత కూడా మాట్లాడలేకపోవడం<br>d) 6 సం॥ల వయస్సు వచ్చినా<br>- సొంతంగా తినలేకపోవడం<br>- బట్టలు వేసుకోలేకపోవడం<br>- కాలకృత్యాలు తీర్చుకోలేకపోవడం<br>e) పెన్సిల్ పట్టుకోవడంలో సమస్యలు, కత్తెర వాడడంలో ఇబ్బందులు<br>f) తోటివారితో కలిసి బంతి ఆట ఆడలేకపోవడం, గిల్లిదండ ఆడలేకపోవడం.<br>g) తోటివారితో ఆడేటప్పుడు పెంకితనం చూపడం<br>h) మాట్లాడుతున్నప్పుడు వినడంలో, ప్రసంగాలను వినడంలో ఏకాగ్రత చూపలేకపోవడం<br>i) చిన్న చిన్న విషయాలను జ్ఞాపకం ఉంచుకోవడానికి కూడా చాలాసార్లు చెప్పాల్సిరావడం.<br>j) కనీసం 5 పండ్లు, కూరగాయలు మరియు చెట్ల పేర్లు చెప్పలేకపోవడం<br>k) వారంలోని రోజుల పేర్లు చెప్పలేకపోవడం<br>l) ఇతర పిల్లలతో పోల్చినప్పుడు తమ అవసరాలను సరియైన విధంగా వ్యక్తపరచడంలో సమస్యలు | ఒకే వయస్సు కలిగి ఒకే తరగతి చదువుతున్నా తమతోటి వారితో పోల్చినప్పుడు ఏవైనా 4 లక్షణాలు కన్పిస్తే వారిని సైకాలజిస్టు దగ్గరకు గాని మానసిక వైకల్యంగల పిల్లల విద్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుడి దగ్గరకు పంపించి అంచనా వేసి నిర్ధారించాలి. |

నోట్స్

| | | |
|---|---|---|
| | m) కొంత సమయం తర్వాత కూడా పనులలో ఏకాగ్రత చూపలేకపోవడం<br>n) సంబంధం లేని శాబ్దిక ప్రతిస్పందనలు<br>o) కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఇబ్బంది<br>p) తరగతిలో బోధించే పాఠాలను అర్థం చేసుకోవడంలో వెనుకుబాటు<br>q) భావనలు ఏర్పరచుకోవడంలో ఇబ్బందులు<br>r) ఇతర పిల్లలతో పోల్చినపుడు ఆరోగ్యంగా లేకపోవడం<br>s) తోటివారితో పోల్చినప్పుడు నేర్చుకోవడం, అభ్యాసాలు చేయడంలో వెనుకబాటు<br>t) ఏ పనినైనా పూర్తిచేయడంలో ఎక్కువ సమయం తీసుకోవడం<br>u) విద్యా సంబంధ అంశాలలో వెనుకబాటు<br>v) అవసరానికి మించి అభ్యసన సామగ్రిపై మరియు దృశ్య ఆధారాల (Visual clues)పై ఆధారపడడం. | |
| అభ్యసన వైకల్యాలు | a) లెక్కపెట్టడంలో ఇబ్బంది<br>b) ఏకాగ్రతలోపం, తొందరగా ఇంటి పరిసరాలు మరియు పాఠశాల పరిసరాలను చూస్తూ పరధ్యానంలోకి వెళ్ళడం<br>c) తరగతి గదిలో మౌనంగా కూర్చోవడంలో ఇబ్బంది<br>d) చెప్పిన పదాలు సరిగా రాయలేకపోవడం<br>e) పదాలకు అవసరంలేని అక్షరాలను కలిపి రాయడం School కి బదులు I School అని రాయడం.<br>f) కుడి ఎడమ మధ్య ఎప్పుడూ కంగారుపడటం<br>g) శాబ్దిక సూచనలను గుర్తుంచుకోవడంలో సమస్యలు<br>h) జ్ఞప్తికి తెచ్చుకోవడంలో సమస్యలు<br>i) తగినంత విశ్రాంతి లేక, పనులను సకాలంలో పూర్తి చేయలేకపోవడం | ఇక్కడ తెల్పిన వాటిలో మూడు నుంచి ఐదు లక్షణాలు కన్పిస్తే వారిని పిల్లల నిపుణుడు సైకాలజిస్టు వద్దకు గాని ప్రత్యేకంగా శిక్షణ పొందిన వారి దగ్గరకు తీసుకెళ్ళి అంచనా వేసి నిర్ధారించాలి. అయితే అభ్యసన వైకల్యం గల |

| | | |
|---|---|---|
| | j) తరచుగా అక్షరాలను, పదాలను వెనుకకు చదవడం ఒకదానికి బదులుగా ఒకటి చదవడం.<br>ఉదా : b ని d గా, saw ని was గా చదవడం | పిల్లలు రాయడంలో కంటే శాబ్దిక నైపుణ్యాలలో మెరుగ్గా ఉంటారు. అందుకే వారిని జాగ్రత్తగా పరీక్షించాలి. |
| | k) తరచుగా అంకెలను ఒకదానికి బదులు ఇంకొకటి లేదా వెనుకకు చదవడం<br>ఉదా: 13 ని 31గా 6 ని 9 గా | |
| | l) చదువుతున్నప్పుడు విపరీతంగా తప్పులు చదవడం, పదాలను వదిలివేయడం, మళ్ళీ మళ్ళీ చదవడం, లేని పదాలను చేర్చడం, ప్రత్యామ్నాయ పదాలను చేర్చడం, చదువుతున్న లైన్లను మరిచిపోవడం. | |
| | m) గణిత సంబంధ క్యాలిక్యులేషన్స్‌లో వెనకబాటు | |
| | n) చూపు మామూలుగా వున్నప్పుడు కూడా పుస్తకంలో నుంచి, నల్లబల్లపై వాటిని చూసి రాయడంలో సమస్యలు | |
| | o) పదాలను, అక్షరాలను మరీ దగ్గరగా, మరీ దూరంగా రాయడం. | |
| | p) అర్థం చేసుకోవడంలో సంతృప్తికర స్థాయిలో వున్నట్లు అన్పించినప్పటికీ సంబంధిత ప్రశ్నలకు జవాబులు రాయలేకపోవడం. | |

## 8.3.2 మదింపు (Assessment)

పిల్లలలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలను ముందస్తుగా గుర్తించాలి. ఇలా గుర్తించడం వల్ల వారి అవసరాల గురించి తెలుస్తుంది. దాని ప్రకారం ఎలాంటి సహాయ కార్యక్రమాలను చేపట్టాలనే విషయం అవగతం అవుతుంది. చిన్న వయస్సులోనే గుర్తించి, తగిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటే వారు పాఠశాలలో అందరితో కలిసిపోతారు. అలానే చదువులో కూడా వారి ప్రదర్శన మెరుగుపడుతుంది. ఇందుకోసం పిల్లల వ్యక్తిగత అవసరాలు తెలుస్తాయి. కొంతమంది కొన్ని సమయాలలోనే అభ్యసనలో ఇబ్బందులను ఎదుర్కొంటుంటారు. అలాంటి వారికి స్వల్పకాలిక సహాయం అందించటం వల్ల వారు తమ సమస్య నుండి బయటపడే అవకాశం ఉంది. ఏదిఏమైనప్పటికీ కొన్ని ప్రత్యేక అవసరాలు జీవితాంతం వుంటాయి. వాటిని సరి చేయలేము కానీ సహాయం అందించగలం.

మనం అందించే మద్దతు కార్యక్రమాలు ద్వారా గాని, పరిస్థితులను మార్చటం ద్వారా గాని పిల్లల అవసరాలలో మార్పు కన్పిస్తుంది. ఇవేకాకుండా అనేక ఇతర పరిస్థితులు లేదా కారకాల వల్ల పిల్లవాడి విద్యావసరాలు ప్రభావితం అవుతుంటాయి. పిల్లల విద్యా సంబంధిత అవసరాల గురించి పాఠశాల ఉపాధ్యాయులందరూ క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పరుచుకుని పిల్లల అభ్యసనను ప్రభావితం చేస్తున్న ఇతర కారకాలను గుర్తించి వాటిని గురించి చర్చించుకోవాలి. తర్వాత పరిస్థితులకనుగుణంగా విద్యార్థికి అందిస్తున్న విద్యా కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాలి.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను తల్లిదండ్రుల అనుమతి తీసుకున్న తర్వాత నిపుణుల దగ్గరకు లేదా ఆయా రంగాలలో శిక్షణ పొందిన వ్యక్తుల దగ్గరకు తీసుకువెళ్ళాలి. అక్కడ వారిని మదింపు చేయడం జరుగుతుంది. నిపుణుల మదింపు ప్రకారం వారికి అంచనా ప్రణాళిక అభివృద్ధి చేస్తారు. ఇలా మదింపు చేస్తున్నప్పుడు తల్లిదండ్రులను కూడా వివిధ దశలలో మదింపులో భాగస్వాములను చేయాలి.

## మదింపు చేసే విధానం

మదింపులో భాగంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకునే ప్రయత్నం జరుగుతుంది.

1. పిల్లవాడు అంటే ఎవరు? ఇందులో పిల్లవాని ఇష్టాల గురించి, ఇష్టంలేని వాటిగురించి, ఆసక్తుల గురించి, నైపుణ్యాలు మరియు వారి బలాల గురించి ప్రశ్నలు అడుగుతారు.
2. పిల్లల ప్రత్యేక అవసరాలు ఏమిటి? ఎందుకు పిల్లలకు ప్రత్యేక విద్య అందిస్తున్నారు?
3. పిల్లవాడి కుటుంబం ఎవరు? అతనికి మద్దతు యిస్తున్నవారెవరు? ఇందులో ఆశలు, కళలు, అవసరాలు మరియు ఆందోళనలు ఏమిటి అనేది తెలుసుకుంటారు.
4. విద్యార్థులు రోజూ చేసే పనులేమిటి మరియు వారి అలవాట్లేమిటి?
5. రోజువారీ నిత్యకృత్యాలు మరియు కృత్యాలు ఒక సమయంలో ఒకటే చేయాలి

## పిల్లవాడు ఇంకా అభివృద్ధి చెందాలంటే ఏం సహాయం కావాలో చూద్దాం

- మాట్లాడటం మరియు సంభాషించడం
- కదలడం మరియు చుట్టూ తిరగడం
- ఆటలు ఆడటం మరియు సాంఘికీకరణ
- ఎంచుకోవడం మరియు నియంత్రణ కలిగి వుండడం
- స్నేహితులతో కలిసి పాల్గొనడం
- స్వాతంత్ర్యం పెరుగుతుంది
- ఇతరులకు సహాయం చేయటం

నోట్స్

6. సహాయ సాంకేతికత (Assistive Technology) ను అభివృద్ధి చేయుటకు IEP ఏ లక్ష్యాల మీద దృష్టి సారించాలి.

- భాష మరియు సమాచారం
- ఆటలు మరియు సాంఘీకీకరణ
- పోషణ
- చలన శక్తి మరియు ఎక్కడ ఉంచాలనే విషయం
- సన్నద్ధత నైపుణ్యాలు
- రోజువారీ కృత్యాలు
- ప్రవర్తన
- స్నేహితులు

పిల్లల అవసరాలు చాలా రకాలుగా వుంటాయి. ప్రతి ఒక్కరు అన్ని రకాల అవసరాలకు సంబంధించిన అంశాలలో నిష్ణాతులుగా వుండరు. కాబట్టి వారి అవసరాల ఆధారంగా పిల్లవాడిని మదింపు చేయడంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు, చదవడాన్ని పరీక్షించే వైద్యులు (Reading Clinician), భాష భాషణ వైద్యుడు (Speach, Language Pathalogist), సైకాలజిస్టు, ఆక్యుపేషనల్ థెరపిస్టు మరియు ఇతర నిపుణులను భాగస్వాములుగా చేయండి. ఒక్కో వృత్తి నిపుణుడు పిల్లవానిలో ఒక్కో అభివృద్ధి అంశాన్ని అంచనా వేయడానికి నిర్దేశించబడతారు. ఉదా : సైకాలజిస్ట్ పిల్లవాడి సంజ్ఞానాత్మక సామర్థ్యాన్ని అంచనావేస్తాడు. అలాగే ఒక తరగతి ఉపాధ్యాయుడు పిల్లవాడి అభ్యసన నైపుణ్యాలను అంచనా వేస్తాడు.

ఉపాధ్యాయులు పిల్లలలోని వైఫల్యాలను మదింపుచేయడానికి ప్రశ్నావళిని ఉపయోగించాల్సి వుంటుంది. దానిని పుస్తకం చివర వున్న Appendix లో ఇవ్వడం జరిగింది.

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సంబంధించిన మదింపు చేయడానికి పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయి అంచనా ప్రణాళిక చేసిన తర్వాత తల్లిదండ్రులను పిలిపించి మదింపు ఫలితాలను వారితో చెప్పి చర్చించాలి. ఈ చర్చా కార్యక్రమంలో అంచనా వేయడంలో పాల్గొన్న నిపుణులందరూ ఉండేలా చూడాలి. అందరూ కలిసి నిర్ణయం తీసుకునే ముందు తల్లిదండ్రుల అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. తర్వాత పూర్తిగా రాయబడిన పత్రాలను అందరికి అందించాలి.

### 8.3.3 ముందస్తు ప్రమేయ కార్యక్రమాలు (Early Interventions)

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తమ అవసరాలకు కావాల్సిన సహాయాన్ని ముందుగా అందించగలిగే వాటిని ప్రమేయ కార్యక్రమాలు అంటారు. ప్రమేయ కార్యక్రమాలు అందించడం వల్ల పిల్లలపై వైకల్యం ప్రభావాన్ని సాధ్యమైనంత స్థాయిలో తగ్గించడం జరుగుతుంది. ముందస్తుగా

అందించే సేవలను భాషణకు సంబంధించిన శారీరక సంబంధమైనవి ఔద్యోగిక థెరపీ లాంటివి ఇంటి దగ్గరగానీ, కార్యాలయంలోగాని అందించడం జరుగుతుంది. ప్రమేయ కార్యక్రమాలు లేదా చర్యలను అందించడం వల్ల అభివృద్ధిలో ఆలస్యం జరగడాన్ని నిరోధించి పిల్లవాడి భవిష్యత్ చికిత్స అవసరాన్ని పూర్తిగా లేకుండా చేయాలనేది ఇందులో ముఖ్య ఉద్దేశం. ఇంకా పిల్లలకు పాఠశాల వయస్సు వచ్చినప్పటికీ వారికి చికిత్స అవసరం వున్నట్లైతే అలాంటి పిల్లల ప్రత్యేక అవసరాలను తీర్చడానికి ప్రత్యేక పాఠశాలలు అందుబాటులో వున్నాయి.

ఇలాంటి ప్రత్యేక పాఠశాలలలో పిల్లలకు అవసరమైన చికిత్సలను వారి రోజువారీ పాఠ్యప్రణాళికలో భాగంగానే అందించడం జరుగుతుంది.

**ప్రమేయ కార్యక్రమాలు ఎందుకు చేపట్టాలి?**

ప్రత్యేక అవసరాల పిల్లలకు సంబంధించి సాధ్యమైనంత తొందరగా ప్రమేయ చర్యలు తీసుకోవడానికి ముఖ్యంగా మూడు కారణాలున్నాయి.

పిల్లవాడు అభివృద్ధి చెందుటకు ఉపయోగపడతాయి. ముందస్తు చర్యల వల్ల పిల్లవాడికే కాకుండా అతని కుటుంబానికి కూడా కావాల్సిన మద్దతు అందించబడుతుంది. చివరగా పిల్లవాడు సమాజంలో జరిగే అన్ని కృత్యాలలో భాగస్వామి కావడానికి అవసరమైన సామర్థ్యాలను అభివృద్ధి చేయుటకు ఉపయోగపడుతుంది.

- ప్రమేయ చర్యలలో భాగంగా క్రింద తెల్పబడిన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.
- ముందస్తు చర్యలకు సంబంధించిన ప్రణాళిక తయారీ.
- తల్లిదండ్రులతో సంప్రదింపులు మరియు భాగస్వామ్యం.
- బోధనకు తగిన మాధ్యమాలను సృష్టించడం లేక సేకరించడం.
- పిల్లలకు కావాల్సిన సామగ్రిని తయారుచేయడం లేదా మార్కెట్ నుండి సేకరించుట.
- అదేవిధంగా స్థానికంగా లభించే వాటిని కూడా సేకరించి ఉపయోగించుకోవాలి.
- ఇతర సందర్భానికి తగిన సహాయ పరికరాలను అందుబాటులో ఉంచడం. (ఉదా : Switch toys)
- విద్యార్థి అభ్యసన ఫలితాలను మూల్యాంకనం చేయడం.
- ఇంకా పై స్థాయి సాంకేతిక సహాయం కోసం ప్రతిపాదించడం. (Assistive Technology)

ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రతిపాదించే ప్రమేయ కార్యక్రమాలలో కుటుంబంలో నిర్వహించే, పాఠశాలలో నిర్వహించే ప్రమేయ కార్యక్రమాలను రెండింటిని సమన్వయం చేసినప్పుడు మాత్రమే పిల్లల ప్రవర్తనలో సానుకూల మార్పులు రాబట్టడం జరుగుతుంది. ఈ సానుకూల మార్పులు పిల్లలు పాఠశాల కార్యక్రమాలలో విజయం సాధించుటకు తోడ్పడతాయి.

నోట్స్

## 8.4 వైకల్య చట్టం మరియు విధానాలు

వైకల్యం కలిగిన వ్యక్తుల చట్టం 1995 ను గత కొన్ని సం॥లుగా అమలు చేస్తుండటం వల్ల అనేక అనుభవాలను గడించడం జరిగింది. అదేవిధంగా వైకల్యాలకు సంబంధించిన పరిశోధనల ఫలితంగా అనేక నూతన అంశాలు. ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చాయి. అలానే ఐరాసవారు నిర్వహించిన వైకల్యం కలిగిన వ్యక్తుల హక్కుల సదస్సులో అనేక తీర్మానాలు చేయటం జరిగింది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వైకల్యం కలిగిన వ్యక్తుల చట్టం 1995 స్థానంలో ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది.

### ప్రస్తుత చట్టాలు - విధానాలు

వైకల్యం గల వ్యక్తుల మానవహక్కులు ఏమిటి?

సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి మానవ హక్కులున్నాయి. అవి ముఖ్యంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, పౌర మరియు సాంస్కృతిక హక్కులు కలవు.

### మనకు గల హక్కులు ఉదా:

- ఎలాంటి వివక్ష చూపకుండా చట్టం ముందు అందరూ సమానమే.
- స్వేచ్ఛహక్కు, జీవించే హక్కు, భద్రతా హక్కు
- చట్టం ముందు అందరూ సమానమే. న్యాయం పొందడంలో అందరూ సమానం.
- పీడనాన్ని నిరోధించే హక్కు
- హింస దుర్వినియోగం మరియు దోచుకోబడడం లాంటి వాటి నుంచి స్వేచ్ఛపొందే హక్కు.
- శారీరక, మానసిక సమగ్రతకు సంబంధించి గౌరవం పొందే హక్కు.
- సంచరించే హక్కు మరియు జాతీయత హక్కు
- సమాజంలో నివసించే హక్కు
- అభిప్రాయాన్ని వ్యక్తపరచగలిగే హక్కు
- వ్యక్తి ఏకాంతాన్ని గౌరవించే హక్కు
- కుటుంబంతో కలిసి జీవించే హక్కు
- విద్యాహక్కు
- ఆరోగ్యాన్ని కాపాడుకునే హక్కు
- పని హక్కు

- మంచి జీవన ప్రమాణాలతో జీవించే హక్కు
- రాజకీయాలలో, ప్రజా జీవితంలో పాల్గొనే హక్కు
- సాంస్కృతిక అంశాలలో పాల్గొనే హక్కు

తమ హక్కులను అనుభవించే వైకల్యం గల వ్యక్తులపట్ల ఎలాంటి వివక్షను చూపకూడదు. వారికి వివక్ష నుంచి విముక్తి పొందే హక్కు గలదు. వైకల్యం ఆధారంగా ఎలాంటి వివక్షను చూపకూడదు. అలాగే పుట్టుక, లింగ, వర్గం, జాతి, ప్రాంతం, భాష, మతం, రాజకీయ అభిప్రాయాలు. జాతిమత, సామాజికంగా, ఆస్తి మరియు స్థాయిల ఆధారంగా వారి పట్ల ఏ విధమైన వివక్షత చూపకూడదు.

### 8.4.1 వైకల్యం కలిగిన వ్యక్తుల హక్కుల ఒడంబడిక (Convention on the Rights of persons with disabilities)

వైకల్యం కలిగిన వ్యక్తుల హక్కుల సదస్సు అనేది వైకల్యంగల వ్యక్తులకు ఉండాల్సిన హక్కులను గుర్తించి, వాటిని ప్రోత్సహించడం, కాపాడడంలో మరియు వాటికి హామీనివ్వడంలో వివిధ దేశాలకు వున్న అభ్యంతరాలను గురించి చర్చించి నిర్ణయించబడిన ఒక అంతర్జాతీయ ఒడంబడిక. ఈ ఒడంబడిక హక్కుల కోసం రెండు యంత్రాంగాలను ఏర్పరచడం జరిగింది. అవి

1. వైకల్యం గల వ్యక్తుల హక్కుల కమిటీ – ఇది ఈ ఒడంబడికలో చేయబడిన తీర్మానాలు ఏ విధంగా అమలు చేయబడుతున్నాయో పరిశీలిస్తుంది. అదేవిధంగా
2. వివిధ దేశాలు సభ్యులుగా వుండే కమిటీ – దీనిద్వారా హక్కులను అమలు చేయడంలో వున్న సమస్యలను గురించి చర్చిస్తుంది.

కన్వెన్షన్ ఆఫ్ స్టేట్స్ వివిధ పౌర సమాజాలతో, జాతీయ మానవ హక్కుల సంఘాలతో, వివిధ ప్రభుత్వ సంస్థలతో నిరంతర సంప్రదింపులు జరుపుతుంది. ఈ ఒడంబడికను 13 డిసెంబరు, 2006 నాడు ఐక్యరాజ్యసమితి సాధారణసభ ఆమోదించడం జరిగింది. అలాగే దానిపై సంతకాల స్వీకరణ 30 మార్చి, 2007 నాడు ఆహ్వానించడం జరిగింది. ఈ ఒడంబడికను ధృవీకరించిన దేశాలు ఇందులో చెప్పబడిన తీర్మానాలను చట్టపరంగా పాటించి, అమలు చేస్తామని అంగీకరించడం జరిగింది. మిగతా దేశాలకు ఈ ఒడంబడిక కొన్ని అంతర్జాతీయ ప్రమాణాలను ఏర్పరచటం జరిగింది. వీటి ఆధారంగా ఆయా దేశాలలో పరిస్థితిని అంచనా వేయడం జరుగుతుంది.

ప్రస్తుతం అమలులో వున్న చట్టం సవరణ దశలో వుంది. కాబట్టి ఈ అధ్యాయంలో సవరణకు ముందు ఉన్న చట్టాన్ని గురించి వివరాలు యివ్వడం జరిగింది.

దక్షిణాసియాలోని చాలా దేశాలలో "వైకల్యం" అనే అంశం రాష్ట్ర జాబితాలో వున్నది. కాబట్టి ఐక్యరాజ్య సమితి ఒడంబడిక (UNCRPD) లోని తీర్మానాలను స్థానిక భాషలలోకి తర్జుమా చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే ఏ విధంగా అంటే భారతదేశ రాజ్యాంగం ప్రకారం విషయాలను

నోట్స్

మూడు జాబితాలుగా విభజించారు. అవి కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితా. కేంద్రజాబితాలోని అంశాలైన రక్షణ, విదేశీవ్యవహారాల వంటి వాటి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అలాగే విద్య, ఆరోగ్యం లాంటి అంశాలు ఉమ్మడి జాబితాలో వున్నాయి. "వైకల్యం" అనే అంశం రాష్ట్ర జాబితాలో వుంది. కాబట్టి UNCRPD తీర్మానాలను అమలు చేయాల్సిన ప్రధాన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే, అదేవిధంగా క్రింది స్థాయిలో పంచాయితీరాజ్ సంస్థలు, లేదా స్థానిక సంస్థలు వీటి బాధ్యత చేపట్టాలి. వైకల్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించే బాధ్యత కూడా ఈ సంస్థలదే.

భారతదేశంలో అమలులో వున్న వైకల్య చట్టంలో పైన పేర్కొనబడిన అంశాలన్నింటిని పొందుపరచడం జరిగింది. ఇది విధానాలు, ప్రణాళికలు, శాసనాలను మొత్తం అన్నింటిని ఒకేదానిలో పొందుపరచబడిన ఒక పత్రం.

### 8.4.2 వైకల్యం గల వ్యక్తుల హక్కుల చట్టం - 1995

వైకల్యానికి చెందిన వివిధ పదాలకు చట్టంలో పేర్కొనబడిన నిర్వచనాలను ఇక్కడ ఇవ్వడం జరిగింది.

- అంధత్వం - అసలు చూపులేకపోవడం
- చూపు మందగింపు (Low vision) - తగిన పరికరాల సహాయంతో వ్యక్తులు తమ పనులను చేసుకోగలగడం.
- నయంకాగల కుష్టు వ్యాధి (Leprosy - cured) - చికిత్స ద్వారా నయం చేయబడుతుంది. కాని చేతులు, లేదా కాళ్ళు స్పర్శ కోల్పోవడం పూర్తిగా స్పర్శ కోల్పోవడం, కన్ను మరియు కన్నుగుడ్డు అసంపూర్ణ పక్షవాతం (Paralysis)కి గురికావడం జరుగుతుంది.
- శ్రవణలోపం - 60 లేదా అంతకంటే సంభాషణ స్థాయిలో గల శబ్దాలను వినలేకపోవడం.
- చలన సంబంధ వైకల్యం - ఎముకలు కీళ్ళు మరియు కండరాలలో సమస్యల వలన అవయవాల కదలికలలో ఇబ్బందులు ఎదుర్కోవడం లేదా ఏదైనా మస్తిష్క పక్షవాతం (Cerebralpalsy)
- మానసిక అనారోగ్యం - మానసిక వైకల్యం (Mental Retardation)గాని ఏదైనా మానసిక సమస్యలు.
- మానసిక వైకల్యం (Mental retardation) : పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందనటువంటి మెదడు వల్ల వ్యక్తిలో ఏర్పడే పరిస్థితి.

ఎవరైనా వైకల్యం గల వ్యక్తులుగా ధృవీకరించబడాలంటే వారు సంబంధిత మెడికల్ బోర్డు నుండి 40% కంటే తక్కువ కాని వైకల్యంతో బాధపడుతున్నారని ధృవీకరణ పత్రం తీసుకురావాల్సి వుంటుంది.

## వైకల్యాల నివారణ మరియు ముందస్తు గుర్తింపు (Prevention and Early Detection of Disabilities)

వైకల్యాల బారి నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వాలు మరియు స్థానిక అధికార యంత్రాంగాలకుంటుంది. అయితే వాటికి కూడా పరిమితులుంటాయి. అయినా వీటి అభివృద్ధి, ఆర్థిక వెసులుబాటు దృష్టిలో ఉంచుకొని వైకాల్యల నివారణకు తగిన చర్యలను మాత్రం తప్పకుండా తీసుకోవాల్సి వుంటుంది.

### తీసుకోవాల్సిన చర్యలు

a) వైకల్యాలు రావడానికి గల కారణాల గురించి సర్వే, విచారణలు మరియు పరిశోధనలను చేపట్టడం.

b) వైకల్యాల నివారణకు తోడ్పడే వివిధ పద్ధతులను ప్రోత్సహించడం.

c) వైకల్యం వచ్చే అవకాశం వున్న పిల్లలను గుర్తించుటకు సంవత్సరానికి ఒక్కసారి పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలి.

d) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడం.

e) వివిధ రకాల వ్యాధుల గురించి, వ్యాధి కారకాల గురించి అవగాహన ర్యాలీలను నిర్వహించాలి. అలాగే వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అందరికీ పారిశుద్ధ్య, ఆరోగ్య సంరక్షణలను గురించి అవగాహన కల్పించాలి.

f) ప్రసవ పూర్వ, ప్రసవ సమయం, మరియు ప్రసవానంతర కాలంలో తల్లీబిడ్డల పట్ల జాగ్రత్త వహించడం.

g) పూర్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామస్థాయి కార్యకర్తలు, మరియు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలి.

h) టి.వి., రేడియో, మరియు యితర భారీ ప్రసార మాధ్యమాల ద్వారా వైకల్యం ఏర్పడటానికి గల కారణాలు మరియు తీసుకోవాల్సిన నివారణా చర్యలను గురించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి పెద్ద పెద్ద సమూహాల ప్రజలలో అవగాహన కల్పించాలి.

### విద్య

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక యంత్రాంగాలు వైకల్యం కలిగిన ప్రతి పిల్లవాడికి ఉచితంగా చాలినంత విద్యను, 18సం॥ వయస్సు వరకు చదువుకోవటానికి అవకాశాలను కల్పించడానికి హామీని ఇస్తున్నాయి.

నోట్స్

### ఉపాధి

వైకల్యం గల పిల్లలకు ఉద్యోగాలలో కొన్ని పోస్టులను రిజర్వు చేయడం కోసం గుర్తించాలి. వైకల్యం గల పిల్లలకు 3 శాతానికి మించకుండా రిజర్వేషన్ కల్పిస్తున్నారు. ఇందులో అంధత్వం లేదా చూపు మందగింపు, శ్రవణలోపం మరియు చలనసంబంధ వైకల్యం లేదా మస్తిష్క పక్షవాతం మూడింటికి ఒక్కో శాతాన్ని రిజర్వుచేయడం జరిగింది.

### నిర్ణయాత్మక చర్య (Affirmative Action)

వైకల్యం గల వ్యక్తులకు ప్రభుత్వం వివిధ పరికరాలు మరియు గృహోపకరణాలను అందించాలి. ఇళ్ళ నిర్మాణం, వ్యాపారం, ప్రత్యేక వినోద కేంద్రాలు, ప్రత్యేక ఉపాధిశాలలు, పరిశోధన కేంద్రాలు మరియు పరిశ్రమల స్థాపన కొరకు వైకల్యం గల వ్యక్తులకు సబ్సిడీ ధరలకు స్థలాలను అందించాలి.

### వివక్ష లేకుండా చేయడం

వైకల్యం గల వ్యక్తులు రవాణా సౌకర్యాలను సులభంగా ఉపయోగించుకోవటానికి కావాల్సిన చర్యలను ప్రభుత్వ రవాణా వ్యవస్థలో తీసుకోవాల్సిన అవసరం వుంది. దీనివల్ల వైకల్యంతో బాధపడేవారు సులభంగా లోపలికి ఎక్కడానికి, వీల్‌చైర్‌లలో వుండే వ్యక్తులు కూడా రవాణా సౌకర్యాలను ఉపయోగించుకునేలా చేయవచ్చు.

ప్రభుత్వాలు మరియు స్థానిక యంత్రాంగాలు వారి ఆర్థిక వెసులుబాటు ప్రకారం వైకల్యం గల పిల్లల కోసం తగిన చర్యలను తీసుకోవాల్సి వుంటుంది. అందులోకొన్ని

- రోడ్డు దాటే దగ్గర వీల్‌చైర్ వెళ్ళగలిగేలా నిర్మాణాలు చేయాలి.
- అంధులు రోడ్డు దాటుటకు వీలుగా జీబ్రాక్రాసింగ్ గీతలను రోడ్డు మీద ఉబ్బెత్తుగా వేయించాలి.
- హెచ్చరిక సూచికలను అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలి.
- మరుగుదొడ్లు, భవనాల దగ్గర వైకల్యం గలవారు చక్రాలబండిలో వెళ్ళుటకు వీలుగా ర్యాంపులు మరియు ఇతర నిర్మాణాలను ఏర్పాటుచేయాలి. ఉద్యోగంలో వుండగా వైకల్యం వస్తే, వైకల్యం కారణంగా ఉద్యోగంలో నుంచి ఏ యజమాని తీసివేయకూడదు.

### పరిశోధన మరియు మానవ వనరుల అభివృద్ధి

వైకల్యాలు రాకుండా నివారించుటకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. అందుకై కావాల్సిన పరిశోధనలను ప్రోత్సహిస్తూ వాటికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని కూడా అందించాలి. ఇలాంటి చర్యలవల్ల వైకల్యాన్ని నిరోధించడంతోపాటు వారికి పునరావాసం కల్పించుట, సహాయ పరికరాలను అభివృద్ధి చేయుటకు అవకాశం దొరుకుతుంది. వైకల్యం గల వారికి తగిన ఉద్యోగాలను గుర్తించాలి. కార్యాలయంలో, ఫ్యాక్టరీలలో వైకల్యం గలవారికి తగిన విధంగా భవన నిర్మాణాలలో మార్పులు చేయాలి.

### తీవ్రమైన వైకల్యం గల వ్యక్తుల కోసం సంస్థల ఏర్పాటు

వైకల్య స్థాయి 80% గాని, అంతకంటే ఎక్కువగానీ లేదా బహుళవైకల్యం గాని కలిగిన వారు తీవ్రమైన వైకల్యాలు గల వ్యక్తులుగా గుర్తించబడతారు. తీవ్రమైన వైకల్యం కలిగిన వారికి ప్రభుత్వాలు అవసరమైన సంస్థలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా వాటిని సరైన పద్ధతిలో నిర్వహించాలి. అలానే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కూడా ప్రభుత్వ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని సంస్థలు ఏర్పాటు చేస్తారు. అలాంటి వారికి తీవ్రమైన వైకల్యాలు గలవారికి సహాయం చేయడానికి అనుగుణమైనవి అని ప్రభుత్వం గుర్తింపు నివ్వాలి.

### వైకల్యం గల వ్యక్తుల కోసం ముఖ్య అధికారి మరియు ఇతర అధికారుల నియామకం

వైకల్యం గల వ్యక్తులు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయుటకు కేంద్ర ప్రభుత్వంచే ఒక ముఖ్య కమీషనరు నియమించబడతారు. వైకల్యం గల వ్యక్తుల కోసం కేటాయించబడ్డ నిధుల వినియోగం మరియు ఇతర కార్యక్రమాలను కమీషనర్లు పర్యవేక్షణ చేస్తుంటారు. వివిధ కమీషనర్లు చేసే పనిని ముఖ్య కమీషనర్ సమన్వయం చేస్తుంటారు. వైకల్యం గల వ్యక్తుల హక్కులను మరియు కల్పించబడిన సౌకర్యాలను కాపాడతానని కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీని సరిగా అమలుచేస్తూ, వైకల్యం గల వ్యక్తుల చట్టం యొక్క అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వానికి సంవత్సరిక నివేదికను సమర్పిస్తారు.

## 8.4.3 వైకల్యం గల వ్యక్తుల హక్కుల బిల్లు - 2011

2011లో ప్రతిపాదించబడిన వైకల్యం గల వ్యక్తుల హక్కుల బిల్లు వైకల్యం గల వ్యక్తుల సమానత్వాన్ని గుర్తిస్తుంది. ఈ బిల్లును నల్సార్ న్యాయ యూనివర్శిటీలోని సెంటర్ ఫర్ డిజెబిలిటి స్టడీస్ వారు రూపొందించారు. 1995లో చేయబడిన వైకల్యం గల వ్యక్తుల చట్టం వ్యక్తులలో గల లోపం ఆధారంగా వైకల్యానికి విస్తృతమైన నిర్వచనాన్ని ఇవ్వటం జరిగింది. దీని వల్ల వైకల్యం గల వ్యక్తుల గురించి పూర్తిగా చట్టంలో వివరించటం జరగలేదు. అలాగే వారికి ఇవ్వబడిన హక్కులను, ఇతర సౌకర్యాలను పొందడంలో నిరాకరించబడినారు.

### ప్రతిపాదించబడిన బిల్లులోని ముఖ్యాంశాలు

- వైకల్యం గల వ్యక్తులందరికి సమానత్వం, వివక్షత లేని సమాజాన్ని అందించుటకు వైకల్యం గల వ్యక్తుల బిల్లు, 2011 హామీనిస్తుంది.
- వైకల్యం గల వ్యక్తులందరు న్యాయం పొందటానికి గల హక్కును గుర్తిస్తుంది. ఎవరైనా న్యాయం పొందడంలో సమస్యలనెదుర్కొంటూ వుంటే వారికి తగిన సహాయం కూడా అందించబడుతుంది.
- బహుళ మరియు తీవ్రమైన వివక్షతను ఎదుర్కొంటున్న వైకల్యం గల మహిళలను గుర్తించడం జరుగుతుంది. వారికి న్యాయం జరిగే ఉద్దేశంతో అన్నిరకాల హక్కులు మరియు వివిధరకాల

ప్రమేయ కార్యక్రమాలలో లింగ సమానత్వాన్ని గురించి అవగాహన కల్పించే వివిధ అంశాలను బిల్లులో చేర్చడం జరిగింది.

- ప్రత్యేక వైకల్యం గల పిల్లలు ఎదుర్కొనే ప్రమాదాలను గుర్తించడం జరిగింది. వీరు సాధారణ పిల్లలతో పాటు సమానంగా సమాజంలో చూడబడేలా హామీ యివ్వబడింది.
- వైకల్యం కలిగిన వారిలో పెద్ద వయస్సు వారు, ఇంటికే పరిమితమైనవారు, వదిలివేయబడిన, కుటుంబం నుంచి వేరుగా ఆశ్రమాలలో వుంటున్నవారు మరియు అధిక మద్దతు అవసరమైన వారందరిని ప్రోత్సహించేలాంటి ప్రమేయ కార్యక్రమాలను తప్పనిసరిగా కల్పించాలి.
- జాతీయ మరియు రాష్ట్ర వైకల్య హక్కుల యంత్రాంగాలను ఏర్పాటుచేయాలి. ఈ యంత్రాంగాలు వైకల్యం గల వ్యక్తుల కోసం వైకల్య విధానాలను మరియు నియమాలను రూపొందించి వైకల్యం గల వ్యక్తులను క్రియాశీలక భాగస్వాములుగా చేయడం జరుగుతుంది.
- వైకల్యం గల వ్యక్తులకు ప్రతికూలంగా వున్న అన్ని నిర్మాణాత్మక అంశాలను రద్దుచేసి చట్టంలో పేర్కొన్న హక్కులను ప్రోత్సహించడం, కాపాడడం, అనుభవించుటకు కావాల్సిన అన్ని నిబంధనలను రూపొందించి పరిశీలించడం జరుగుతుంది.
- చట్టాన్ని అతిక్రమించిన వారిపై సివిల్, క్రిమనల్ కేసులు పెట్టడం జరుగుతుంది.

## 8.5 సారాంశం

ప్రేమ, జాగ్రత్త, పోషణ, తినిపించడం, దుస్తులు ధరించడం, చదువు మరియు ఇతర అనేక అవసరాలతో పసిపిల్లలు కుటుంబంలోకి ప్రవేశిస్తారు. ఇది మనందరికి తెలిసిన విషయమే, అయితే వైకల్యం గల పిల్లలు తమకు గల ప్రత్యేక శారీరక మరియు పెరుగుదలలో గల ఇబ్బందుల వల్ల వారికి తమ తోటివారికంటే అదనపు అవసరాలుంటాయి. పిల్లల ప్రత్యేక అవసరాలు తక్కువస్థాయి నుండి అతి తీవ్రస్థాయి వరకు కూడా వుంటాయి. అయితే చాలా వరకు వైద్యం, ప్రత్యేక కార్యక్రమాలు మరియు సేవల ద్వారా పిల్లల ప్రత్యేక అవసరాలను తీర్చగలం.

పిల్లవానికి గల చాలా అవసరాలను తీర్చడంలో ఉపాధ్యాయుడు చాలా ముఖ్యమైన కీలక పాత్ర పోషిస్తాడు. వైకల్యం గల వ్యక్తుల చట్టం -1995, మరియు UNCRPD హక్కులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు మరియు ఇతర సంబంధిత వ్యక్తులందరికీ వివరించవలసిన ముఖ్యమైన అంశాలు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో వ్యవహరించడంలో ఉపాధ్యాయులది అతి ముఖ్యమైన పాత్ర. ప్రతి వైకల్యం గురించి అర్థం చేసుకుని, పిల్లలను గుర్తించాలి. అలా గుర్తించబడిన పిల్లలను వారి వారి వైకల్యం ఆధారంగా వర్గీకరించాలి. ఆ తర్వాత వారిని పూర్తి స్థాయి నిర్ధారణ కోసం నిపుణుల దగ్గరకు పంపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే, పూర్తిస్థాయి నిర్ధారణ పూర్తైన తర్వాత వారికి తగినట్లు అవసరమైన చర్యలు తీసుకోవడంలో నిపుణులతో మరియు తల్లిదండ్రులతో కలిసి ఉమ్మడిగా కార్యక్రమాలను రూపొందించి అమలుచేయాలి.



నోట్స్

## 8.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

### మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1

1. దత్తత కోసం వేచియుండే పిల్లలు
2. 20/200
3. భాష
4. దృష్టిలోపం

### మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2

1. UNCRPD - ఐక్యరాజ్యసమితి వైకల్యం గల వ్యక్తుల హక్కుల ఒడంబడిక
2. PWD Act ` వైకల్యం గల వ్యక్తుల చట్టం
3. కేంద్ర జాబితా - రక్షణ
4. ఉమ్మడి జాబితా - ఆరోగ్యం
5. రాష్ట్ర జాబితా - వైకల్యం

## 8.7 సంప్రదింపు గ్రంథాలు


- RaoIndumathi; A Text book on Inclusive Education (2003), CBR Network, Bangalore
- RaoIndumathi ; ABC of CBR (2010), CBR Network, Bangalore
- http:// rehabcouncil.nic.in
- http:// trace.wise.edu
- http:// en.wikipedia.org


- Appendix 1

  The following questionnaires could be used by teacher for preliminary assessment

నోట్స్

## Form - 4

**6-14 సం॥ల మధ్య వయస్సు గలవారికి**

| గ్రామం పేరు | ఇంటిసంఖ్య | పిల్లల సంఖ్య |
|---|---|---|
| ఎ) పిల్లవాని పేరు | | |
| బి) వయస్సు | | |
| సి) తండ్రిపేరు | | |
| డి) తల్లిపేరు | | |

క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని (√) గుర్తుతో సూచించండి.

1. నిర్ధారించిన తేది కంటే ముందే ప్రసవం జరిగినదా ?   అవును   కాదు   తెలియదు
2. మాటలు రావడంలో ఏమైనా ఆలస్యం జరిగిందా ?   అవును   కాదు   తెలియదు
3. తోటివారితో పోల్చినపుడు క్రింత తెల్పిన అంశాలలో ఆలస్యం జరిగిందా
   - కూర్చోవడం   అవును   కాదు   తెలియదు
   - నిలబడడం
   - నడవడం
   - మాట్లాడడం
4. పిల్లవాడు సరిగా పరిగెత్తుతున్నాడా?   అవును   కాదు   తెలియదు
5. పిల్లవాడు మాటలకు బదులు సంజ్ఞలు ఉపయోగిస్తాడా?   అవును   కాదు   తెలియదు
6. చదవడంలో, రోజువారీ కార్యక్రమాల కోసం కండ్లను ఉపయోగించటంలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడా?   అవును   కాదు   తెలియదు
7. అతడు / ఆమె మాట్లాడుతున్నప్పుడు అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడా?   అవును   కాదు   తెలియదు
8. వినడంలో ఏమైనా ఇబ్బంది పడుతున్నాడా?   అవును   కాదు   తెలియదు
9. తన వయస్సు వారితో పోల్చినప్పుడు అభ్యసనలో, అవగాహన చేసుకోవటంలో, మరియు ఇతర కృత్యాలలో సమస్యలున్నాయా?   అవును   కాదు   తెలియదు
10. పిల్లవాడు, అందరితో బాగా కలిసిపోతాడా?   అవును   కాదు   తెలియదు
11. పిల్లవాడిలో ఏమైనా శారీరక వైకల్యం ఉందా?   అవును   కాదు   తెలియదు

12. మీ పిల్లవాడు మాట్లాడిన మాటలను అర్థం చేసుకోవడంలో ఇతరులు ఇబ్బంది పడుతున్నారా? అవును కాదు తెలియదు

13. పిల్లవాడు మాట్లాడిన మాటలను అర్థం చేసుకోవడంలో కుటుంబం, వెలుపలి వ్యక్తులకు ఏమైనా సమస్యలున్నాయా ? అవును కాదు తెలియదు

14. పిల్లవాడు మాట్లడగలడా అవును కాదు తెలియదు
(స్వయంగా నింపగలిగిన వారికోసం)

15. సమాచారం యివ్వటానికి వారు తిరస్కరించారా ? అవును కాదు తెలియదు

16. మీకు సమాచారం యివ్వడం వలన ఉపయోగం లేదని కుటుంబసభ్యులు భావించారా? అవును కాదు తెలియదు

## గుర్తుంచుకోండి

ఒక్క (√) మార్క్ వచ్చిన Form లో ఇచ్చిన మొత్తం అంచనా పత్రాలను పూర్తిగా నింపాలి.

పిల్లలోని లోపాన్ని గుర్తించుట కోసం సవివర పత్రం

## 6-14 సం॥ల వయస్సు పిల్లల కోసం

| ఊరుపేరు | ఇంటిసంఖ్య | పిల్లల సంఖ్య |
|---|---|---|

ఎ) పిల్లవాని పేరు

బి) వయస్సు

సి) తండ్రిపేరు

డి) తల్లిపేరు

సరియైన సమాధానంగా ఎదురుగా (√) గుర్తును పెట్టండి :

1. తోటివారితో పోల్చినపుడు మీ పిల్లవాడికి నడవడంలో ఇబ్బంది వుందా? అవును కాదు తెలియదు

2. సహాయం లేకుండా పిల్లవాడు కూర్చోగలడా ? అవును కాదు తెలియదు

3. స్నానం చేయడం, తినడం లాంటి ఇతర రోజువారీ కృత్యాలను సొంతంగా చేసుకోగలుగుతాడా? అవును కాదు తెలియదు

4. మాటలను మరియు సూచనలను పిల్లవాడు అర్థం చేసుకుంటాడా? అవును కాదు తెలియదు

| | | |
|---|---|---|
| 5. | చూడడంలో ఏమైనా ఇబ్బంది వుందా? | అవును కాదు తెలియదు |
| 6. | 10 అడుగుల దూరం నుంచి పిల్లవాడు వ్రేళ్ళను లెక్కించగలడా? | లెక్కించగలడు లేదు తెలియదు |
| 7. | 5 అడుగుల దూరం నుంచి పిల్లవాడు వ్రేళ్ళను లెకించగలడా ? | లెక్కించలేడు లేక్కించగలడు తెలియదు |
| 8. | ఎక్కాల పుస్తకం (Table's Book) ఆకారాలను పిల్లవాడు గుర్తించగలడా? | గుర్తిస్తాడు గుర్తించడు తెలియదు |
| 9. | వినడంలో ఏమైనా ఇబ్బంది వుందా? | అవును కాదు తెలియదు |
| 10. | తన పేరును 10 అడుగులు వెనుకవైపు నుండి పిలిచినపుడు స్పందించడంలో పిల్లవాడికి ఏమైనా ఇబ్బంది వుందా? | స్పందించగలడు స్పందించలేడు తెలియదు |
| 11. | తన పేరును 5 అడుగులు దూరంలో వెనుక నుండి పిలిచినప్పుడు పిల్లవాడు స్పందించగలడా? | స్పందించగలడు స్పందించలేడు తెలియదు |
| 12. | పిల్లవాడు స్పష్టంగా మాట్లాడగలడా? | అవును కాదు తెలియదు |
| 13. | పిల్లవాడి మాటలను అర్థం చేసుకోవడంలో ఎవరైనా ఇబ్బంది పడుతున్నారా? | అవును కాదు తెలియదు |
| 14. | పిల్లవానికి ఫిట్స్ వున్నాయా?<br>అవును అయితే<br>ఎపుడైనా ఫిట్స్ వచ్చాయా. | అవును కాదు తెలియదు |
| | a) రోజూ | అవును కాదు తెలియదు |
| | b) వారానికి ఒకసారి | అవును కాదు తెలియదు |
| | c) నెలకు ఒకసారి | అవును కాదు తెలియదు |
| | d) 6 నెలలకు ఒకసారి | అవును కాదు తెలియదు |
| | e) పిల్లవాడు మందులు వేసుకుంటున్నాడు | అవును కాదు తెలియదు |
| | f) పిల్లవాడిని వైద్యునికి చూపించారా ? | అవును కాదు తెలియదు |
| 15. | చిన్న చిన్న పనులు చేసేటపుడు పిల్లవాడు వణకడం, పడవేయడం వస్తువులను పట్టుకోలేకపోవడం చేస్తున్నాడా? | అవును కాదు తెలియదు |
| 16. | చీమిడి కారుతున్నా పిల్లవాడు పట్టించుకోడా? | అవును కాదు తెలియదు |

నోట్స్

| | |
|---|---|
| 17. తోటివారితో పోల్చినపుడు పిల్లవాడు తెలివితక్కువగా కన్పిస్తున్నాడా? | అవును కాదు తెలియదు |
| 18. తన పనులు చేస్తున్నపుడు పిల్లవాడు నీరసంగా, ముభావంగా వున్నట్లు కన్పిస్తాడా? | అవును కాదు తెలియదు |
| 19. తోటివారి / తన వయస్సు వారితో పోల్చినపుడు పనిమీద ఏకాగ్రత నిలపడంలో ఇబ్బంది పడుతున్నాడా? | అవును కాదు తెలియదు |
| 20. తన వయస్సు వారితో పోల్చినపుడు పిల్లవాడు అల్లరి చేస్తున్నాడా? | అవును కాదు తెలియదు |
| 21. తన వారితో కాకుండా తనకంటే చిన్నవారితో కలవడానికి ఇష్టపడుతున్నాడా? | అవును కాదు తెలియదు |
| 22. మంటలు, నీళ్ళ ప్రమాదాల గురించి పిల్లవానికి తెలుసా? | అవును కాదు తెలియదు |
| 23. పిల్లవాడు తన పేరు చెప్పగలడా? | అవును కాదు తెలియదు |
| 24. పిల్లవాడు కంటి నుంచి నీరు (Utter) కారటంతో ఇబ్బంది పడుతున్నాడా? | అవును కాదు తెలియదు |
| 25. పిల్లవాడు ఎప్పుడూ కండ్లను నలుపుకుంటున్నాడా? | అవును కాదు తెలియదు |
| 26. చదవడంలో, రాయడంలో, చూడడంలో ఏమైనా తీవ్రమైన కంటి చూపు సమస్య వుందా? | అవును కాదు తెలియదు |
| 27. ఎవరి సహాయం లేకుండా పిల్లవాడు నడవగలడా? | అవును కాదు తెలియదు |
| 28. పాఠశాలలో పరుగెత్తడంలో, వ్యాయామాలు చేయడంలో ఏవైనా ఇబ్బందులున్నాయా? | అవును కాదు తెలియదు |
| 29. ఇతరులతో పోల్చినపుడు చదువులో, ఆటలలో తక్కువ వృద్ధి వుందా? | అవును కాదు తెలియదు |
| 30. మిగతా పిల్లలలాగా తన వస్తువులను, పుస్తకాలను జాగ్రత్తగా సర్దుకుంటున్నాడా? | అవును కాదు తెలియదు |
| 31. తన వయస్సు వారికంటే నెమ్మదిగా పనులు చేస్తున్నాడా? | అవును కాదు తెలియదు |
| 32. పిల్లవాడు చెవి నొప్పితో బాధపడుతున్నాడా? | అవును కాదు తెలియదు |
| 33. చెవుల నుండి చీము కారుతుందా? | అవును కాదు తెలియదు |

నోట్స్

| | | | |
|---|---|---|---|
| 34. కథలు, గణితం చెప్పడంలో ఏవైనా ఇబ్బందులున్నాయా? | అవును | కాదు | తెలియదు |
| 35. మాట్లాడుతున్నది వింటున్నపుడు పిల్లవాడు పూర్తిగా ఒక ప్రక్కకి మరలుతున్నాడా? | అవును | కాదు | తెలియదు |
| 36. పిల్లవాడు ఎపుడైనా తనను తాను గాయపరుచుకుంటాడా? | అవును | కాదు | తెలియదు |
| 37. పిల్లవానితో మాట్లాడుతున్నపుడు నిరంతరం శబ్దం చేస్తూ వుంటాడా? | అవును | కాదు | తెలియదు |
| 38. పిల్లవాడు కళ్ళ అద్దాలు వాడుతున్నాడా? | అవును | కాదు | తెలియదు |
| 39. పిల్లవాడు శ్రవణోపకరణం వాడుతున్నాడా? | అవును | కాదు | తెలియదు |
| 40. వినడంలో ఏమైనా స్వల్ప ఇబ్బంది వుందా? | అవును | కాదు | తెలియదు |
| 41. ఏదైనా ఒక కాలులో ఇబ్బంది వుందా? | అవును | కాదు | తెలియదు |
| 42. రెండు కాళ్ళలో ఏమైనా సమస్యలున్నాయా? | అవును | కాదు | తెలియదు |
| 43. పిల్లవానికి పూర్తిగా శ్రవణలోపం వుందా? | అవును | కాదు | తెలియదు |
| 44. పిల్లవాడు సరిగా నడవగలడా? | అవును | కాదు | తెలియదు |
| 45. రెండు చేతులలో ఏమైనా సమస్య వుందా? | అవును | కాదు | తెలియదు |
| 46. తన వయస్సు వారితో పోల్చినపుడు రాయడంలో ఏమైనా ఇబ్బంది వుందా? | అవును | కాదు | తెలియదు |
| 47. ఇంకేదయినా ఇబ్బంది వుందా? | అవును | కాదు | తెలియదు |

## 8.8 అభ్యసన కృత్యాలు

- వైకల్యం గల వ్యక్తుల చట్టం (PWD Act - 1995) 1995 లోని ముఖ్యాంశాలు రాయండి.
- అన్నిరకాల వైకల్యాలను రాసి వాటికి గల కారణాలు రాయండి.

## యూనిట్ - 9 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు - విద్య

నోట్స్

**నిర్మాణం**


9.0 పరిచయం

9.1 అభ్యసనా లక్ష్యాలు

9.2 ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా సంబంధమైన సవాళ్ళు

9.2.1 ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా సంబంధమైన సవాళ్ళు

9.2.2 విద్యా వ్యవస్థ మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరాలు

9.3 విద్యా ప్రణాళిక అన్వయాలు (Curricular adaptations)

9.3.1 విద్యా ప్రణాళిక అన్వయం అవసరం

9.3.2 ప్రత్యేక అవసరాలు గల పిల్లల కొరకు మూల్యాంకన పద్ధతుల అన్వయం

9.4 ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన అవసరాలు తీర్చుటకు కల్పించాల్సిన సౌకర్యాలు

9.4.1 పాఠశాల స్థాయి, క్లస్టర్‌స్థాయి, బ్లాక్ స్థాయి, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలు

9.4.2 వైకల్యం గల విద్యార్థుల కోసం సహిత విద్య

9.5 సహిత తరగతి గదులు

9.5.1 తరగతి గది సర్దుబాటు మరియు నిర్వహణ

9.5.2 తగిన బోధన అభ్యసన సామగ్రి వాడడం - సమాచార ప్రసార సాంకేతికత (ICT)

9.6 గృహ ఆధారిత విద్య

9.6.1 భావన

9.6.2 గృహ ఆధారిత విద్య విధానం

9.7 సారాంశం

9.8 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

9.9 సంప్రదింపు గ్రంథాలు

9.10 అభ్యసన కృత్యాలు

నోట్స్

## 9.0 పరిచయం

ఉపాధ్యాయులుగా పాఠశాలలో బోధించాల్సి వుంటుంది. ఇక్కడ వివిధ రకాల సామర్థ్యాలు కలిగిన విద్యార్థులుంటారు. ఇందులో కొంత మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా ఉండవచ్చు. మనం వీరందరిని కలిపి ఒకే తరగతిలో బోధించాల్సి వుంటుంది. అయితే ఇందులో కొంతమంది ప్రత్యేక అవసరాలు మనకు పైకి కన్పిస్తుంటాయి. ఎందుకంటే వారికి పుట్టుక సమయంలో శారీరక అవయవాలు దెబ్బతినడం వల్ల పోలియో వల్ల లేదా ప్రమాదాల వల్ల వైకల్యం ఏర్పడి వుండవచ్చు. ఇంకొంత మంది దృష్టిలోపం లేదా పాక్షిక దృష్టిలోపంతో మరియు కొందరు శ్రవణ లోపంతో వుంటారు. అదే విధంగా కొంత మంది ప్రత్యేక అవసరాలు పైకి కన్పించవు. ఎందుకంటే వారు మేధో వైకల్యం (మానసిక మాంద్యం)తో, ఇంకొంత మంది అభ్యసన వైకల్యాలతో బాధపడుతుంటారు. భారతదేశంలో అందరికి విద్య అనేది ప్రాథమిక హక్కు అని మనకు తెలిసినదే. అలానే వైకల్యం గల ప్రత్యేక వ్యక్తులు (సమాన అవకాశాలు హక్కుల పరిరక్షణ, పూర్తి భాగస్వామ్యం) చట్టం – 1995 (PWD Act - 1995) కూడా అమలులో వుంది. ప్రస్తుతం ఈ చట్టాన్ని పునఃసమీక్ష చేస్తున్నారు. ఈ చట్టం విద్యా హక్కుకు ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికి తగిన విద్యను అందించాల్సిన బాధ్యతను సర్వ శిక్షా అభియాన్ (SSA)లో చేర్చటం జరిగింది. ఈ అధ్యాయంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన లక్షణాలు, విద్యా అన్వయాలను, బోధన అభ్యసన సామగ్రిని, సమాచార ప్రసార సాంకేతికతకు (ICT) సంబంధించిన అంశాలు నేర్చుకుంటాము. వీటితో పాటు ప్రత్యేక అవసరాల పిల్లలను సాధారణ పిల్లలతో కలపడానికి ఏర్పరచిన అవకాశాల గురించి తెలుసుకుందాం. దీనికి పూర్తి భిన్నంగా కొంత మంది వైకల్యం కలిగిన పిల్లలు కనీసం పాఠశాలకు కూడా రాలేని పరిస్థితులలో ఇంట్లోనే వుంటారు. అలాంటి వారికి కూడా విద్యా హక్కు కల్పించబడింది. కాబట్టి వారి ఇంటి వద్దకే విద్యావకాశాలను తీసుకెళ్ళాల్సి వుంటుంది. కాబట్టి గృహ ఆధారిత బోధన (Home based Instruction)లో భాగంగా చేపట్టాల్సిన చర్యలను గురించి కూడా ఈ అధ్యాయంలో చర్చించడం జరుగుతుంది.

## 9.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ అధ్యాయాన్ని చదవడం ద్వారా నెరవేరే లక్ష్యాలు

- ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన లక్షణాలను తెలుపగలరు.
- ప్రత్యేక అవసరాలుగల పిల్లల అవసరాలు తీర్చుటకు అన్వయించబడిన విద్యా ప్రణాళికలోని నైపుణ్యాలను ప్రదర్శించగలరు.
- పాఠశాల, క్లస్టర్, బ్లాక్, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో కల్పించాల్సిన సౌకర్యాల గురించి వివరించగలరు.
- తగిన బోధనాభ్యసన సామగ్రి తయారు చేసి ఉపయోగించగలరు మరియు ప్రత్యేక అవసరాలు

గల పిల్లల తరగతులను నిర్వహించగలరు.

- గృహ ఆధారిత విద్య లేదా బోధనను అవగాహన చేసుకొని ప్రదర్శన చేయగలరు.

## 9.2 ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా సంబంధిత సవాళ్ళు

సాధారణంగా తరగతి గది బోధనలో ఉపాధ్యాయుడు ఒకే వయస్సు కలిగిన 35 మంది విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాల్సి వుంటుంది. వీరి అభ్యసన స్థాయిలు మరియు సామర్థ్యాలు దాదాపు ఒకే విధంగా వుంటాయి. అయితే అదే తరగతిలో ప్రత్యేక అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వుంటుంది. అంతేకాకుండా ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరి అవసరాలు ఒకే విధంగా వుండకపోవచ్చు. అది వారి వారి వైకల్యాల మీద ఆధారపడి వుంటుంది. ఉదా: శ్రవణలోపం వున్న విద్యార్థులకు తరగతిగదిలో నల్లబల్ల మరియు ఇతర దృశ్యాలను చూడటానికి తగినంత వెలుతురు వుండాలి, అలాగే పెదాల కదలిక ద్వారా నేర్చుకోవడానికి ఉపయోగపడే బ్రెయిలీ లిపి లాంటి సామగ్రి అవసరం అవుతుంది. మానసిక వైకల్యం గల విద్యార్థులకు మూర్త అంశాలతో కూడిన సామగ్రితో పాటు, భావనలను అర్థం చేసుకోవడానికి మళ్ళీ మళ్ళీ బోధించాల్సిన అవసరం వుంటుంది. చలన సంబంధ వైకల్యం గల విద్యార్థులకు వారి అవసరానికి తగిన సహాయాన్ని అందిచాల్సి వుంటుంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారి అవసరాలకనుగుణంగా ఏ విధంగా ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాలో తెలుసుకుందాం!

### 9.2.1 ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన లక్షణాలు

పిల్లలందరూ ఒకేలా వుండరు, వారి సామర్థ్యాలు మరియు అవసరాలు కూడా భిన్నంగా వుంటాయి. ఈ విషయం పట్ల అవగాహన కలిగి వుంటే ఇతరులకు సహాయం చేయుటలో, అదే విధంగా సహిత తరగతిలో ఇతరుల సహాయం తీసుకోవడంలో ముందున్నట్లే అవుతుంది. మానవులుగా మనం పరస్పర ఆధారితులం అయిన స్వతంత్రులం. దీనిని జీవితంలో ఎంత తొందరగా తెలుసుకుంటే లేదా అవగాహన చేసుకుంటే మనం అంత మంచి విలువలతో కూడిన పౌరునిగా తయారవుతాం. ఈ అవగాహన మనుష్యుల మధ్య పరస్పర ఆధారితంకు దారితీస్తుంది.

చలన సంబంధ వైకల్యం కలిగిన విద్యార్థి తన చేతులను కాళ్ళను ఉపయోగించడంలో సమస్యలను ఎదుర్కొంటారు. కనుక వీరు ఇతర పిల్లల వలే నేర్చుకోలేరు. వీరి చేతులలో వైకల్యం వుంటే రాయడంలో, వస్తువులను ఉపయోగించడంలో సమస్య, అదే కాళ్ళలో వైకల్యం వుంటే తరగతిలో కదలడంలో సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి పిల్లలకు తగిన సహాయం అవసరం. వీరి వైకల్యానికి తగిన పరికరాలు, ఉపకరణాలను సమకూర్చి వారు వైకల్యాన్ని అధిగమించేలా చూడాలి.

విద్యార్థులలో శ్రవణలోపం కలిగిన వారు కూడా ఉండవచ్చు. వీరు తమ దృష్టి ద్వారా మరియు స్పర్శజ్ఞానం ద్వారా ఎక్కువ భాగం నేర్చుకునేందుకు ప్రయత్నిస్తారు. శ్రవణ లోపం గల పిల్లవాడు తరగతిలోని మిగతా పిల్లల వలె వుంటాడు. కేవలం అతనికి వినడంలో వైకల్యం మాత్రమే వుంటుంది.

నోట్స్

మిగత అన్ని విషయాలలో తోటి విద్యార్థులతో సమానంగా వుంటాడు. శ్రవణలోపం వున్నవారు వినలేరు కాబట్టి మాట్లాడలేరు. అయితే ఇలాంటి వారికి అర్థంమయ్యేలా చెప్పాలి కాబట్టి మాట్లాడేవారు శ్రవణ లోపం కలిగిన పిల్లవాని ఎదురుగా ముఖం కన్పించేలా వుండి మాట్లాడాలి. అప్పుడు మాట్లాడేవారి పెదాల కదలికలను చూడడం ద్వారా శ్రవణ లోపం కలిగిన పిల్లలు అర్థం చేసుకోగలుగుతారు. ఇలా ఎదురుగా వుండి మాట్లాడటం వల్ల వారికి సాయం చేసినవారిమవుతాము. నల్లబల్లను ఉపయోగించడం, చార్ట్‌లను మరియు ఇతర దృశ్యోపకరణాలను ఉపయోగించి బోధన చేయడం ద్వారా శ్రవణ లోపం గల పిల్లలు బాగా నేర్చుకునేందుకు సాధారణ తరగతి గదిలో అవకాశం కలుగుతుంది. శ్రవణ లోపం గల పిల్లలను శ్రవణోపకరణాన్ని క్రమం తప్పకుండా ధరించడం వల్ల చాలా ప్రయోజనం వుంటుందని చెప్పి ప్రోత్సహించాలి. శ్రవణోపకరణం లేని పిల్లలను గుర్తించి వారిని నిపుణులచే పరీక్షించుటకు తగిన ఏర్పాట్లు చేయాలి. అలాగే ఎవరైనా ఉచితంగా శ్రవణోపకరణాలను అందించే వారి సహాయంతో వాటిని పిల్లలకు అందేలా చూడాలి. ప్రతి పిల్లవాడు తమ శ్రవణ సామర్థ్యాన్ని పరీక్షించుకుని అవసరమైన పక్షంలో తగిన సహాయాన్ని పొందగలగడం అనేది వారికి ప్రభుత్వం కల్పించిన ఏర్పాటు, అలానే అది మనందరి బాధ్యత కూడా.

చట్టం నిర్వచించిన ప్రకారం చూపులేని వారిని అంధులు అంటారు. దృష్టి లోపం రెండు రకాలుగా చెప్పవచ్చు. అవి పూర్తిగా చూపులేనివారు మరియు తక్కువ చూపుగలవారు. పూర్తిగా చూపులేని వారు వినడం ద్వారా మరియు స్పర్శ ద్వారా అభ్యసించగలరు. వీరికి స్పష్టంగా వినబడేలా చెప్పడం ద్వారా, బ్రెయిలీ లిపిలో అందించడం ద్వారా బోధన చేయగలం. అదేవిధంగా అంధులకు వాసనలను గుర్తించగల సామర్థ్యం సాధారణ వ్యక్తుల కంటే కొంచెం అధికంగా వుంటుంది. వీరు తరగతిలోకి ఉపాధ్యాయుని ప్రవేశాన్ని వారు రోజువాడే సువాసనల ఆధారంగా గుర్తించగలుగుతారు. పాక్షిక దృష్టి లోపం కలిగినవారు సూచించబడిన కళ్ళ అద్దాలను ఉపయోగించి చదవగలుగుతారు. వీరికి పెద్ద అక్షరాలతో, భిన్నమైన రంగులతో ముద్రించబడిన సామగ్రి అవసరమవుతుంది. పిల్లవాడిని సరైన విధంగా అంచనా వేసి వారి అవసరాలకు అనుగుణంగా సదుపాయాలన్నీ సమకూర్చడం ద్వారా వారిని సాధారణ విద్యార్థులతో పాటు కలిసిపోయేలా చేయగలం.

నిర్దిష్ట అభ్యసన వైకల్యం అనేది వైకల్యం గల వ్యక్తుల చట్టంలో పొందుపరచబడని ఒక పరిస్థితి. దీనిలో ఎలాంటి మేధో వైకల్యం (Intellectuall disability) గాని, ఇతర వైకల్యాలు గాని లేకుండానే వీరు విద్యా సంబంధ అంశాల సాధనలో వెనుకబడటం జరుగుతుంది. నాడీ సంబంధిత కారణాల వలన నిర్దిష్ట అభ్యసన వైకల్యం గల పిల్లలు సమాచారాన్ని విశ్లేషించుకోవడంలో ఇబ్బంది పడుతుంటారు. చదవడంలో సమస్య, (dyslexia), రాయడంలో సమస్య (dysgraphia), గణిత సంబంధ ప్రక్రియల సాధనలో సమస్య (dyscalculia) లాంటి లక్షణాలను నిర్దిష్ట అభ్యసన వైకల్యం గల పిల్లలు ప్రదర్శిస్తుంటారు. ఇవే కాకుండా వీరిలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, రీజనింగ్ మరియు వ్యవస్థీకరణలకు సంబంధించిన అంశాలను వ్యక్తపరచడంలో సమస్యలు కనిపిస్తాయి. శాస్త్రీయంగా అంచనా వేసి సరైన ప్రణాళిక ద్వారా కార్యక్రమాలను అమలుచేసి వారిలోని అభ్యసన వైకల్యాలను చాలా వరకు అధిగమించవచ్చు.

నోట్స్

**వికాస వైకల్యాలు (Developmental Disabilities):** కొంత మంది పిల్లలలో బుద్ధిమాంద్యం (Mental Retardation), ఆటిజమ్, మస్తిష్క పక్షవాతం (Cerebral palsy) లేదా బహుళ వైకల్యాలు లాంటి వికాస వైకల్యాలు వుంటాయి. ఈ అభివృద్ధి వైకల్యాలు కొన్ని నిర్దిష్ట అభ్యసన లక్షణాలను కలిగి వుంటాయి. నిదానంగా అభ్యసించడం అలాగే బోధించిన అంశం మొత్తాన్ని గ్రహించడంలో పరిమిత సామర్థ్యం కలిగి వుండటం లాంటి లక్షణాలు బుద్ధిమాంధ్యులలో కన్పిస్తాయి. అమూర్త భావనలను అర్థం చేసుకోవడంలో కూడా వీరికి సమస్య వుంటుంది. మస్తిష్క పక్షవాతం (Cerebral palsy) వచ్చిన పిల్లలు అభ్యసించగలరు కాని, సమన్వయం చేసుకోవడం, చలనం మరియు భాషణకు సంబంధించిన అంశాలలో సమస్యలను కలిగి వుంటారు. అదనంగా వీరు బుద్ధిమాంద్యులు కూడా అయినట్లైతే ఆ లక్షణాలు కూడా ఉంటాయి. ఆటిజమ్‌తో బాధపడే పిల్లలకు సామాజిక సంబంధాలను ఏర్పరచుకోవడంలో సమస్యను ఎదుర్కుంటారు అదే విధంగా ఇతరులతో సంభాషించడంలో కూడా సమస్య ఉంటుంది. ఆటిజమ్ పిల్లలకు పరిమితమైన ఆసక్తులు మాత్రమే వుంటాయి. వీరికి బాగా అర్థం అయ్యేంత వరకు బోధించాల్సిన అవసరం వుంటుంది. కొంతమంది ఆటిజమ్ పిల్లలలో బుద్ధిమాంద్యం కూడా వుంటుంది. దీని వల్ల వారి సమస్య ఇంకా జటిలంగా తయారవుతుంది. రెండు మూడు రకాల వైకల్యాలు కలిసి వుండటాన్నే బహుళవైకల్యం అంటారు. ఇలాంటి పిల్లల విషయంలో వ్యక్తిగతంగా ప్రణాళిక రూపొందించుకుని దానికనుగుణంగా బహుళవైకల్యం గలవారికి విద్యాకార్యక్రమాలను అందించాలి.

## 9.2.2 విద్యా వ్యవస్థ మరియు ప్రత్యేక అవసరాలుగల పిల్లల అవసరాలు

దేశంలో అమలుచేయబడుతున్న విద్యావ్యవస్థను గురించిన అవగాహన ఉపాధ్యాయులకు వుండాలి. వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపు పొందిన పాఠశాలలో పనిచేస్తుండవచ్చు. పాఠశాల విద్యలో భాగంగా ప్రతి పిల్లవాడు కొన్ని సబ్జెక్టులను కచ్చితంగా 10వ తరగతి వరకు చదవాల్సిన అవసరం వుంది. వీటిలో భాషాంశాలు మూడు వుండి అందులో ఒకటి బోధనా మాధ్యమం అయి వుంటుంది. పాఠశాలలో నిర్మాణాత్మక మూల్యాంకనం (FA) మరియు సంగ్రహణాత్మక మూల్యాంకనం (SA)లను జరపవలసిన అవసరం వుంది. విద్యా సంవత్సరాన్ని 4 భాగాలుగా విడగొట్టి ప్రతి భాగంలో ఒక నిర్మాణాత్మక మూల్యాంకనం జరుపుతారు.

ఇది తరగతిలో జరిగే చిన్న చిన్న పరీక్షలకు అదనం. సంగ్రహణాత్మక మూల్యాంకనం అనేది సంవత్సరాంతంలో నిర్వహించటం జరుగుతుంది. మనదేశంలో కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఈ పరీక్షలను నిర్వహించి, ఫలితాలను విశ్లేషించి వాటి ఆధారంగా పిల్లలను పై తరగతులకు పంపించడం జరుగుతుండేది. అయితే ప్రస్తుతం ఈ విధానంలో మార్పు తీసుకురావడం జరిగింది. ఈ మార్పులలో భాగంగా “ఆటోమాటిక్ ప్రమోషన్” మరియు ఏ విద్యార్థిని తిరిగి అదే తరగతిలో కూర్చోబెట్టరాదు అనే విధానాలను అమలు చేస్తున్నారు. దీని వల్ల ఏ ఒక్క విద్యార్థిని ఏ కారణం చేతగాని తిరిగి అదే తరగతిలో వుంచడం అనేది జరగరాదు. దీనినే ఆటోమాటిక్ ప్రమోషన్ అంటారు. అంటే మరుసటి సంవత్సరం ఖచ్చితంగా పై తరగతిలోకి వెళ్ళడం జరుగుతుంది. చాలా పాఠశాలలో కృత్య ఆధారిత

అభ్యసనం మరియు నిరంతర సమగ్ర మూల్యాకనం (CCE)లను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర మాధ్యమిక విద్యా సంస్థ (CBSE) ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలో అమలువుతుంది. అయితే చాలా సందర్భాలలో వైకల్యం కలిగిన పిల్లలలో ముఖ్యంగా తక్కువ మానసిక వైకల్యం కలిగినవారు లేదా నిర్దిష్ట అభ్యసన వైకల్యం కలిగిన పిల్లల వైకల్యాలు పరిగణలోకి రావడంలేదు. ఉదా: 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యొక్క అభ్యసన స్థాయి రెండు లేదా మూడు తరగతుల స్థాయిలో వున్నప్పటికీ వారు 8వ తరగతిలో కూర్చుంటున్నారు. ఇలాంటి సమస్యలు వున్నవారిని త్వరగా గుర్తించి తగిన సహాయాన్ని చిన్న వయస్సులోనే అందించగలిగినప్పుడు సమస్య తీవ్రత పెరగకుండా నిరోధించగలం. పిల్లలలో వైకల్యం కారణంగా వారి ఆత్మగౌరవం దెబ్బతినే అవకాశం వుంది. అదే విధంగా సమవయస్కులతో కలవలేకపోవడం కూడా జరుగుతుంది. మరికొన్నిసార్లు ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి గురికావడం జరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటి వల్ల పిల్లవాడి మనస్సు తీవ్రంగా గాయపడుతుంది. అతని మనస్సులో ఈ గాయం తాలుకు మచ్చ వల్ల పిల్లవాడి మూర్తిమత్వం శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం వుంది. ఇలాంటి పిల్లలను గుర్తించి వారి అవసరాలకు తగిన సహాయాన్ని అందించడంలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించవలసి వుంది. అలాగే తోటి విద్యార్థులు కూడా వైకల్యం కలిగిన విద్యార్థులను అర్థం చేసుకొని తగిన సహాయం అందించేటట్లు చేయడంలో కూడా ఉపాధ్యాయుడు తనవంతు కృషి చేయాల్సి వుంది.

వైకల్యంతో బాధపడే విద్యార్థులకు వారి అవసరాలకనుగుణంగా పరికరాలు మరియు ఉపకరణాలను అందించాలి. అంధత్వం గలవారికి బ్రెయిలీ లిపిలో రాయబడిన సామగ్రిని అందించాలి. శ్రవణ లోపంగల పిల్లలకు శ్రవణోపకరణాలను మరియు చలనోపకరణాలైన వాకర్, చేతికర్రలు, చక్రాల కుర్చీ మరియు కాలీపర్స్‌వంటివి, రాత పరికరాలైన ప్రత్యేకంగా తయారు చేయబడిన పెన్సిల్స్ మరియు నోట్ పుస్తకాలను చలన సంబంధ వైకల్యాలతో బాధపడే పిల్లలకు అందించి వారి సమస్యలను అధిగమించుటకు సహాయం చేయాలి.

ఇవే కాకుండా కేంద్ర రాష్ట్ర స్థాయిలలోని ప్రభుత్వాలు వైకల్యాలను అధిగమించడం కొరకు కొన్ని రాయితీలను ప్రయోజనాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఉదా: అంధత్వం కలిగినవారు లేదా అభ్యసన వైకల్యం గలవారు పరీక్షలను సొంతంగా రాయలేరు. కాబట్టి వారు చెబుతుంటే వేరొకరితో రాయించుటకు అనుమతించటం జరిగింది, వీరికి మూడు గంటల పరీక్షలలో అదనంగా 30 ని॥ల సమయం యివ్వబడుతుంది. శ్రవణ లోపం కలిగిన పిల్లవాడు ద్వితీయ, తృతీయ భాషలను నేర్చుకోలేకపోవచ్చు. అందుకే వారికి వేరే ప్రత్యామ్నాయ సబ్జెక్టులను కేటాయిస్తారు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

1. మీ తరగతిలో మీరు గమనించిన ఏవైనా నాలుగు వైకల్యాల పేర్లు రాయండి.

...........................................................................................

...........................................................................................

...........................................................................................

2. ప్రత్యేక అవసరాలు గల పిల్లల సమస్యల తీవ్రతను పెంచేలా వున్న మన విద్యావ్యవస్థలోని వివిధ సవాళ్ళను గురించి వివరించండి?

...........................................................................................

...........................................................................................

...........................................................................................

## 9.3 విద్యా ప్రణాళిక అన్వయాలు (Curricular Adaptations)

విద్యార్థులలో అంతర్జాతీయ స్థాయిలో అవగాహనను పెంచుటకు కావాల్సిన జ్ఞానం, నైపుణ్యాలు మరియు విలువలను అందించాల్సిన బాధ్యత ఒక మంచి విద్యా ప్రణాళికకు వుంటుంది. ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య అందించటమనే లక్ష్యం నాణ్యమైన విద్యను అందించడమనే లక్ష్యంగా మార్చుకోవాల్సిన అవసరం వుంది. విద్యా వ్యవస్థలో సంస్కరణలు రావాల్సిన అవసరం వుంది. అయితే ఆ సంస్కరణలు ఒక్క ఉపాధ్యాయుడిని దృష్టిలో పెట్టుకొని కాకుండా, విధానకర్తలు, ప్రసారమాధ్యమాలు మరియు పౌరులను దృష్టిలో ఉంచుకొనిరావాలి ఎందుకంటే మనం ఎలాంటి పౌరులను కావాలని కోరుకుంటే విద్యావ్యవస్థ అలాంటి పౌరులను తయారు చేస్తుంది. విద్య ఉద్దేశ్యం మరియు దాని వల్ల కలిగే ప్రయోజనాల పట్ల మనకున్న నమ్మకాలు, విలువల ఆధారంగానే విద్యా ప్రణాళికా నిర్ణయాలు అనేవి వుంటాయి. విద్యార్థులలోని సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వెలికితీసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దటంతోపాటు వారిని సమాజ అభివృద్ధి కోసం పాటుపడే మంచి పౌరులుగా తయారు చేయాలనేది విద్యా ప్రణాళిక ముఖ్య లక్ష్యం. అయితే వైకల్యంతో గల పిల్లల సామర్థ్యాలు మరియు వారి అవసరాలు విభిన్నంగా వుంటాయి. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తగిన విధంగా వారి అవసరాలు తీర్చబడేలా విద్యా ప్రణాళిక అన్వయించబడాలి. అయితే ఈ క్రమంలో విద్యా లక్ష్యాలు మరియు అభ్యసన ఫలితాల విషయంలో మాత్రం రాజీపడకూడదు.

### 9.3.1 విద్యా ప్రణాళిక అన్వయించబడాల్సిన అవసరం (Need for Curricular Adaptation)

ఒక వ్యక్తి లేదా కొందరు వ్యక్తులు కలిసి ఉద్దేశించబడిన అభ్యాసకుల కోసం ఉద్దేశ్యాలు

నోట్స్

మరియు లక్ష్యాలను గుర్తించి, తగిన విద్యా ప్రణాళికను తయారు చేసి అమలుపరిచిన తర్వాత మూల్యాంకనం చేసి విద్యాప్రణాళిక ప్రభావాలను మరియు సమర్థతను విశ్లేషించి మెరుగుపరుచుటకు జరిగే ఉద్దేశ్యపూర్వక ప్రక్రియనే విద్యా ప్రణాళిక అభివృద్ధి అంటారు.

A Dictionary of Education (1981)

(source:http://www.library,ualberta.ca/subject/education)

## నిర్వచనంలో పేర్కొనబడిన కీలక అంశాలు

- అభ్యాసకుల సమూహం
- విద్యా ప్రణాళిక రూపకర్తలు
- "తగిన విద్యాప్రణాళిక" - తయారీ లక్ష్యం
- అమలుపరచడం
- మూల్యాంకనం
- విద్యాప్రణాళిక మెరుగుపరుచుట

పైన తెల్పిన కీలక అంశాల ఆధారంగా విద్యాప్రణాళిక అభివృద్ధి అనేది ఒక నిరంతర ప్రక్రియ. ఎప్పుడు సమాజంలో మారుతున్న ధోరణులకనుగుణంగా దాని ప్రభావాలు మరియు సమర్థత ఆధారంగా మెరుగుపడుతుంది. విద్యా ప్రణాళిక యొక్క లక్ష్యం విద్యార్థులకు అత్యున్నతమైనది అందించడమే.

విద్యార్థులు నేర్చుకునే అంశాలు వారికి సంబంధించినవి, అవగాహన చేసుకోగలగినవి అయి వుండాలి. విద్యార్థులకు బోధించబడే అంశాలు అవగాహనకాక పోవడం వల్ల వారు ఆసక్తిని కోల్పోతారు. అదే విధంగా విసుగు లేదా కుంఠనం అనేది వీరిలో అసాధారణ ప్రవర్తనలకు కూడా దారితీస్తుంది. ఉపాధ్యాయులు విషయాన్ని అర్థవంతంగా బోధించటం వల్ల విద్యార్థులలో ఆసక్తి వృద్ధి చెంది విసుగు తగ్గిపోతుంది. అందుకోసం విద్యా ప్రణాళిక మరియు బోధనా పద్ధతులను మెరుగుపర్చాల్సిన అవసరం వుంది. సహిత విద్యా వ్యవస్థలో పిల్లలను పరీక్షలకు సంసిద్ధులను చేయుట అనేది ఉపాధ్యాయులెదుర్కొంటున్న మరొక సవాలు. ఎందుకంటే ఈ పరీక్షల నిర్వహణ విధానం చాలా క్లిష్టమైన ప్రక్రియ. వైకల్యం గల పిల్లలు సాధారణ పాఠశాలలో చేరి సహిత విద్యతో విజయం సాధించాలంటే విద్యా ప్రణాళిక మరియు మూల్యాంకన విధానాలు అందుకనుగుణంగా అన్వయించబడాలి. ఇది సహిత విద్య విజయానికి ఎంతో అవసరం.

### 9.3.2 ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరాలను తీర్చబడేలా విద్యా ప్రణాళికా అన్వయం (Adaptation of Curriculum to Meet the Needs of CWSN)

**విషయ అన్వయం (Content adaptation) :** సాధారణ అన్వయం అనేది రెండు రకాలుగా వుంటుంది. 1) అనుగుణ్యత (Accommodation) 2) సవరించుట (Modification)

**అనుగుణ్యతలు**: అంటే బోధనాభ్యసన ప్రక్రియలో మార్పులు చేయుటయే. ఇది విషయాన్ని, కృత్యాన్ని మరియు మూల్యాంకన వ్యవస్థను గాని మార్చదు. అనుగుణ్యతలో ప్రత్యామ్నాయ బోధన పద్ధతులైన చేస్తూ నేర్చుకోవడం, దృశ్య టేపులు, మాట్లాడే పుస్తకం, బ్రెయిలీ లిపి లాంటి వాటిని అమలుచేస్తారు. అదే సమయంలో సాధారణ పిల్లలు సాంప్రదాయ పద్ధతులలో నేర్చుకుంటూ వుంటారు.

**సవరణలు :** విషయంలో (Content) మార్పులు చేయడం లేదా ప్రమాణాలలో మార్పులు గాని చేస్తారు. ఉదా: తక్కువ విషయం నేర్చుకోవడం. ప్రత్యామ్నాయ విషయాన్ని అభ్యసించడం, భిన్న లక్ష్యాల సాధన లేదా భిన్నమూల్యాంకన విధానాల అమలు, శ్రవణ లోపం కలిగిన విద్యార్థి ద్వితీయ భాషకు బదులు ఇతర అంశాలు నేర్చుకోవడం.

**విద్యా అన్వయాలు** – వదిలివేయడం (omission), ప్రత్యామ్నాయం (substitution) మరియు విస్తరణ (Expansion)

విద్యా అన్వయంలో అనుగుణ్యత మరియు సవరించుట ముఖ్యమైన అంశాలు. ఇందులో లోతుగా పరిశీలిస్తే సవరించుట, ప్రత్యామ్నాయం లేదా వదిలివేయుట లాంటివి పిల్లవాని అవసరాలకు అనుగుణంగా ఉపయోగించబడతాయి. వీటిని గురించి విపులంగా తెలుసుకుందాం.

**వదిలివేయడం (Omission) :** దీనిలో భాగంగా విద్యా ప్రణాళికలోని కొన్ని అంశాలను వదిలివేయటం జరుగుతుంది. ఉదా: కేంద్ర రాష్ట్ర స్థాయిలలోని విద్యా బోర్డులు వైకల్యం గల పిల్లలకు కొన్ని వెసులుబాట్లు చేయడం జరిగింది. విద్యావ్యవస్థలో మనం త్రిభాషా సూత్రాన్ని అమలు చేస్తున్నాం. దీనిలో భాగంగా పిల్లవాడు మూడు భాషాంశాలను నేర్చుకోవాల్సి వుంటుంది. అందులో ఒక భాష బోధనా మాధ్యమంగా వుంటుంది. అయితే శ్రవణ లోపం కలిగిన విద్యార్థులు మూడు భాషలను నేర్చుకోవడంలో సమస్యనెదుర్కొంటారు కాబట్టి వారికి బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు కొంత వెసులుబాటు కల్పించారు. దీనితో వారు మూడవ భాషను చదవవలసిన అవసరం లేదు. ఆ భాషను వదిలివేయడానికి వారిని అనుమతించడం జరిగింది. అదే విధంగా దృష్టిలోపం వున్న పిల్లలకు రంగులకు సంబంధించిన భావనలను, శ్రవణలోపం వున్న వారికి సంగీతంలను విద్యా ప్రణాళిక నుంచి వదిలివేయడం జరిగింది.

**ప్రత్యామ్నాయం (Substitution):** ఒక విషయానికి ప్రత్యామ్నాయంగా ఇంకొక విషయాన్ని చేర్చటం జరుగుతుంది. శ్రవణలోపం వున్న విద్యార్థులకు మూడవ భాషను వదిలివేసారు. అయితే కొన్ని విద్యా బోర్డులు దానికి ప్రత్యామ్నాయంగా వారికి కంప్యూటర్ అప్లికేషన్, పని అనుభవం లాంటివి చేర్చటం జరిగింది. దీనిని విషయ ప్రత్యామ్నాయం అంటారు.

చలన సంబంధ వైకల్యం కలిగిన పిల్లలకు వ్యాయామ విద్యకు ప్రత్యామ్నాయంగా ఫిజియోథెరపి లేదా సంగీతంలాంటి వారికి అనుగుణమైన విషయాలను చేర్చటం జరిగింది.

**విస్తరణ (Expansion):** పిల్లవాడు భావనలను అర్థం చేసుకోవడం కోసం విద్యా ప్రణాళిక విషయాన్ని విస్తరించడం జరుగుతుంది. ఉదాహరణకు గణితంలో డబ్బు అనే భావనను గురించి బోధించేటప్పుడు అందరు విద్యార్థులు సమస్యలను తమ నోట్ పుస్తకాలలో చేస్తారు. కాని బుద్ధిమాంద్యం కలిగిన పిల్లవాడికి మాత్రం మూర్త అనుభవాలకోసం నిజమైన డబ్బులు యివ్వడం జరుగుతుంది. ఇంకా అతనితో షాపింగ్ చేయించడం ద్వారా భావనను బాగా అర్థం చేసుకోగలడు. ఇక్కడ విషయాన్ని విస్తరించి అతనికి నిజ అనుభవాలను కల్పించి సమస్యలను వర్క్‌షీట్‌లో యివ్వడం ద్వారా పిల్లవాడిలో అభ్యసన బాగా జరుగుతుంది.

## అభ్యసనకు కేటాయించిన సమయంలో సరళత (Flexibility in time for learning)

ప్రతి విద్యా సం॥నికి విద్యా ప్రణాళిక నిర్దేశించబడి వుంటుంది. ఆ విద్యా ప్రణాళిక ఖచ్చితంగా కేటాయించబడిన సమయంలో పూర్తి చేయుటకు తరగతులను నిర్వహించటం జరుగుతుంది. అలాగే నిర్మాణాత్మక సంగ్రహణాత్మక మూల్యాంకనాలను కూడా నిర్దేశించబడిన సమయంలో నిర్వహించాలని ముందుగానే ప్రణాళిక తయారు చేసుకోవడం జరుగుతుంది. అయితే వీరు విద్యా సం॥ ప్రారంభానికి ముందు నుంచి కూడా ఖచ్చితంగా పాటించడం జరుగుతుంది. భిన్నమైన సామర్థ్యాలు, అవసరాలు కలిగిన పిల్లలంతా ఒక్క దగ్గర అభ్యసిస్తూ ఉండడమే సహిత విద్య. అయితే వీరికి కేటాయించబడిన సమయం, కృత్యాల కేటాయింపులను కూడా వారి భిన్నమైన అవసరాలకు అనుగుణంగా సవరించాల్సి వుంటుంది. మానసిక వైకల్యం కలిగిన పిల్లలు నిదానంగా అభ్యసించుట వలన వారికి కేటాయించబడిన సమయం కంటే అదనపు సమయం అవసరం అవుతుంది. దృష్టిలోపాలు కలిగిన పిల్లలకు మరియు నిర్దిష్ట వైకల్యాలు కలిగిన పిల్లలకు పరీక్షలను వ్రాయుటకు అదనపు సమయం అవసరమవుతుంది. ఇంతకు ముందు చెప్పుకున్నట్లు ఇట్లాంటి పిల్లల కోసం బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారు 10వ తరగతి మరియు 12వ తరగతి పిల్లలకు పరీక్షా సమయానికి అదనంగా 30 ని.లను కేటాయించడం జరిగింది.

## అభ్యసన సామగ్రిని అన్వయించడం

పాఠశాలలో చాలా రకాలైన అభ్యసన సామగ్రిని వాడుతుంటాం, అవి పుస్తకాలు, వర్క్‌షీట్స్ మరియు నోట్ పుస్తకముల వంటి ముద్రిత సామగ్రి మరియు గ్లోబు, సైన్స్ ల్యాబ్ పరికరాలు, నమూనాలు మరియు వీడియోల వంటి ముద్రితం కాని సామగ్రిని ఉపయోగిస్తాము. ఎలాంటి అభ్యసన సామగ్రిని అన్వయించుకోవాలనేది పిల్లల వైకల్య రకం మరియు వైకల్య స్థాయిని బట్టి నిర్ణయం తీసుకోవాలి. ప్రామాణిక విద్యా ప్రణాళికను ఆధారంగా చేసుకొని పిల్లల వైకల్యాలకు తగినట్లు విషయానికి ప్రత్యామ్నాయం గాని, విషయాన్ని మెరుగుపరుచుట వంటి వాటిని అభ్యసనకు అన్వయించుకోవాలి. ఒక విషయ అంశాన్ని తీసివేసి దానికి బదులుగా ఇతర విషయ అంశాన్ని చేర్చటమే ప్రత్యామ్నాయం అంటారు. విషయాన్ని పిల్లవాడు చదివి దానిని బాగా గ్రహించడానికి, దానిని చాలాకాలం ధారణలో

వుంచుకోవడానికి తోడ్పడే అభ్యసన సామగ్రిని మరియు వ్యూహాలను అమలుపరచటమే మెరుగుపరచడంగా చెప్పవచ్చు. ఈ రెండింటిని అన్వయించుకోవడం ద్వారా వైకల్యం గల పిల్లలు అభిలషణీయ స్థాయిలో అభ్యసించుటకు సహాయపడతాయి.

### 9.3.3 ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన మూల్యాంకన పద్ధతులను అన్వయించుకోవడం (Adaptation of Education Methods for CWSN)

వైకల్యం గల పిల్లల అభ్యసన ఫలితాలను తెలుసుకోవడానికి వారికి అనుగుణమైన పరీక్షలు మరియు మూల్యాంకన పద్ధతులను అన్వయించుకోవాలి. పరీక్ష నిర్మాణం (లక్ష్యాత్మక లేదా వ్యక్తిగత), నిర్వహణ సమయం (అవసరమైన అదనపు సమయం ఇవ్వాలి). ప్రతిస్పందించే విధానం (శాబ్దిక, వ్రాతపూర్వకం, పరీక్ష వ్రాయుటకు సహాయకుడిని ఇవ్వడం), కూర్చోబెట్టే పద్ధతి (Seating arrange-ment) (చూపు తక్కువగా వున్నవారిని వెలుతురులో కూర్చోబెట్టాలి), గ్రేడింగ్ విధానాలు లాంటి వాటిని పిల్లలకు అనుగుణంగా అన్వయించుకోవాలి.

అంచనా వేయటం అనేది బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా కొనసాగుతుంది. విద్యా ప్రణాళికలో నిర్దేశించిన విషయం ఆధారంగా పిల్లలు అభ్యసన గావిస్తారు. వారి అభ్యసనను కొలిచే విధంగా మాత్రమే మదింపుచేసే పద్ధతుండాలి. ఇందులో భాగంగా ఇంత క్లిష్టత కలిగిన విద్యా వాతావరణంలో నికషలు, పరీక్షలను నిర్వహించి విద్యార్థి సొంతంగా వేటిని సాధించగలగుతున్నాడనే విషయాన్ని తెలుసుకోవడం జరుగుతుంది. నికషలు, పరీక్షలు ప్రామాణికమైనవి అయినప్పటికి వైకల్యం గల పిల్లల విషయంలో వారికి కొంత వెసులుబాటు కల్పించి లక్ష్యాత్మక ప్రశ్నలతో కూడిన నికషల ద్వారా పరీక్షా వాతావరణంలో గాని, లేదంటే సహజ వాతావరణంలో గాని మదింపుచేయాలి. పిల్లవాని అవసరాన్ని బట్టి ఎలాంటి పద్ధతులను అన్వయించుకోవాలనే విషయాలను తెలుసుకోవటానికి పిల్లవాడిని అంచనా వేయటం అనేది చాలా ముఖ్యవిషయం. పిల్లలలోని వైకల్య స్థాయిని నిర్ధారించుటకు వివిధరకాల పద్ధతులను ఉపయోగించి పిల్లవాడిని నిరంతరంగా తరగతి లోపల మరియు వెలుపలి వాతావరణంలో అంచనా వేస్తుండాలి. నియత నికష అనేది అంచనాలో ఒక భాగం, ఇంకా ప్రమాణ ఆధారిత మదింపు (criterion based methods), పర్యావరణ మదింపు (Ecological assessment) పరిశీలన, సంఘటన రచన రికార్డు (Anecdotal Record) తల్లిదండ్రుల మదింపు మరియు పిల్లవాడి స్వీయ మూల్యాంకనం లాంటివి అన్నీ పిల్లవానిలో వైకల్యం యొక్క స్థాయిని నిర్ధారించుటకు సహాయపడతాయి.

## 9.4 ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరాలు తీర్చడానికి కల్పించాల్సిన సదుపాయాలు

వైకల్యం గల పిల్లల అభ్యసన అవసరాలను తీర్చుటకు ప్రత్యేక మరియు సహిత పాఠశాలల ఏర్పాటు, గృహ ఆధారిత బోధనా కార్యక్రమాలు, విద్యా ప్రణాళిక మరియు బోధనలో అన్వయాలు, పరీక్షల నిర్వహణలో వెసులుబాటు లాంటి ఎన్నో సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుంది. పైన పేర్కొన్న

వాటితో పాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా సంబంధిత సవాళ్ళను ఎదుర్కోవటానికి కావాల్సిన మానవవనరులను సమకూర్చటం జరుగుతుంది.

## 9.4.1 పాఠశాల, క్లస్టర్, బ్లాకు ; జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో తీసుకుంటున్న చర్యలు

స్థాయిలు : 11వ పంచవర్ష ప్రణాళిక (2007-2012)లో ప్రత్యేక అవసరాల పిల్లలతోపాటు పిల్లలందరికి విద్యానందించుట కోసం పొందుపరచబడిన లక్ష్యాలు - అవి.

- 2003-04 సం॥లలో ప్రాథమిక పాఠశాల మానివేసిన (Dropout) పిల్లల శాతం 52.2% నుండి 2011-2012 సం॥ నాటికి 20% కి తగ్గించాలి.
- ప్రాథమిక పాఠశాలలో కనీస విద్యా ప్రమాణాలను అభివృద్ధిపరచడం మరియు విద్యలో నాణ్యత పెంచుట కోసం నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.
- 7 సం॥లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వ్యక్తులందరిలో అక్షరాస్యతను 85 శాతానికి పెంచుట.
- అక్షరాస్యతలో స్త్రీ పురుషుల మధ్య భేదాన్ని 10 శాతానికి (Percentage point) తగ్గించటం
- ప్రణాళికాంతం నాటికి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళేవారి సంఖ్యను ప్రతి సమూహం నుంచి 10% నుండి 15%కి పెంచాలి.

పై లక్ష్యాలను సాధించుటకు పాఠశాల, బ్లాకు, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో చాలా కార్యక్రమాలను రూపొందించి, అమలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పాఠశాలలో వుంచి బోధించుటకు కావాల్సిన నైపుణ్యం గల ఉపాధ్యాయులను తయారు చేయుటకు NIOS వారు ఈకోర్సును ప్రవేశపెట్టడం జరిగింది. భారత ప్రభుత్వ నిధులతో అన్ని రాష్ట్రాలలో అమలు చేయబడుతున్న అతి పెద్ద ప్రాజెక్టు సర్వశిక్షా అభియాన్ (SSA). దీని ముఖ్య ఉద్దేశం దేశంలోని పిల్లలందరికి విద్యనందించడమే. పెద్ద సంఖ్యలో ప్రత్యేక విద్యావేత్తల (Special Educators)ను నియమించి వారికి తగిన శిక్షణనిచ్చి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు - అందించాల్సిన విద్యపై సర్వశిక్షా అభియాన్ (SSA) దృష్టి పెట్టింది. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలు మరియు సంస్థలు ప్రత్యేక విద్యను బోధించే నిపుణులను తయారుచేస్తున్నాయి. వీరంతా పునరావాస వృత్తి నిపుణులుగా పనిచేస్తుంటారు. నాణ్యమైన వృత్తి నిపుణులను తయారు చేయాలనే ఉద్దేశంతో రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు శిక్షణకు తగిన ప్రమాణాల ఆధారంగా నిర్వహింపబడేలా పర్యవేక్షిస్తుంది. ఈ విధంగా శిక్షణ పొందిన వారిని సర్వశిక్షా అభియాన్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యను నందించుటకు గ్రామస్థాయిలోని పాఠశాలలలో నియమిస్తుంది. తర్వాత గ్రామం, బ్లాక్, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షణ చేస్తుంది. కొన్ని రాష్ట్రాలు బ్లాక్ స్థాయిలో బ్లాక్ రిసోర్స్ సెంటర్ (BRO) లను ఏర్పాటు చేసి, బ్లాక్‌లోని పాఠశాలలకు

నోట్స్

నిపుణుల సహాయాన్ని కూడా అందిస్తున్నాయి. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు (Resource Teacher) ఒక పాఠశాల నుండి ఇంకొక పాఠశాలకు తిరుగుతూ ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయుల సహాయంతో ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించడం జరుగుతుంది. తర్వాత అక్కడి నుండి మరొక పాఠశాలకు వెళ్ళి సంచార పద్ధతిలో శిక్షణ (Itinerant model of training) అందిస్తుంటారు. దీని కోసం శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు పాఠశాల సంఖ్య, పిల్లల అవసరాలు, కేటాయించాల్సిన సమయం ఆధారంగా ఒక కాలపట్టికను రూపొందించుకుని అమలుపరుస్తారు. ఇలా దేశవ్యాప్తంగా పిల్లలందరికి విద్యను అందించడం అనే లక్ష్యాన్ని అందుకోవడం జరుగుతుంది.

## 9.4.2 వైకల్యం గల పిల్లల కొరకు సహిత విద్యను అందించటం

చాలా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో తక్కువ వైకల్యం గల పిల్లలను పాఠశాలలో చేర్చుకుంటున్నారు. అయితే చాలా మంది బడి మానివేయడం జరుగుతుంది. ఇంకా కొంతమంది సాధారణ పిల్లలలాగా నేర్చుకోలేక ఉపాధ్యాయుల తిరస్కరణకు గురవుతున్నారు. సాధారణ పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాల పిల్లలను సాధారణ పిల్లలతో కలిసి బోధించుటలో సుశిక్షితులు కాకపోవడం వల్ల, వారి పిల్లలను ప్రత్యేక సహాయం కోసం నిపుణుల దగ్గరకు తీసుకెళ్ళాల్సిందని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. కొన్ని సందర్భాలలో సాధారణ పిల్లలతో కలిసి కూర్చుంటున్నప్పటికీ విద్యా ప్రణాళిక సూచించిన విధంగా విషయం పెరుగుతుండడం వల్ల వారు అభ్యసించలేకపోవడంతో ప్రాథమిక దశలో తిరస్కరణకు గురవుతున్నారు.

మరికొన్ని ప్రాంతాలలో ప్రత్యేక పిల్లలకు బోధించడంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వున్న పాఠశాలలో పిల్లలను తిరస్కరించడం అనేది తక్కువగా వుంది. అయితే అలాంటి పాఠశాలలు చాలావరకు ప్రైవేటు యాజమాన్యంలోని పాఠశాలలే. ఈ విధంగా సర్వ శిక్షా అభయాన్ వివిధ కార్యక్రమాల ద్వారా వ్యవస్థలో సానుకూల మార్పులు తీసుకురావడం జరుగుతుంది. SSA కృషి వల్ల ప్రత్యేక అవసరాలుగల పిల్లలు చాలామంది పాఠశాలలో చేరటం జరిగింది. కొంతమంది తీవ్రమైన వైకల్యం కలిగిన పిల్లలు వుంటారు. వీరికి ప్రాథమిక దశలో చికిత్స మరియు వైద్య సహాయం ఎక్కువగా అవసరమవుతుంది. ఇలాంటి వారికి పాఠశాలకు తీసుకురావడం కుదరదు. అందుకోసం ఇలాంటి పిల్లలకు గృహ ఆధారిత బోధనా పద్ధతి అనేది చాలా అనుకూలంగా వుంటుంది.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2

3. విద్యా ప్రణాళికలో మీరు అన్వయించగల అంశాలలోని రకాలను గురించి వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................



నోట్స్

4. సహిత విద్యా వ్యవస్థలో వైకల్యం గల పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 9.5 సహిత తరగతి గదులు (Inclusive Class Rooms)

ఒక క్రమ పద్ధతి ప్రకారం పనిచేస్తే వైకల్యంగల పిల్లలను సాధారణ తరగతులలో కలపగలము. మొదటగా వైకల్యం గల పిల్లలను సాధారణ పిల్లలతో సంయోగం (inclusion) చేయుటకు ప్రయత్నిస్తే ఫలితాలు బాగావస్తాయి. సంయోగం (Inclusion)లో భాగంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక వనరుల గదిని ఏర్పాటు చేసి దానిలో ఒక శిక్షణ పొందిన ఉపాధ్యాయుడ్ని నియమించి విద్యనందించాలి. ఒకవేళ అలా వనరుల గదిని నిర్వహించటం భారం అయినా, అందుబాటులో ఉన్న వనరులతోనే ప్రత్యేక అవసరాల పిల్లలను సంయోగం చేయడానికి ప్రయత్నం చేయాలి. ప్రత్యేక పిల్లలను సాధారణ పిల్లలతో విజయవంతంగా సంయోగం చేయడానికి కొన్ని కీలక అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. అవి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సమాచారం సేకరరించి పెట్టుకోవాలి. ప్రత్యేక అవసరాల పిల్లల సామర్థ్యాల పట్ల ఉపాధ్యాయులకు సానుకూల అవగాహన వుండాలి. అంతేకాకుండా తల్లిదండ్రులు కూడా జాగ్రత వహించాలి. చివరిగా ఉపాధ్యాయుని సామర్థ్యాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి.

### 9.5.1 తరగతి గది సర్దుబాటు మరియు నిర్వహణ

తరగతిగది సర్దుబాటు మరియు నిర్వహణలో పాటించాల్సిన ముఖ్యమైన అంశాలు

- బోధనకు ప్రణాళిక తయారు చేసుకోవడం
- పిల్లల అవసరాలకనుగుణంగా తరగతి ఉపాధ్యాయునికి, తల్లిదండ్రులకి శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు (Resource teacher) మరియు ఇతరుల మధ్య సమన్వయం ఉండాలి.
- వ్యక్తిగత అవసరాల ఆధారంగా బోధన చేయాలి.
- అవసరమైన సామగ్రిని సేకరించుకోవాలి.
- ఎప్పటికప్పుడు పిల్లలకు సంబంధించిన వివరాలన్నింటిని డాక్యుమెంటేషన్ చేసే వ్యవస్థ వుండాలి.

ఉపాధ్యాయునికి అందుబాటులో వున్న అతిగొప్ప వనరు తరగతి గదిలో వున్న పిల్లలు. ఆ మానవ వనరులను ప్రభావవంతంగా ఉపయోగించుకుంటే మంచి ఫలితాలొస్తాయి. అందుకు సహవిద్యార్థిచే బోధన (Peertutoring) మరియు సహకార అభ్యసన (Cooperative Learning) లాంటి మెళకువలను పాటించవచ్చు. Kagan (1994) నిర్వచనం ప్రకారం సహకార అభ్యసనం

అనేది ఒక రకమైన నిర్మాణాత్మకమైన సమవయస్కుల మధ్య సంభాషణ. ఇందులో సానుకూల మానవ సంబంధాలు, తోటివారి మధ్య సహకారం, క్రియాత్మక అభ్యసనం విద్యాంశాలలో సాధన, సమ భాగస్వామ్యం మరియు తరగతిగదిలో విద్యార్థులందరికి సమస్థాయి లాంటి అంశాలకు ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది. ఈ పద్ధతిని విద్యా ప్రణాళికలో ఏ విషయాన్ని బోధించుటకైనా ఉపయోగించవచ్చు. సహవిద్యార్థిచే బోధన (Peer tutoring) అనేది వివిధ స్థాయిలలో వైకల్యాలు గల విద్యార్థులు మరియు అన్ని స్థాయిలలో అభ్యసన సామర్థ్యం గల విద్యార్థులు వున్న తరగతి గదిలో అమలు చేయగలిగిన ఒక వ్యూహం. సహ విద్యార్థిచే బోధన అనే వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయాలి అంటే ముందుగా ఈ విధానం గురించి, ఇందులో పిల్లలు చేయాల్సిన వివిధ పాత్రల గురించి శిక్షణ అందించాల్సివుంటుంది. వైకల్యంగల పిల్లలకు ముఖ్యంగా బుద్ధిమాంద్యులకు, వ్యక్తిగతమైన ప్రత్యేక విద్యా కార్యక్రమాలు మరియు బోధన అవసరమవుతుంది. తరగతి గదిలో విద్యార్థుల రూపంలో గొప్ప మానవ వనరులను అందించి ఉపాధ్యాయుడ్ని పటిష్టం చేయడం జరిగింది అయితే ఆ మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోగలగాలి. సమర్థవంతమైన ఉపాధ్యాయుడు విద్యార్థులను ప్రభావవంతంగా ఉపయోగించి వైకల్యం గల పిల్లల అభ్యసనను మెరుగుపరచుటకు వాడుకోవచ్చు. ఈ వ్యూహాన్ని అమలు చేయడం వల్ల ఉపాధ్యాయునికి పనిభారం తగ్గటమే కాకుండా వైకల్యం గల పిల్లలతో పాటు సాధారణ పిల్లలు కూడా ప్రయోజనం పొందుతారు. సాధారణ పిల్లలు వెనుకబడిన పిల్లలకు బోధించేటపుడు వారిపట్ల బాధ్యతగా వుంటూ తనతోటి వైకల్యం గలవారి పట్ల గౌరవ భావంతో వారి అభ్యసనను మెరుగుపరచుటకు కృషి చేయును.

### 9.5.2 తగిన బోధనాభ్యసన సామగ్రి మరియు సమాచార ప్రసార సాంకేతికతను ఉపయోగించడం (ICT)

ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో పనిచేస్తున్నప్పుడు, పిల్లల అవసరాలకు అనుగుణంగా బోధనాభ్యసన పరికరాలను ఎంపిక చేసుకొని, ఉపయోగించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉపాధ్యాయులుగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధిస్తున్నప్పుడు వారి అవసరాలకు తగినట్లు బోధించి వారి భావనలు బాగా అర్థం చేసుకునేలా చేయాలి. అందుకు మనం వారి వైకల్యాలను దృష్టిలో ఉంచుకుని అందుకు తగిన బోధనాభ్యసన సామగ్రిని ఉపయోగించాలి. వివిధ పరికరాలు, ఉపకరణాల ద్వారా వీరు వైకల్యాన్ని అధిగమించేలా తరగతి బోధన చేయాలి. బోధనాభ్యసన ప్రక్రియలో తగిన బోధనాభ్యసన సామగ్రిని ఎంపిక చేసుకోవడమే ముఖ్య విషయం. పిల్లలకు ఏ విధానాలు మరియు మెళకువలను ఉపయోగించి బోధనా కార్యక్రమం చేపట్టాలో నిర్ణయించుకున్న తర్వాత బోధనా సామగ్రిని ఎంపిక చేసి, అన్వయించుకుని, లేదా తయారుచేసి బోధనాంశాలను ఎలా పూర్తి చేయాలనేది నిర్ణయించుకోవటం అవసరం.

నోట్స్

### బోధనాభ్యసన సామగ్రి ఎంపికలో పరిగణించాల్సిన అంశాలు

- **వయస్సుకు తగినది (age appropriate):** ఉదా: 10 సం॥ల వయస్సు మానసిక వైకల్యం కలిగిన పిల్లవాడి మానసిక వయస్సు 5 సం॥ల పిల్లవాడికి వున్నంత వున్నప్పుడు అతని మానసిక వయస్సుకి తగిన సామగ్రి కాకుండా 10 సం॥ వయస్సుకు తగిన సామగ్రిని ఎంపిక చేసుకోవడం అవసరం.
- **క్రియాశీలక భాగస్వామ్యం కల్పించేవి (Active Participation) :** విద్యార్థి అభ్యసన సామగ్రిని ఉపయోగించి, వివిధ విషయాలను సొంతంగా అన్వేషించి నేర్చుకునేలా వుండాలి.
- **సృజనాత్మక ఉపయోగం (Creative use):** బహుముఖ ప్రయోజనం కలిగి సృజనాత్మకంగా వివిధ అవసరాలకు ఉపయోగించుకునేలా వుండాలి.
- **లభ్యత (Availability):** బోధనభ్యసన సామగ్రి సులభంగా లభించేవి, తక్కువ ఖర్చుతో కొనగలగేవి, మరియు తేలికగా ఉపయోగించగలిగినవి అయి వుండాలి. ఒకవేళ పిల్లవాడు ఇంటి దగ్గర అభ్యసించాలని అనుకుంటే అతను కొనుగోలు చేయగలిగేలా వుండాలి.
- **స్థాయికి తగినవి (Level Appropriate):** మానసిక వైకల్యం కలిగిన పిల్లలు అర్థవంతంగా అభ్యసన చేయడానికి స్థాయికి తగినట్లు అభ్యసన సామగ్రి వుండాలి.
- **శిక్షణ బదలాయింపుకు అనుకూలం (Transfer of training):** ఉపయోగించే సామగ్రి నేర్చుకున్న అంశాలను భావనలను, వివిధ సందర్భాలలో, పరిస్థితులలో సాధారణీకరించుకునేలా ఉపయోగపడాలి.

### సమాచార ప్రసార సాంకేతికత (Information and Communication Technology)

ప్రస్తుత తరం పిల్లలు పాతతరం వారి కంటే వేగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో అవగాహనను కలిగివున్నారు. ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం వల్ల సమాచార ప్రసారం ఎక్కడ నుంచి ఎక్కడికైనా, ఎవరితోనైనా ఏ క్షణంలోనైనా జరుపుటకు అవకాశం వుంది. ఇదంతా ఒక బటన్‌నొక్కడం ద్వారానే సాధ్యపడుతుంది. ప్రస్తుతం ప్రత్యేక అవసరాల పిల్లల అభ్యసన కోసం పరికరాలు, ఉపకరణాల తయారీలో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం జరుగుతుంది. చాలా పాఠశాలల్లో ప్రత్యేక అవసరాల పిల్లల అవసరాలకు అన్వయించబడిన కంప్యూటర్ ల్యాబ్‌ల సౌకర్యం కలదు. అలానే మాట్లాడే పుస్తకాలు (Talking books), అంధులకు ఉపయోగపడే కంప్యూటర్‌లు అందుబాటులోకి వచ్చాయి. సాంకేతికంగా మెరుగుపరచబడిన చక్రాల కుర్చీలు మరియు విద్యా సంబంధ సాఫ్ట్‌వేర్‌ల లభ్యత మరియు ఉపయోగం ప్రస్తుత రోజుల్లో బాగా పెరిగింది.

## 9.6 గృహ ఆధారిత విద్య ( Home Based Education)

తీవ్రమైన వైకల్యం మరియు బహుళవైకల్యాలు కలిగిన పిల్లలు పాఠశాలకు వచ్చి అభ్యసించడంలో

సమస్యలు ఎదుర్కొంటున్నారు అనే విషయం మనందరికి తెలుసు. మనదేశంలో ప్రతి విద్యార్థికి విద్యను అందించడమనేది ప్రాథమిక హక్కుగా వున్నది. తీవ్రమైన వైకల్యం కలిగిన పిల్లలకు తగిన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. కాబట్టి పాఠశాలకు రాలేని పిల్లలకు ఇంటి వద్దనే విద్యను అందించవలసి వుంది.

### 9.6.1 భావన

విద్యా సౌకర్యాలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యను అందించడంలో చాలా సవాళ్ళు ఎదురవుతున్నాయి. కొంతమంది పిల్లలు తీవ్రమైన వైకల్య పరిస్థితుల వలన పాఠశాలకు వచ్చి అభ్యసన కొనసాగించలేరు. మారుమూల గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు లేదా మనదేశంలోని పర్వత ప్రాంతాలలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాఠశాలకు చేరుకోవడం సాధ్యం కాకపోవచ్చు. అలాగే కొన్ని మారుమూల ప్రాంతాలలో పాఠశాలలు చాలా దూరంగా ఉండడం వల్ల ప్రత్యేక అవసరాల పిల్లలు చేరుకోలేకపోతున్నారు. ఇలాంటి ప్రత్యేక పరిస్థితులలో విద్య పిల్లవాడి దగ్గరకు చేరాలి. అందుకు పిల్లలకు ఇంటి దగ్గరనే విద్యను అందించే ఏర్పాటు చేయాలి, దానికై తల్లిదండ్రులకు లేదా ఇతర కుటుంబ సభ్యులకు పిల్లవాడికి బోధించడంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా అవసరాలను తీర్చుటకు ఇది ఒక మార్గం. పాఠశాలకు రాలేని తీవ్రమైన వైకల్యం గల పిల్లలకు విద్యనందించుటకు ఉపయోగించే పద్ధతిలో గృహ ఆధారిత బోధన పద్ధతి ఒకటి.

### 9.6.2 గృహ ఆధారిత విద్య–విధానం

ప్రత్యేక శిక్షకుడు లేదా సంచార ఉపాధ్యాయుడు ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఇంటికి వెళ్ళి పిల్లవాని మరియు అతను నివసించే పరిసరాలను పరిశీలించి మదింపు చేయడం జరుగుతుంది. కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయుడు కలిసి ఎప్పుడెప్పుడు రావాలనే విషయాన్ని చర్చిస్తారు. పిల్లవాడిని పూర్తిగా అంచనా వేసిన తర్వాత వాడికి తగిన ఆశయాలు మరియు లక్ష్యాల ఆధారంగా విద్యా ప్రణాళికను తయారుచేయడం జరుగుతుంది. గృహ ఆధారిత విద్యలో ఉపయోగించే బోధనా వ్యూహాలను గురించి ఉపాధ్యాయుడు ప్రదర్శన ద్వారా ఆ కుటుంబ సభ్యులలో ఒకరికి బోధించటం జరుగుతుంది. అతనే ఆ కుటుంబంలో శిక్షకుడిగా పనిచేస్తాడు. ఈ విధానంలో అవసరమైన అన్ని రికార్డులను ఉపాధ్యాయుడు తయారుచేస్తాడు. కొంత మంది పిల్లలకు భాషణ చికిత్స (Speech therapy) మరియు చలన అంశాలలో ప్రత్యేక సహాయం అవసరమవుతుంది. వీటన్నింటిని సంచార ఉపాధ్యాయుడు సమన్వయపరుస్తుంటాడు. పిల్లవాడు మెరుగుపడుతూ వుంటే తర్వాత స్థాయి కార్యక్రమానికి ప్రణాళిక తయారు చేసుకుంటారు.

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

5. బోధనాభ్యసన సామగ్రిని ఎంపిక చేసేటప్పుడు ఏ అంశాలను పరిగణలోకి తీసుకోవాలి?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

6. గృహ ఆధారిత విద్య ఎవరికి పనికొస్తుంది?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 9.6 సారాంశం

ఈ అధ్యాయంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ముఖ్యంగా వైకల్యాలతో బాధపడే పిల్లల విద్యా అవసరాలు మరియు సవాళ్ళు చర్చించబడ్డాయి. వైకల్యం గల పిల్లలు దృష్టిలోపం, శ్రవణ లోపం, చలన సంబంధ వైకల్యం, మానసిక మాంద్యం లేదా నిర్దిష్ట అభ్యసన అవసరాలు లాంటి వైకల్యం లేదా తీవ్ర వైకల్యాల ఆధారంగా పిల్లల అవసరాలుంటాయి. దృష్టిలోపం, శ్రవణ లోపం, చలన సంబంధ వైకల్యాలు, మానసిక వైకల్యం లేదా నిర్దిష్ట అభ్యసన వైకల్యాలు గల పిల్లల అవసరాలకనుగుణంగా సహిత తరగతిలో ఉపాధ్యాయుడు బోధన చేయాల్సి వుంటుంది. జాతీయ, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మరియు పాఠశాల స్థాయిలలో ప్రత్యేక అవసరాల గల పిల్లలను కలుపుటకు ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది.

మనదేశంలో విద్యాప్రణాళికలు మరియు మూల్యాంకన విధానాలు కేంద్ర, రాష్ట్ర విద్యాబోర్డులచే క్రమబద్ధీకరించబడుతున్నాయి. కనీస సామర్థ్యాలు సాధించని పిల్లలను అదే తరగతిలో నిలుపుదల చేసే ప్రణాళికలు ఏమి లేవు. దీనివలన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు నష్టపోతున్నారు. అందుకే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు న్యాయం చేయుటకు ఉపాధ్యాయుడు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, తగిన బోధన అభ్యసన సామగ్రి, మరియు వైకల్యం గల విద్యార్థులను మూల్యాంకనం చేయుటకు తగిన మూల్యాంకన విధానాలను వారికి అనుగుణంగా అన్వయింపచేయాలి. ఇలా అన్వయింప జేసేటప్పుడు విద్యాప్రణాళికకు కలపడం, తీసివేయడం, వివరించడం, మరియు విస్తరణ లాంటి మార్పులను పిల్లల అవసరాలకనుగుణంగా అన్వయింపచేయాలి. పిల్లలకు సహాయం చేయడంలో తోటి పిల్లలను సమర్థవంతంగా ఉపాధ్యాయుడు ఉపయోగించుకోవాలి.




తీవ్రమైన వైకల్యం వలన పాఠశాలకు రాలేకపోయిన పిల్లలకు మరియు మారుమూల ప్రాంతాలలో పాఠశాలకు రాలేకపోయే పిల్లలకు గృహ ఆధారిత విద్యను అందించాలి. ఈ విధానంలో ఉపాధ్యాయుడే పిల్లవాని ఇంటికి వెళ్ళి తగిన విద్యను అందించడం జరుగుతుంది.

## 9.8 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

1. అంధత్వం, తక్కువ చూపు, శ్రవణ లోపం, చలన సంబంధ వైకల్యాలు, బుద్ధిమాంద్యం, ఆటిజమ్, మస్తిష్క పక్షవాతం లాంటి అభివృద్ధి వైకల్యాలు, నిర్దిష్ట అభ్యసన వైకల్యాలు (ఏవైనా నాలుగు)

2. ఎలాంటి నిలుపుదల విధానం లేదు. త్రిభాషా సూత్రం, ఒక్కో తరగతితో ఎక్కువ మంది పిల్లలు (మీ అనుభవాల ఆధారంగా ఇంకొన్ని రాయండి).

3. అనుగుణ్యత (Accommodation), సవరించుట (Modification), వదిలివేయుట (omission), ప్రత్యామ్నాయం మరియు విస్తరణ

4. పిల్లవాడు పాఠశాలలోచేరి బడిమాని వేయును లేదా మిగతా పిల్లల వలే అభ్యసించ లేకపోతున్నాడని ఉపాధ్యాయుల తిరస్కరణకు గురి అవుతున్నాడు. సాధారణ పాఠశాలలోని ఉపాధ్యాయుడు ప్రత్యేక పిల్లలకు బోధించుటలో శిక్షణ పొందలేదు కావున వారు పిల్లలను ప్రత్యేక సహాయం అందించే నిపుణుల దగ్గరకు తీసుకువెళ్ళమని సూచిస్తారు. సాధారణ పాఠశాలలో చేరిన పిల్లలకు విద్యాప్రణాళికలో భాగంగా విషయ కఠినత పెరిగిందని తరగతుల బోధన నుంచి తిరస్కరణకు గురవుతున్నారు.

5. వయస్సుకు తగినది, క్రియాత్మక భాగస్వామ్యం, సృజనాత్మక ఉపయోగం, లభ్యత, స్థాయికి తగినది, అభ్యసన బదలాయింపు.

6. తీవ్రమైన లేదా బహుళ వైకల్యాలు కలిగిన పిల్లలు మరియు పాఠశాలలకు వెళ్ళే అవకాశం లేని పిల్లలు.

## 9.9 సంప్రదింపు గ్రంథాలు


- Browder D.M. &SnellM.E. (1983) Functional Academics in M.E. Snell (Edn.) Instruction of Students with Severe Disabilities, New York: Mac Millan Publishing Co. P - 443.
- **Eleventh FiveYearPlan(2007 - 2012)**

  *planningcommission.nic.in/plans/planrel/11thf.htm*
- GOI ,Min.of Social Justice and Empowerment(1995), Persons with Disability, (Equal opportunity, protection of Rights and Full Participation) Act, New Delhi:Govt.press

- GOI, Min. of Social Justice and Empowerment(1992), Rehabilitation Council of India Act, New Delhi: Govt. Press
- Janney R, &SnellM.E. (2000) Modifying School Work, Baltomore: Paul Brookes Publishing Co. P – 18-19.
- Kagan, S. (1994). Cooperative learning.San Clemente: Resources for Teachers.


## 9.10 అభ్యసన కృత్యాలు

1. పాఠ్య పుస్తకంలో నుంచి ఒక పాఠాన్ని ఎంపిక చేసుకొని, దానిని దృష్టిలోపం, శ్రవణలోపం మరియు బుద్ధి మాంద్యం గల పిల్లల అవసరాలకు తగినట్లు అన్వయించుకుని మీ పాఠశాలలో బోధన చేయండి.
2. మీ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యాబోర్డు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కల్పించిన ప్రత్యేక సదుపాయాలను సేకరించి రాయండి.
3. ఒక ఆటను తయారుచేసి మీ తరగతిలోని ప్రత్యేక అవసరాల గల పిల్లలతో పాటు సాధారణ పిల్లలందరిని కలిపి ఆట ఆడించండి.
4. ఒక ప్రాజెక్టును రూపకల్పన చేసి, దానిని సహకార అభ్యసనపద్ధతిని ఉపయోగించి నిర్వహించండి.

# యూనిట్ -10: అవలంబన నైపుణ్యాల అభివృద్ధి (DAS), సహాయ పరికరాలు (AS), ప్రత్యేక చికిత్సలు (ST)

**[Developement of Adaptive skills (DAS), Assistive device (AS), Special Therapies (ST)]**

## నిర్మాణం


10.0 పరిచయం

10.1 అభ్యసనా లక్ష్యాలు

10.2 అవలంబన నైపుణ్యాలు

10.2.1 అవలంబన నైపుణ్యాల అర్థం

10.2.2 శ్రవణ లోపం మరియు దృష్టి లోపం గల పిల్లల అవలంబన నైపుణ్యాలు

10.2.3 బహుళ వైకల్యం/లేదా మస్తిష్క పక్షవాతం గల పిల్లల అవలంబన నైపుణ్యం

10.2.4 భాషణ లోపం గల పిల్లల అనుసరణీయాంశాలు (Adapatations)

10.2.5 బుద్ధిమాంద్యం గల పిల్లల అనుసరణీయాంశాలు (Adapatations)

10.2.6 దృష్టిలోపం గల పిల్లల అనుసరణీయాంశాలు (Adapatations)

10.2.7 చలన సంబంధ వైకల్యంగల పిల్లల అనుసరణీయాంశాలు

10.2.8 ఉపాధ్యాయుల పాత్ర

10.2.9 అభ్యాసాలు

10.3 సహాయ పరికరాలు

10.3.1 సహాయ పరికరాలు - అర్థం

10.3.2 వివిధ వైకల్యాలు/లోపాలకు సంబంధించిన సహాయ పరికరాలు (పట్టిక)

10.3.3 తరగతి గదిలో ఉపాధ్యాయుని పాత్ర

10.3.4 బహుళ వైకల్యాలు (మస్తిష్క పక్షవాతం, చలన వైకల్యం) గల వ్యక్తుల కొరకు సహాయపరికరాలు

10.3.5 దృష్టి లోపం

10.3.6 అభ్యసన వైకల్యం

10.3.7 శ్రవణ లోపం

10.3.8 భాషణ లోపం

10.4 ప్రత్యేక పద్ధతులు

10.5 సారాంశం

10.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

10.7 సంప్రదింపు గ్రంథాలు

10.8 అభ్యసన కృత్యాలు

## 10.0 పరిచయం

వివిధ వైకల్యాలు గల పిల్లల స్వభావం, అవసరాలు, రకాలు, అసాధారణతలకు గల కారణాలు మరియు విద్యావసరాలను గురించి ముందు పాఠశాలలో నేర్చుకోవటం జరిగింది. శారీరక, నాడీ సంబంధ, సంజ్ఞానాత్మక వైకల్యాలు సాధారణ బోధనాభ్యసన ప్రక్రియను ప్రభావితం చేస్తున్నాయి. విద్యార్థులు తగిన అభ్యసన ఫలితాలను సాధించేలా బోధన వుంటుంది. వైకల్యం కలిగిన పిల్లలు అవలంబన నైపుణ్యాలు (Adaptive skills) సహాయ పరికరాలు (assistive devices) మరియు ప్రత్యేక పద్ధతులు పాఠశాల మరియు సాంఘిక పరిసరాలలో అవసరంపై అంశాలన్నింటిని ఈ అధ్యాయంలో చర్చిద్దాం.

## 10.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ అధ్యాయం చదివిన తర్వాత సాధింపబడే లక్ష్యాలు

- అవలంబన నైపుణ్యాలు (Adaptive skills) యొక్క అర్థాన్ని వివరిస్తారు.
- వివిధ వైకల్యాలకు గల వివిధ అవలంబన నైపుణ్యాలను తెలుపుతారు.
- వైకల్యం గల పిల్లలకు సహాయం చేయడంలో ఉపాధ్యాయుని పాత్రను వర్ణిస్తారు.
- బాగా పని చేయుటకు కావాల్సిన ప్రత్యేక పద్ధతులు, ఉపయోగాలను వివరిస్తారు.
- సహాయ పరికరాల అర్థాన్ని వివరిస్తారు.
- పిల్లల వాతావరణంలో సహాయ పరికరాల ఉపయోగాలను వివరిస్తారు.

## 10.2 అవలంబన నైపుణ్యాలు (Adaptive skills)

వైకల్యం గల పిల్లలు వివిధ రకాల అశక్తతలను కలిగి ఉంటారు. సాధారణ పిల్లల వలె వారు సమానస్థాయి జీవితాన్ని గడపలేరు వారి వైకల్యాల వలన వారి వ్యక్తిగత మరియు మేధోవృద్ధికి

సంబంధించిన అంశాలలో సమస్యలను ఎదుర్కొంటారు. కనుక వారి వైకల్యాలను అధిగమించుటకు ఉపయోగపడే కొత్త అవలంబన నైపుణ్యాలను పిల్లలు నేర్చుకోవాల్సి ఉంటుంది. ఈ అవలంబన నైపుణ్యాలు పిల్లవాడికి పాఠశాలలో మరియు రోజువారీ కృత్యాలలో ఉపయోగపడతాయి.

పిల్లలు తమ రోజువారీ అవసరాలను తీర్చుకొనుటకు సాధారణ పద్ధతులలో కాకుండా కొత్తగా నేర్చుకున్న అడాప్టేషన్ విధానాలను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ అడాప్టేషన్స్ వ్యక్తులకు వ్యక్తులకు మారుతూ ఉంటాయి. మేధో వైకల్యం (intellectual disability) గల పిల్లలకు అనుసరణీయ అంశాలను నేర్పుటకు ఉపాధ్యాయులకు తగిన సామర్థ్యాలు అవసరం.

### 10.2.1 అవలంబన నైపుణ్యాలు (Adaptive skills)

వైకల్యం గల పిల్లలలో సామర్థ్యాలు పొందుటకు మరియు నైపుణ్యాల అభివృద్ధి చేయుటకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులచే తయారుచేయబడినవే ఈ అనుసరణీయ పద్ధతులు. సాధారణ వాతావరణంలో నైపుణ్యాలను అభ్యసించుటకు వైకల్యం గల పిల్లలు ఈ అనుసరణీయ పద్ధతులను అన్వయించుకోవాల్సి ఉంటుంది. ఈ అనుసరణీయతలు (అడాప్టేషన్స్) పిల్లవాడు స్వతంత్ర్యంగా జీవించుటకు తోడ్పడతాయి. ఇందులో చదవడం, రాయడం మరియు అర్థమెటిక్ (3Rs)కూడా వున్నాయి. పిల్లలు తేలికగా అభ్యసించుట కొరకు అనుసరణీయ నైపుణ్యాలను తేలికగా వుండే కృత్యాలుగా విడగొట్టడం జరిగింది.

### 10.2.2 శ్రవణ మరియు భాషణ లోపం గల పిల్లల కొరకు అవలంబన నైపుణ్యాలు (Adaptive skills for children with hearing and speech impairment)

శ్రవణ మరియు భాషణ లోపంగల పిల్లలు అవగాహన సామర్థ్యంలో సాధారణంగానే వుంటారు. అనుసరణీయత కొరకు వీరిలో గల మానసిక లక్షణాలను సరిచేయాలి. తర్వాత వారు నైపుణ్యాలను సాధారణంగా నేర్చుకోగలుగుతారు. వీరి వినికిడి లోపం, స్పర్శస్థాయి మరియు శబ్దాధిక్యతలను బిగ్గర సంభాషణల ద్వారా సరిచేయవచ్చు. శ్రవణలోపం గల పిల్లలు సాధారణంగా వారి జీవిత ప్రాథమిక దశలోనే భాషణంను నేర్చుకుంటారు. వినకుండా భాషణ నేర్చుకోవడం అనేది సమాచారంలో చాలా ముఖ్య అంశం. సమాచార ప్రసారం రెండు రకాలు.

(1) శాబ్దికం (verbal) (2) అశాబ్దికం (non verbal)

శ్రవణలోపం గలవారి సమాచార ప్రసారానికి వున్న ఏకైక మార్గం అశాబ్దిక సమాచార ప్రసారమే. వీరు సమాచార ప్రసారం ముఖ్యంగా సంజ్ఞాభాషలు (ASL - American sign language, BSL - British Sign language) సైగలు మరియు టాకింగ్ బోర్డ్స్ (Talking boards) ద్వారా జరుపుతారు. ఇక్కడ సంజ్ఞలు నేర్పడం కాకుండా సంజ్ఞల ద్వారా భాషను అభివృద్ధి చేయడం అనేది ముఖ్య విషయం దీనితో పాటు భాషణ, చదవడం మరియు పరికరాల సహాయంతో వినడం లాంటివి కూడా

నోట్స్

నేర్పబడతాయి. పెదాల కదలికలను చదవడం (lipreading) మరియు అద్దం ముందు నిల్చుని ముఖకవళికలను అర్థం చేసుకొనుట కూడా శ్రవణలోపం గలవారికి చాలా బాగా ఉపయోగపడతాయి.

### 10.2.3 బహుళ వైకల్యం లేదా మస్తిష్క పక్షవాతం గల పిల్లల అనుసరణీయ అంశాలు

మస్తిష్క పక్షవాతం (cerebral palsy) : మెదడు సరిగా పనిచేయకపోవడం వలన మస్తిష్క పక్షవాతం వస్తుంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ వ్యక్తులలో చలన సంబంధమైన సమస్యలు మరియు కండరాలు బిగుసుకుపోవడం (spasticity) లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. రెండు లేదా మూడు వైకల్యాలు గల వ్యక్తిని బహుళవైకల్యాలు కలిగిన వ్యక్తి అంటారు. వీరికి ప్రత్యేక విద్యా పద్ధతులనుపయోగించి బోధించాల్సిన అవసరం ఉంది కనుక విద్యా ప్రణాళిక వీరి అవసరాలకను గుణంగా అన్వయించబడాలి. ఇలాంటి పిల్లలకు సమాచారం స్వల్పకాలిక మరియు దీర్ఘకాలికంగా జ్ఞాపకం వుంచుకోవడంలో సమస్యలుంటాయి. వీరు అమూర్త ఆలోచన చేయటంలో ఇబ్బందిని ఎదుర్కొంటారు. ప్రతి విద్యార్థికి తనకంటూ ఒక స్వభావం, అనుభవాలు, మరియు వైకల్యం వుంటాయి.

బహుళ వైకల్యం గల పిల్లల కోసం వివిధ రకాల వృత్తి నిపుణులు, కుటుంబ సభ్యులు మరియు సంరక్షకులు బృందంగా ఏర్పడి, ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని ప్రతి పిల్లవాడికి అమలుచేయాలి.

ప్రతి పిల్లవానికి ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించి, అమలు చేయుటను బృందంగా చేపట్టాలి. ఈ బృందం వివిధ రకాల వృత్తి నిపుణులు, కుటుంబ సభ్యులు మరియు సంరక్షకులతో కూడి వుండాలి. బహుళ విషయ నిపుణుల బృందంలో క్రింది నిపుణులుంటారు.

- ప్రత్యేక శిక్షకుడు (special educator)
- భౌతిక చికిత్సానిపుణుడు (ఫిజియోథెరపిస్ట్)
- ఔద్యోగిక చికిత్సా నిపుణుడు (ఆక్యుపేషనల్ థెరపిస్ట్)
- మానసిక నిపుణుడు
- సామాజిక కార్యకర్తలు
- కుటుంబ సభ్యులు

### 10.2.4 అభ్యసన వైకల్యాలు గల పిల్లల అనుసరణీయ అంశాలు (Adaptations for learning difficulties (LD))

సాధారణ విద్యా ప్రణాళికలో చేర్చబడిన అనుసరణీయ అంశాలు అభ్యసన వైకల్యం గల పిల్లల అభ్యసనలను సులభతరం చేస్తాయి. అభ్యసన వైకల్యం గల పిల్లలను కొన్నిసార్లు నిధాన అభ్యాసకులుగా పొరబడే అవకాశాలు కూడా వున్నాయి.

వివిధ రకాల అభ్యసన వైకల్యాలున్నాయి.

**డిస్‌లెక్సియా (చదవడంలో ఇబ్బంది) :** పిల్లవాడు చదువుతున్న కొన్నింటిని వదిలివేయడం, ప్రత్యామ్నాయం, అక్షరాలు లేదా పదాలను వ్యతిరేక దిశలో చదవడం లాంటివి చేస్తుంటారు.

**డిస్‌గ్రాఫియా (రాయడంలో సమస్య) :** నిరంతరం రాయడంలో సమస్యనెదుర్కొంటారు. చేతిరాత గజిబిజిగా వుంటుంది. మరియు పెదాల మధ్య ఖాళీ వదలడంలో సమస్యలు ఎదుర్కుంటారు.

**డిస్‌కాల్కులియా (గణితపరమైన అంశాలలో సమస్యలు) :** సాధారణ లెక్కలు చేయడంలో పిల్లవాడు ఇబ్బందులు ఎదుర్కొంటారు.

**అటెన్షన్ డెఫెసెట్ హైపర్ యాక్టివ్ డిజార్డర్ (ఏకగ్రతా లోపం) :** (ADHD) ఇందులో పిల్లవాడి ఏకాగ్రత వ్యవస్థ (span of attention) చాలా తక్కువగా ఉంటుంది మరియు విశ్రాంతి లేకుండా ఉంటాడు. ఒక క్షణం కూడా ఒకే దగ్గర నిలకడగా కూర్చోలేడు.

**డెస్‌ఫేసియా (భాషణ వైకల్యం) :** డెస్‌ఫేసియా అనేది రెండు రకాలుగా ఉంటుంది. పిల్లవాడు భాషను అర్థవంతంగా ఉపయోగించలేకపోవడం మరియు మాట్లాడిన పదాలను అర్థం చేసుకోవడంలో అశక్తత. ఇలాంటి పిల్లల విషయంలో విశ్లేషణ పద్ధతి (Task analysis) చాలా బాగా పనిచేస్తుంది.

**కృత్య విశ్లేషణ (Task Analysis)**

1. ఉపాధ్యాయుడు ఒక అభ్యసన కృత్యాన్ని ఎంపిక చేసుకోవాలి.
2. కృత్యం అనేది ప్రవర్తనాంశాలకు అనుగుణంగా వుండాలి.
3. ప్రధాన కృత్యాన్ని సులభమైన చిన్న కృత్యాలుగా విడగొట్టి ఒక నైపుణ్యం గురించి బోధించాలి.
4. ఒకదాని తర్వాత ఇంకొకటి క్రమపద్ధతిలో బోధించాలి.
5. ఒక దానిని నేర్చుకున్నప్పుడు అది ఇంకొక దానిని నేర్చుకోవడానికి ప్రేరణనిస్తుంది.
6. దీనినే "ఆకృతీకరణ" (shaping) అని కూడా అంటారు.
7. ప్రతి సోపానంలో పునర్బలనం ఇవ్వబడుతుంది.
8. పాఠ్య ప్రదర్శన ఒక నిర్మాణాత్మక పద్ధతిలో ఉంటుంది.

## 10.2.5 మేధోవైకల్యం గల పిల్లల అనుసరణీయ అంశాలు (Adaptive skills for persons with intellectual disability)

ప్రత్యేక విద్యలో అనుసరణీయ అంశాల ప్రధాన లక్ష్యం మేధోవైకల్యం గల పిల్లలను వారి అవసరాలను తీర్చుకోవడం, పళ్ళు తోముకోవడం, స్నానం చేయడం, దుస్తులు ధరించడం మరియు భిన్న వాతావరణాలకు భిన్నమైన విధంగా వస్త్రధారణ చేసుకోగలగడం లాంటి అవసరాలను తీర్చుకోగలిగేలా శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది.

**ఉదా :** తల్లిదండ్రులు మరియు ఇతర కుటుంబ సభ్యులు గృహంలో, పాఠశాలలో మరియు హోటల్‌లలో తినడం, త్రాగడం చేస్తుంటారు. చాలాసార్లు తల్లిదండ్రులు వీరికి సరైన తినే నైపుణ్యాలు లేవని మరియు ఇతర కారణాలతో ఆయా ప్రాంతాలకు మరియు శుభకార్యాలకు పిల్లలను తీసుకెళ్ళడం జరగదు.

**బోధన పద్ధతులు**

- ప్రతి కృత్యాన్ని విశ్లేషించాలి
- కృత్య విశ్లేషణనుపయోగించి, ప్రతి నైపుణ్యాన్ని చిన్నగా చేసి సులభరీతిలో బోధించాలి
- కృత్యానికి తగిన బోధనాసామగ్రిని ఉపయోగించాలి.
- పిల్లవాడు ప్రతికృత్యాన్ని నేర్చుకున్న తర్వాత పునర్బలనం అందించాలి.

ఈ ప్రక్రియను చదవడం (సంజ్ఞపదాలు – మరుగుదొడ్లు, విషం మరియు ప్రమాదం) రాయడం (చుక్కలు, గీతలు, వర్ణమాల) గణితం (సులభమైన వాటి నుంచి కఠినమైన అంశాలను నేర్పే పద్ధతిని ఉపయోగించాలి) లాంటి అంశాల బోధన జరిగేటప్పుడు అనుసరించాలి. ఈ విధమైన బోధనాభ్యసనలోని అనుసరణీయ అంశాల ద్వారా మేధోవైకల్యంగల పిల్లలకు బోధించవచ్చు.

## 10.2.6 దృష్టిలోపం

దృష్టి లోపం గల పిల్లల కోసం

- బ్రెయిలి లిపిలో రాయడం
- దృష్టికి సంబంధించిన పరికరాలను ఎక్కువగా వాడడం
- అద్దాలు – తక్కువ చూపును కొంత వరకు అద్దాలు ధరించడం ద్వారా సరిచేయవచ్చు.
- అక్షరాలను పెద్దవి చేసి చూపే మరియు చదవడానికి ఉపయోగపడే ప్రత్యేక కళ్ళద్దాలను వాడడం
- పెద్ద అక్షరాలతో ముద్రింపబడిన పుస్తకాలు
- వస్తువులను గుర్తించుటకు మంచి వెలుతురు కల్పించడం
- రెటీనాకు చికిత్స ద్వారా చూపును సరిచేయడం.
- కంటి శుక్లం (cataract) మరియు ఇతర స్వల్పకాలిక సమస్యలు పరిష్కరించడం

## 10.2.7 చలన సంబంధ వైకల్యం

చలన సంబంధ వైకల్యం గల వ్యక్తులకు కదలడం, నడవడం, అవయవాలు కోల్పోవడం, అవయవాల నొప్పి మరియు బిగుసుకుపోవడం లాంటి సమస్యలుంటాయి.

**ఇలాంటి వ్యక్తులకు సంబంధించిన అనుసరణీయ అంశాలు**

- బలహీన కండరాలు శక్తిని పొందడం మరియు మర్ధన చేయడం (massaging)
- సాధారణ కండరాలను బలోపేతం చేయడం
- సహాయం కోసం చేతికర్రలు (splint or calipers) అందించడం.

నడవడంలో ఇబ్బంది వున్న వ్యక్తికి శస్త్రచికిత్స ద్వారా ఉక్కుకడ్డీ అమర్చి సహాయం చేయడం అనేది ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం.

చలన సంబంధ వైకల్యంగల వ్యక్తులకు విపరీతమైన బాధ కలుగుతుంది. నొప్పి అనేది శరీరానికి ఏదో నష్టం జరిగిందని చెప్పే ప్రకృతి సిద్ధ హెచ్చరిక. నొప్పి నివారణ మందుల ద్వారాగాని, నొప్పివున్న ప్రాంతంలో వేడి లేదా చల్లటి నీటితో మర్దన చేయడం ద్వారాగాని ఉపశమనం పొందవచ్చు.

## 10.2.8 ఉపాధ్యాయుల పాత్ర

ఏవిధమైన వైకల్యం కలిగిన పిల్లవాడైనా రెండు రకాల సమస్యలను ఎదుర్కొంటారు. తమ రోజువారీ కృత్యాలను మిగతా పిల్లలవలే నిర్వహించలేకపోవడం మరియు వైకల్యం కారణంగా విద్యను పొందడంలో సమస్యలను ఎదుర్కొంటాడు. పాఠశాల యంత్రాంగం పిల్లవాడి సమస్యను అర్థం చేసుకొని సహాయం చేయాలి. పిల్లవానికి మరియు జ్ఞానాన్నిచ్చే పుస్తకాలకు మధ్య ఉపాధ్యాయుడు మధ్యవర్తిగా వ్యవహరించడం జరుగుతుంది. కనుక పిల్లవాని యొక్క వైకల్యాన్ని గుర్తించగలిగేలా ఉపాధ్యాయులకు శిక్షణ అందించబడాలి.

“తారేజమీన్‌పర్” (అనే ప్రముఖ సినిమా) నుండి ఒక ఉదాహరణ చుద్దాం. డిస్‌లెక్సియాతో బాధపడుతున్న పిల్లవాడిని ఉపాధ్యాయుడు అర్థం చేసుకోలేకపోతాడు, ఇది ఒక అభ్యసన వైకల్యం. దీని వల్ల పిల్లవాడు అధిక మార్కులు సాధించలేదని మరియు తరగతిలో ఏకాగ్రత చూపడం లేదని ఉపాధ్యాయుడు దండించడం జరుగుతుంది.

పిల్లలలోని వైకల్యాలను గుర్తించడంలో ఉపాధ్యాయునికి శిక్షణ అందించబడాలి. పిల్లలను ప్రోత్సహించేలా వారికి నూతన పద్ధతులను అవలంబించాలి. పిల్లవానిలోని బలహీనతలను అధిగమించడంలో తగిన సహాయం అందించాలి. వైకల్యాలకతీతంగా పిల్లవాడు విద్యను అభ్యసించడంలో ఉపాధ్యాయుడు అతనికి తప్పక సహాయం అందించాలి. మొదటగా ఉపాధ్యాయుడు పిల్లవాడిలోని వైకల్యాన్ని తెలుసుకొని దానికి సంబంధించిన అంశాలను గురించి నేర్చుకోవాలి. తర్వాత పిల్లవాడిని ప్రోత్సహిస్తూ అదనపు సమయం బోధన ద్వారా పిల్లవానికి తగిన సహాయం అందించాలి. అదేవిధంగా మస్తిష్క పక్షవాతం లేదా చలనసంబంధ వైకల్యం గల పిల్లలకనుగుణంగా కూర్చునేందుకు స్థలాన్ని ఏర్పాటుచేయాలి అదే విధంగా నూతన బోధనా పద్ధతులను అవలంబించాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి :**

**అభ్యాసం - 1**

1. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.

2. క్రింద ఇవ్వబడిన వైకల్యం గల వారి అవలంబన నైపుణ్యాలను రాయండి.

- చలన సంబంధ వైకల్యం
- మస్తిష్క పక్షవాతం
- శ్రవణ లోపం
- దృష్టి లోపం

**అభ్యాసం - 2** క్రింది వాటికి స్వల్ప వ్యాసం రాయండి?

1. సహాయ పరికరాలతో ఏమి చేస్తాం?
2. వివిధ సహాయ పరికరాల పేర్లను రాయండి
3. ఉపాధ్యాయుల పాత్ర
4. చలన సంబంధ వైకల్యం లేదా మస్తిష్క పక్షవాతంగల పిల్లల అవలంబన నైపుణ్యాలు
5. శ్రవణ లోపం మరియు అభ్యసన వైకల్యం గల పిల్లల అవలంబన నైపుణ్యాలు

## 10.3 సహాయ పరికరాలు (Assistive Devices)

వైకల్యంతో కూడిన పిల్లలు అనేక కృత్యాలు ముఖ్యంగా తమ రోజువారి కృత్యాలు నిర్వహించడంలో సమస్యలను ఎదుర్కొంటుంటారు. దీనితో వీరు ఇతర పిల్లల కంటే వెనుకబడి వుండడం జరుగుతుంది. వారిని స్వయం సమృద్ధులుగా లేదా మిగతా పిల్లలతో సమానంగా కృత్యాలను నిర్వహించుకునేలా తయారుచేయడం అనేది మనకు అవసరం. ఇలాంటి పిల్లలకు తమ రోజువారీ కృత్యాలను నిర్వహించుకోవడంలో తోడ్పడే పరికరాలను సహాయ పరికరాలంటారు. ఇది రెండు రకాలుగా ఉంటాయి. సంబంధిత వ్యక్తులచే ఉపయోగించబడేవి మరియు ఇతరుల సహాయంతో వైకల్యం గల వ్యక్తి ఉపయోగించే పరికరాలు. వైకల్యం గల వ్యక్తులు సహాయపరికరాలను ఉపయోగించడం ద్వారా గరిష్ట ప్రయోజనం పొందే వీలు కలిగి ఉండాలి. ఉదా : చలన సంబంధ వైకల్యం గల వ్యక్తి చక్రాల కుర్చీని ఉపయోగిస్తాడు. ఈ పరికరం తన వైకల్యంగల కాళ్ళకు బదులుగా వాడడం జరుగుతుంది. అదే విధంగా శ్రవణలోపంగల వ్యక్తి ఇతరుల మాటలను వినుటకు శ్రవణోపకరణాన్ని ఉపయోగించవచ్చు. దీని సహాయంతో ఇతరులతో సంభాషించుటకు, ఉపన్యాసాలు వినుటకు, సంగీతం లాంటివి వినుటకు ఉపయోగకరంగా వుంటుంది.

### 10.3.1 సహాయ పరికరాలు – అర్థం

వైకల్యంతోగల వ్యక్తుల రోజువారీ కృత్యాల నిర్వహణలో విద్యను పొందడంలో, సమాచారాన్ని పొందుటకు, అంతర్నిర్మిత వాతావరణంలో స్వేచ్ఛగా సంచరించుటకు భౌతిక సామర్థ్యాన్ని పెంచే పనులు చేయుటకు మరియు కార్యక్రమాలలో పాల్గొనుటకు సహాయపడే పరికరాలనే సహాయపరికరాలు అంటారు. వైకల్యంగల వ్యక్తులు వారి ఆకాంక్షలు నెరవేర్చుకొనుటకు సహాయ పరికరాలు తోడ్పడతాయి. భవిష్యత్‌లో వైకల్యం రాకుండా సమాయపరికరాలు నిరోధిస్తాయి. అంతే కాకుండా తనకున్న మిగిలిన సామర్థ్యాలతో స్వతంత్రంగా జీవించుటకు వ్యక్తిని తయారుచేస్తాయి.

### 10.3.2 లోపాలు/వైకల్యాలు – సహాయ పరికరాలు

| లోపం/వైకల్యం రకం | పరికరాలు |
|---|---|
| చలన సంబంధ వైకల్యం | స్టాండింగ్ ఫ్రేమ్, చేతికర్రలు ఊతకర్రలు |
| మస్తిష్క పక్షవాతం | నడవడానికి వాడే పరికరం, చక్రాల కుర్చీ |
| దృష్టిలోపం | అబాకస్, బ్రెయిలీ, గణిత చట్రాలు (arithematic frames) |
| శ్రవణలోపం | శ్రవణోపకరణం, సమాచార ప్రసార పరికరాలు, సమాచార ప్రసార బోర్డులు, టాకింగ్ బోర్డ్‌లు (talking boards) |
| భాషణలోపం | పెదవుల కదలికలు చదవడం, (lipreading) భాషణ నమూనా (speech model) అద్దం ఆధారంగా పెదవుల కదిలికలను పరిశీలించుట. |
| అభ్యసన వైకల్యం | పెద్ద మరియు ఆకర్షణీయ అక్షరాలు, జతపరుచు చిత్రాలు మరియు వస్తువులు |
| బహుళ వైకల్యం | జారుడుమెట్లు (ramps), తగిన కూర్చొనే ఏర్పాటు, ఊతకర్రలు, వాకర్ (walker), చక్రాల కుర్చీ |
| మేధోవైకల్యం (intellectual disabillity) | మేధోవైకల్యం అనేది శ్రవణ మరియు దృష్టిలోపాలతో కూడి వుంటుంది. వాటికి తగిన సహాయ పరికరాలు ఉపయోగించాలి. లేకపోతే ఏ పరికరం అవసరంలేదు. |

### 10.3.3 తరగతి గదిలో ఉపాధ్యాయుని పాత్ర

భిన్నమైన వైకల్యాలు కలిగిన పిల్లలకు తోడ్పడే సహాయపరికరాలు కూడా భిన్నంగా వుంటాయి. సహాయ పరికరాలను తరగతిలో అనుగుణ్యపరచడం (accomodate) ఉపాధ్యాయుడి మొదటి పాత్ర, మేధోవైకల్యం/మానసిక వైకల్యం గల పిల్లల విషయంలో U లేదా Y ఆకారంలో కూర్చోబెట్టడం ఉత్తమం. పెద్దవి. రంగులతో కూడినవి మరియు ఆకర్షణీయమైన బోధనాభ్యసన సామగ్రిని తరగతిలో

ఉపయోగించాలి. చార్టులు, పూసలు, ఫ్లాష్‌కార్డ్స్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇలాంటి పిల్లల విషయంలో వ్యక్తిగత బోధన మంచి ఫలితాన్నిస్తుంది. బహుళవైకల్యం మరియు మస్తిష్క పక్షవాతం గల పిల్లలలో కేవలం చలన సమస్య ఉంటుంది.

ఇలాంటి వైకల్యంగల పిల్లలకు అవరోధాలు లేని వాతావరణం మరియు మంచిగా కూర్చునే అమరిక, వంటివి బాగా అభ్యసించుటకు తోడ్పడతాయి. శబ్దాలను పెంచి వినిపించే సౌకర్యం మరియు శ్రవణోపకరణాలు అందుబాటులో ఉన్న తరగతిలోనే శ్రవణ లోపం గల పిల్లల అభ్యసన ప్రక్రియ జరగాలి. దృష్టిలోపం గల పిల్లలకు తెల్లని చేతి కర్ర మరియు బ్రెయిలీ లిపిలోని సామగ్రి అందుబాటులో వుంటే వీరి అభ్యసన బాగా జరుగుతుంది. ఒక ప్రత్యేక ఉపాధ్యాయుడు రెండు మూడు వైకల్యాలకు సంబంధించిన అంశాలలో శిక్షణపొంది ఉండాలి. ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా పనిచేయడం వైకల్యం గల పిల్లల అభ్యసన ప్రక్రియను సులభతరం చేస్తుంది.

### 10.3.3 బహుళ వైకల్యం కలిగిన పిల్లల (మస్తిష్క పక్షవాతం మరియు చలన సంబంధవైకల్యాలు గల పిల్లల) సహాయ పరికరాలు

ఒకటి కంటే ఎక్కువ వైకల్యాలను కలిగి ఉంటే దానిని బహుళ వైకల్యం అంటారు. మానసిక వైకల్యం వున్న వ్యక్తికి దృష్టిలోపం కూడా ఉండడం. అలానే శ్రవణ లోపంగల వ్యక్తికి శారీరక వైకల్యం కూడా ఉండడం. బహుళవైకల్యం గల పిల్లలలో అవగాహన చేసుకోవడంలో సమస్య, చలన సమస్య, అభ్యసనంలో సమస్య మరియు శారీరక వైకల్యం లాంటి సమస్యలుంటాయి. వీటన్నింటివల్ల కృత్యాలను సొంతంగా నిర్వహించలేరు.

**ఇలాంటి వ్యక్తుల కోసం సహాయ పరికరాలు**

- కాలకృత్యాలు తీర్చుకునే కుర్చీలు (potty chairs) (టాయిలెట్‌లో ఉపయోగించేవి)
- చక్రాల కుర్చీలు, వాకర్స్ (walkers), ఊతకర్రలు (crutches), ట్రైసైకిల్ (tricycles) వంటి చలన పరికరాలు
- మస్తిష్క పక్షవాతం ఉన్న పిల్లలు మంచిగా ఉపయోగించుటకు వారికి తగిన టూత్‌బ్రష్‌లు, మందపాటి పెన్నులు.
- వెస్టర్న్ టాయిలెట్స్ (western type of toilets)
- తక్కువ ధర కలిగినవి, మరమ్మత్తు చేయగలిగినవి, NGO లు మరియు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఉచితంగా లభించే అవకాశం గలవి.
- తక్కువ బరువున్న మోకాలి పట్టీలు (kneebraces)
- నడవడం నేర్చుకొనుటకు ఉపయోగించే వాకింగ్ ఫ్రేమ్ (walking frame)
- కాలిపర్ (caliper)

- సాధారణ కుర్చీలో కూర్చోలేని వ్యక్తికి మూల కుర్చీ తగినదిగా ఉంటుంది.

## 10.3.4 దృష్టిలోపం

అంధత్వం గల వ్యక్తులు చూపు అవసరమైన కృత్యాలను సమర్థంగా నిర్వహించలేకపోతున్నారు. అయితే చాలా మంది దృష్టిలోపం గల వ్యక్తులలో పాక్షికంగా చూపు ఉంటుంది. దీనిని వివిధ సహాయ పరికరాలతో సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. చూపు పాక్షికంగా వుండవచ్చు లేదంటే అసలు ఏమి చూడలేకపోవచ్చు.

**దృష్టిలోపం గల వారికి సహాయ పరికరాలు**

- స్వేచ్ఛగా మరియు జాగ్రత్తగా సంచరించుటకు ఉపయోగపడే తెల్లని కర్ర (white cane)
- లెక్కపెట్టుటకు పూసల చట్రం (abacus)
- గణిత చట్రాలు (arithematic frames) గణిత సమస్యల సాధన కొరకు
- బ్రెయిలీ లిపి – అంధులకు ఉపయోగపడే చుక్కల వ్యవస్థ (నిధానంగా నేర్చుకుంటారు)
- మాట్లాడే ఉష్ణమాపని (టాకింగ్ థర్మోమీటర్)
- మాట్లాడే గడియారం (talking watch)
- మాట్లాడే మొబైల్ (talking mobile)

## 10.3.5 అభ్యసన వైకల్యం

విన్నదానిని, చూసినదానిని అర్థం చేసుకుని వ్యాఖ్యానించుటలో, మెదడులోని వివిధ ప్రాంతాలలోని సమాచారాన్ని అనుసంధానించుకోవడంలో అశక్తతను అభ్యసనవైకల్యం గల వ్యక్తులు ఎదుర్కొంటారు. ఈ సమస్యలు పాఠశాల పనిలో కూడా కన్పిస్తాయి అలానే చదవడాన్ని అభ్యసించడంలో, రాయడంలో మరియు గణితం చేయడంపై కూడా అభ్యసన వైకల్యం ప్రభావం చూపుతుంది. సహాయ పరికరాల ద్వారా కంటే కూడా ఎక్కువ సహాయం వీరికి తరగతి గదిలోనే అందించాలి.

**అవి :**

- దృష్టి, చేతి సమన్వయం పెంచుటకు
- వరుసక్రమంలో జ్ఞాపకం ఉంచుకోవడంలో మెరుగుదలకు
- అక్షరాల క్రమాన్ని నేర్చుకోవడం
- స్థానం/ఆకారాలను సులభంగా గుర్తించుట, వ్యతిరేకంగా, విలోమం, లేదా వలయాలలో గుర్తించుట

నిజవస్తువులకు చిత్రాలను జతపరుచుట

రాయడంలో శబ్దాలను వాడడం

సమూహ గణాంకాలు (group figures) చూసిరాయడం (copying)

## 10.3.6 శ్రవణలోపం గలవారు

శబ్దాలను వినడంలో, గ్రహించడంలో మరియు వ్యాఖ్యానించడంలో గల సమస్యనే శ్రవణలోపం అంటారు. కొంతమంది పిల్లలు ఈలోపంతో బాధపడుతున్నారు. దీని వలన భాష మరియు భాషణలు పొందే సహజ ప్రక్రియలో అవరోధాలు ఏర్పడతాయి. శ్రవణలోపాలకి పరిష్కారం కనుగొనలేకపోతే దీనివలన కలిగే దీర్ఘకాలిక ప్రభావాలు విస్తృతంగా మరియు తీవ్రంగా ఉంటాయి.

**సహాయ పరికరాలు**

- శ్రవణోపకరణాలు
- టేప్ రికార్డర్, ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్ లాంటి వినికిడి యంత్రాలు
- టాక్‌పాడ్ (talk pad) స్వరస్థాయిని పెంచుతుంది.
- కంప్యూటర్స్
- ఓవర్ హెడ్ ప్రొజెక్టరు ఉపయోగించి పిల్లవాడికి పెదాలలోని అక్షర క్రమాన్ని బోధించడం.
- సాధారణ ప్రజ్ఞకలిగి ఉండడం.

## 10.3.7 భాషణ లోపం (Speech Impairment)

భాషను ఉపయోగించి సమాచార ప్రసారం చేయడం, భాషణ ప్రాథమిక మాధ్యమంగా ఉంటుంది. పదాలకు బదులుగా సంజ్ఞల భాషలు కలవు. అందులో అమెరికన్ సంజ్ఞల భాష (ASL) బ్రిటిష్ సంజ్ఞల భాష (BSL), ఇండియన్ సంజ్ఞల భాష (ISL) భాషణ లోపంగల పిల్లలకు సహాయ పరికరాలు. మాటాలురాని పిల్లలు సంజ్ఞల ద్వారానే మాట్లాడతారు.

- కమ్యూనికేషన్ బోర్డ్
- ఫింగర్ సిగ్నల్స్ (finger signals)
- మాట్లాడే బోర్డ్‌లు (talking boards)
- ఫ్లాష్ కార్డ్స్ (flash cards)
- చార్ట్స్ (charts)
- సంజ్ఞపదాలు – “మరుగుదొడ్లు” ‘ప్రమాదం’, ‘దారి’, ‘లోపలికి’, ‘విషం’

## 10.4 ప్రత్యేక పద్ధతులు

వైకల్యం కలిగిన పిల్లలు తమ చుట్టూ ఉన్న వాతావరణంతో సులభంగా తమ కృత్యాలను నిర్వహించుట ఎంతో అవసరం. అందుకు కొన్ని ప్రత్యేక పద్ధతులను ఉపయోగించబడుతున్నాయి. కొంతమంది పిల్లలలో తీవ్రమైన వైకల్యం ఉంటుంది. అలాంటి వారికి వైద్య సహాయం అందించబడుతుంది.

**కుటుంబ మంత్రణం (family counselling)**

- వైకల్యంగల పిల్లల కుటుంబ సభ్యులకు పిల్లవాడి వైకల్యం, పరిస్థితిని గురించి అవగాహన కల్పించాలి. దీని వల్ల పిల్లవాడికి కావలసిన ఉద్వేగపరమైన మద్దతును అందించడం జరుగుతుంది.
- సమస్యాత్మక ప్రవర్తనను సరిచేయడం, దీని వల్ల పిల్లవానిలో గల నకారాత్మక ప్రవర్తనను సరిచేయగలుగుతాం.
- **క్రీడా పద్ధతి ద్వారా సరిచేయడం :** క్రీడా పద్ధతి వల్ల ఒత్తిడిలు తగ్గుతాయి అలానే శరీరం బిగుసుకుపోవడం తగ్గుతుంది, మరియు విశ్రాంతి సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.
- **యోగా :** యోగాభ్యాసం వల్ల వైకల్యంతో బాధపడుతున్న వ్యక్తిని శారీరకకంగా దృఢంగా తయారుచేసి ఆ బాధను కొంతవరకు తగ్గిస్తుంది.
- **భాషణ సమస్యను సరిచేయడం :** దీని వల్ల సంబంధిత వ్యక్తి ఎలాంటి సంకోచం లేకుండా తన అభిప్రాయాలను వెల్లడించగలడు.
- **భౌతిక మరియు మానసిక ఉద్దీపన :** శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు మరియు సమాచారాన్ని నిల్వ ఉంచుకునే శక్తి పెరగడం జరుగుతుంది.
- **వ్యాయమ పద్ధతి (method of Excercise) :** ఇది మానసిక మరియు భౌతిక అలసటను తగ్గిస్తుంది.
- **వయస్సుకు తగిన కృత్యాలను మెరుగుపరుచుట :** వైకల్యాన్ని సరిగా అర్థం చేసుకొని, చికిత్స నందించుటలో వయస్సుకుతగిన కృత్యాలనేవి మొదటి అడుగు. ఇవి చాలా ఉపయోగపడతాయి.
- **కరెక్ట్ పొజిషనింగ్ మరియు క్యారియింగ్ పద్ధతి : (correct Positioning and carrying)** : శారీరక వైకల్యం గల పిల్లలు సరైన భంగిమలను నేర్చుకోవడం ద్వారా అద్భుతాలను చేయగలరు.

## 10.5 సారాంశం

వైకల్యం గల వ్యక్తుల రోజువారీ జీవితం మరియు విద్యలో ఉపయోగపడే వివిధ మెళుకువలను చదవడం జరిగింది. అవలంబన నైపుణ్యాలు పిల్లవాడు వివిధ కృత్యాలను నిర్వహించడంలో ఉపయోగించే వివిధ మెళుకువలను నేర్చుకొనుటకు ఉపయోగపడతాయి. పిల్లవాడు వైకల్యాన్ని అధిగమించి సాధారణ జీవితాన్ని గడుపుటకు సహాయ పరికరాలు తోడ్పడతాయి.

ప్రత్యేక పద్ధతులు వైకల్యం గల వ్యక్తులకు చాలా ముఖ్యమైనవి యోగా, క్రీడలు, కుటుంబ మంత్రణం, శారీరక మరియు మానసిక ప్రేరణ లాంటి ప్రత్యేక పద్ధతులు వైకల్యం గల పిల్లలపై ప్రభావం చూపి వారి వాతావరణంలో సులభంగా కృత్యాలను నిర్వహించుటకు తోడ్పడతాయి. ఇది వారి తల్లిదండ్రులు సరైన శ్రద్ధ చూపుటకు సహాయపడుతుంది.

వైకల్యం గల పిల్లలకు విద్యను అందించడంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా అనివార్యమైనది మరియు కీలకమైనది. వివిధ వైకల్యాలకు సంబంధించిన అవగాహన ఉపాధ్యాయులకు ఉండాలి. అదేవిధంగా వైకల్యంగల పిల్లలు ఇతర పిల్లలవలె జ్ఞానాన్ని సంపాదించేలా సరైన పద్ధతులను ఉపయోగించాలి.

వివిధ రకాల వైకల్యాలకు వివిధ రకాల అవలంబన నైపుణ్యాలు మరియు సహాయ పరికరాలు వున్నాయి. వీటన్నింటిని సరిగా ఉపయోగిస్తేనే గరిష్ట ప్రయోజనాలను పొందగలం

## 10.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

**అభ్యాసం – 1**

1. అవలంబన నైపుణ్యాలనేవి వైకల్యం గల పిల్లవాడి అవసరాలకనుగుణంగా అవలంబించబడే నైపుణ్యాలు. ఇవి వైకల్యానికి వైకల్యానికి భిన్నంగా ఉంటాయి. పిల్లలు రోజువారీ కార్యక్రమాలైన చదవడం, రాయడం మరియు పరిసరాలకు సర్దుబాటు కావడానికి ఈ నైపుణ్యాలు ఉపయోగపడతాయి.

2. **a) చలన సంబంధ వైకల్యం :** వీరికి రోజువారీ తరగతి బోధనతోపాటు పిల్లవాడు ప్రజ్ఞాసూచి తక్కువగా ఉన్నట్లయితే కృత్య విశ్లేషణ, IEP, పాఠ్యప్రణాళికా పద్ధతులు వాడవచ్చు.

   **b) cerebral palsy :** అనుబంధ పరిస్థితులు లేనట్లైతే రోజువారీ బోధనపద్ధతులను ఉపయోగించవచ్చు. ఎలాంటి అనుసరణీయ అంశాలు లేవు. దృష్టి – చేతి సమన్వయం మంచి ఫలితాన్నిస్తుంది.

   **c) శ్రవణలోపం :** శ్రవణలోపంతో పాటు మానసిక వైకల్యం, ఎపిలెప్సీ లాంటివి ఉన్నట్లైతే రోజువారీ బోధన పద్ధతులతో పాటు ప్రత్యేక పద్ధతులను కూడా ఉపయోగించాలి. వ్యక్తిగత నైపుణ్యాల బోధనకు కూడా అవసరం.

**d) దృష్టిలోపం :** ఇలాంటి పిల్లలకు బ్రెయిలీ లిపి IEP, అబాకస్, మరియు తరగతిలో ప్రత్యేక వసతులు, అవరోధాలు లేని వాతవరణం కల్పించాలి.

**అభ్యాసం - 2**

1. వైకల్యంగల పిల్లలకు తమరోజువారీ కృత్యాల నిర్వహణకు ఉపయోగపడే పరికరాలనే సహాయపరికరాలు అంటారు. ఇది పిల్లవానికి అనుబంధంలాగా పనిచేస్తాయి. ఇవి రెండు రకాలు. ఒకటి సంబంధిత వ్యక్తులే ఉపయోగించుకునేవి, రెండోది ఇతరుల సహాయంతో వైకల్యంగల వ్యక్తులు ఉపయోగించే పరికరాలు.

**2.** **a) బుద్ధిమాంధ్యం (Intellectual Disability) :** క్లచ్చేస్ (clutches), మూల కుర్చీలు (corner seats), శ్రవణోపకరణాలు (hearing aids), ప్యార్లల్ బార్స్ (parallel bars), వైట్‌కేన్ (white cane) మొదలయినవి.

**b) భాషణ లోపం (speech impairment) :** పెదవుల కదలికలను చదువుటకు శిక్షణ ఆడియాలజీ పద్ధతి (audiology method), శ్రవణోపకరాలు, టాకింగ్ బోర్డ్స్ (talking aids), సంజ్ఞల భాషలు (sign languages)

**c) అభ్యసన వైకల్యం (learning disabilities) :** ఆకర్షణీయమైన మరియు పెద్ద అక్షరాలు, చిత్రాలు మరియు వస్తువులను జతపరచుట.

**d) బహుళ వైకల్యం :** ర్యాంపులు, మంచి కూర్చొనే చోటు అమరిక, వాకర్, ఊతకర్రలు చక్రాల కుర్చీ.

**e) దృష్టి లోపం (visual impairment) :** విద్యా ప్రణాళికతో కూడిన పాఠ్య ప్రణాళిక తెల్లని కర్ర (white cane), ప్రత్యేక కళ్ళద్దాలు (special spectacles), పరీక్ష రాయుటకు సహాయకుడు (scribe), టైలర్ ఫ్రేమ్ (tailor frame), అబాకస్ (abacus), బ్రెయిలీ లిపి శిక్షకుడు (braille trainer).

3. **ఉపాధ్యాయుని పాత్ర :** ప్రత్యేక ఉపాధ్యాయుడు పిల్లల సమస్యలను అర్థం చేసుకునేలా ఉపాధ్యాయునికి ప్రత్యేక విద్యనందించాలి. పిల్లలు తమలోని అవరోధాలను, వైకల్యాలను అధిగమించేలా ఉపాధ్యాయుడు ప్రోత్సహిస్తూ, సహాయం అందించాలి. ఉపాధ్యాయుడు అనేక విధాలుగా పిల్లవానికి సహాయం చేయగలడు.

**అభ్యాసం - 3**

**2.** **ప్రత్యేక పద్ధతులు :** వైకల్యం గల పిల్లలపై ప్రత్యేక పద్ధతులు చాలా ప్రభావం చూపుతాయి. పిల్లలు వారి వాతావరణంలో కృత్యాలను ఎలాంటి అడ్డంకులు లేకుండా సులభంగా చేసుకొనుటకు ప్రత్యేక పద్ధతులు ఉపయోగపడతాయి.

నోట్స్

ఎ) కుటుంబ మంత్రణం

బి) క్రీడా పద్ధతి

సి) యోగా

డి) వ్యాయామం

ఇ) సరైన స్థానాలలో వుండడం మరియు మోసుకెళ్ళడం

(correct positioning and carrying)

ఎఫ్) తీవ్రమైన వైకల్యం గల పిల్లలకి వైద్య సహాయం అందించాలి.

## 10.7 సంప్రదింపు గ్రంథాలు


- Special education for mentally handicapped pupils- A teaching manual 1987times mirror
- Help me to help my child- Jill Bloom Brown & Co 2oo1 McGraw co
- Class management and control- A teaching skills workbook 2010 journal of psychology extract author EBALY STEWART W
- DES teacher education project focus books- E C WraggNIMH PUB 1999
- Text book on physiotherapy- DSEMR course book1993 PUB NIMH
- Moving away from labels- IndumathiRao, Vidya Pramod 2010 CBR PUB
- Assistive devices and therapy- book 4- FCED, course material 2009 IGNOU STUDY MATERIAL


## 10.8 అభ్యసన కృత్యాలు

ప్రత్యేక పద్ధతుల గురించి చిన్న వ్యాసాన్ని రాయండి.